Vol. VIII

No. 3

16th July, 1986.
(Wednesday)
25 Ashadh, 1908 S. E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

| | PAGES. |
|---|---|
| Oral Answers to Questions. | .. 137 |
| Short Notice Questions and Answers. | .. 164 |
| Business of the House. | .. 170 |
| Matters Under Rule 304 : | |
| re: Death of an innocent person in Sanjeevareddy Nagar Police Station, Hyderabad city. | . 177 |
| re: Closure of Private Schools on 14-7-1986. | .. 201 |
| Calling Attention Matters : | |
| re: Death of Two Persons in Fertiliser Corporation of India, Godavarikhani at precipitation plant with pollution of poisonous gas leakage in July, 1986. | .. 208 |
| re: Handing over of Nizam Orthopaedic Hospital to Private indviduals. | .. 210 |
| Papers laid on the Table. | .. 220 |
| Discussion on Drought situation in the State. | .. 221 |

Printed by the Director of Printing, Government of Andhra Pradesh
at Legislative Assembly Press, Hyderabad.
1986

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | |
|---|---|
| Speaker : | .. Sri G. Narayana Rao. |
| Deputy Speaker : | .. Sri A. V. Suryanarayana Raju. |
| Panel of Chairmen : | .. Sri G. Butchiah Chowdary. |
| | .. Sri C. Ananda Rao. |
| | .. Sri K. Yerran Naidu. |
| | .. Sri M. Rajaiah. |
| | .. Sri P. Ramachandra Reddy. |
| | .. Sri R. Ravindranath Reddy. |
| Secretary : | .. Sri E. Sadasiva Reddy. |
| Deputy Secretaries : | .. 1. Sri A.V.G. Krishna Murthy. |
| | .. 2. Sri C. Venkatesan. |
| | .. 3. Sri N. Pattabhi Rama Rao. |
| Assistant Secretaries : | .. 1. Sri P. Satyanarayana Sastry. |
| | .. 2. Sri P.V.K.L.N.V. Raghavasarma |
| | .. 3. Sri V.V. Subrahmanyam. |
| | .. 4. Sri K. R. Gopal. |
| | .. 5. Sri T. Muralidhara Rao. |
| | .. 6. Sri V. V. Bhaskara Rao. |
| | .. 7. Sri S Suryanarayana Murthy. |
| | .. 8. Sri B. K. Rama Rao. |
| | .. 9. Smt. G. Sumitra Bai. |
| | .. 10. Sri A. Iswara Sastry. |
| Chief Reporter : | .. Smt. M. V. S. Jayalakshmi. |

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

Third Day of the Fifth Session of the Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 16th July, 1986.

The House met at Half-past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### DRINKING WATER FACILITIEBS TO MANDAL HEADQUARTERS TOWNS

21—

* 4481--Q.—Sarvasri C. Ramachandraiah (Cuddapah) M. Gopala Krishna (Kakinada), I S. Raju (Kothapet), G. Butchaiah Choudary (Rajahmundry) and Ch. Ramachandra Rao (Pendurthy):— Will the Minister for Panchayat Raj be pleased to state:

(a) whether there is any proposal to provide drinking water to every Mandal Headquarters town under Rural Water Supply scheme; and

(b) if so, the details on the scheme?

పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె. రామచంద్ర రావు):—(ఎ) (బి) అవునండీ. ప్రతి మండల ప్రధాన కార్యస్థానానికి ఒక రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

శ్రీ సి. రామచంద్రయ్య:— అధ్యక్షా, 1986–87 ఆర్థిక సంవత్సరంలో 8-30 a.m.
మొత్తము ఎన్ని మండల కేంద్రస్థానాలలో ఈ రక్షిత మంచినీటి పథకం అమలు చేయడానికి ప్రతిపాదన వుంది? అది లేకపోతే ఎన్ని ఐడెంటిఫై చేశారు? దుర్భిక్ష ప్రాంతాలలోని పంచాయతీలకు ఆర్థిక సామర్థ్యము లేకపోవుటవల్ల వాటిని

*A ansterisk before the name indicates confirmation by the Member.

మెయింటెన్ చేసుకొనే శక్తి లేదు. అటువంటి పథకాలను ప్రభుత్వ ఖర్చుతో మెయింటెయిన్ చేసే ప్రతిపాదన వుందా?

శ్రీ కె. రామచంద్రరావు:— 1104 మండలాలలో 93 మునిసిపాలిటీలు వున్నాయి. అవి ఇదివరకే కవర్ చేయబడినాయి. 618 మండల కేంద్రాలలో ఇప్పటికే పి. డబ్ల్యు స్కీములున్నాయి. 4 సిటీలు వున్నాయి, 7 కీలో ఇప్పటికే కవర్ ఐయి వున్నాయి. ఇక 389 మండల కేంద్రాలలో రక్షిత మంచినీటి పథకాలు లేవు. వాటి జనాభా 18,54,430. దానికి గాను అంచనాలు తయారు చేయడం జరిగింది 12 కోట్లు అవుతు ది 8 0 స్కీములలో ఆగ్మెంటేషన్ చేయవలసిన అవసరం వుంది. దానికి 84 కోట్లు అవుతుంది అన్ని మండల కేంద్రాలలో పూర్తిగా పి.డబ్ల్యు స్కీములు పెట్టడానికి 46 కోట్లు ఎస్టిమేటు చేయడం జరిగింది 1986-87 కి సంబంధించిన ప్రభుత్వ పరిశీలనలు ఫైనాన్స్ డిపార్టుమెంటుకు పంపగా 15 కోట్లు యిచ్చారు ప్రయారిటీనిబట్టి మంచినీటి ఎద్దడి వున్నచోట ఏర్పాటు చేయడం జరిగింది.

శ్రీ ఎం. గోపాలకృష్ణ:—మండల కేంద్రాలలో మంచి నీటి సదుపాయానికి ఏ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయాలని ఆలోచిస్తున్నారు? దానికి మాస్టర్ ప్లాన్ తయారు చేశారా? ఏమాత్రం సొమ్ము అవుతుంది? మిత్రులు చెప్పినట్లు గ్రామ పంచాయతీలు ఈ స్కీములను మెయింటెయిన్ చేయలేకపోతున్నాయి. ప్రభుత్వమే ఆ ఖర్చును భరించాలని కోరుతున్నారు. ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు వ్రాశారు. అది నిజమా? ఎప్పటికి అమలు చేస్తారు?

శ్రీ కె. రామచంద్రరావు:—ఇప్పటికే కాంప్రెహెన్సివ్ స్కీము వున్న చోట ప్రభుత్వం మెయిన్‌టేన్‌చేస్తున్నది. ఇండివిడ్యువల్ స్కీమ్సు విషయం గౌరవ సభ్యులు చేసిన సూచన ప్రభుత్వ దృష్టికి వచ్చింది. మెయింటెనెన్సుకి కొంత డబ్బు ప్రొవైడ్ చేయాలనే ఆలోచన వుంది. బడ్జెటులో 10 పర్సంటు దీనికి పెడితే బాగుంటుందనే ఆలోచన వుంది. మెయింటెనెన్స విషయం ఆలోచిస్తాం. మంచి నీటికోసం మాస్టర్ ప్లాన్ తయారు చేశాం. మిగతా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస గురించి ప్రత్యేక ప్రశ్న వేయాలి.

శ్రీ సి హెచ్. రామచంద్రరావు :—389 మండల కేంద్రాలలో ఈ రక్షిత మంచినీటి పథకం ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? 20 వేల ఆదాయం లోపల గల పంచాయతీలు కంట్రిబూషన్ కట్టక్కర్లేని పద్ధతి వుంది. ఈ మండలాలు కూడా కంట్రిబ్యూషన్ కట్టక్కర్లేకుండా ప్రభుత్వమే పూర్తి మొత్తం యిస్తారా?

శ్రీ కె. రామచంద్రరావు:—ఎస్టిమేట్స తయారైనాయి. ప్రణాళికాబద్ధమైన స్కీములను తయారుచేయడం జరిగింది. ఆర్థిక వనరులను ఎక్కువగా సమకూర్చుకుని త్వరితగతిన చేయాలనే ఆలోచన వుంది. కరెంట్ స్లాబ్ విషయం. పి. డబ్ల్యు స్కీములను పెట్టాలని జి. ఓ. ఇష్యూ చేశారు. అమలులో ఎలక్ట్రిసిటీ బోర్డువారు కొంత వేచి పెడుతున్నారు, 15 రోజులలో మాట్లాడి మొత్తం పంచాయతీలకు ఈ స్లాబ్ సిస్టమ్ ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తాం.

శ్రీ కె. నాగేశ్వరరావు (కొత్తగూడెం):—715 మండల కేంద్రాలు కవర్ చేశామన్నారు టెండర్స్ పిలిచారు కాని అన్ని పనులు పూర్తి కాలేదు. ఈ స్కీమ్సుగురించి ప్రభుత్వం తరఫున సెంటరింగు మెటీరియల్ పంపిస్తామన్నారు. ఎన్ని జిల్లాలకు పంపించారు?

శ్రీ కె. రామచంద్రరావు:—715లో 800 స్కీములకు సంబంధించి ఎక్స్‌టెన్షన్ కాని ఆగ్‌మెంటేషన్ కాని అవసరం వుంది. దానికి కావలసిన ఎస్టిమేట్స్ తయారుచేయడం జరిగింది. సెంటరింగ్ మెటీరియల్ విషయంలో ఆదేశాలివ్వడం జరిగింది. ప్రతి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు డివిజన్‌లోను పెట్టడానికి ఆదేశాలివ్వడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్):—పోయిన ఏప్రిల్ 25న శాసనసభ్యులు, అధికారులతో సమావేశం ఏర్పాటు చేసినపుడు కొన్ని మండల కేంద్రాలలో ఓవర్ హెడ్ ట్యాంకు కట్టి ఒకవైపు పెట్టి విడిచిపెట్టారనే విషయం వచ్చినప్పుడు కంట్రిబూషన్ లేకుండా యివ్వమనేది చెప్పారు. దానికి గవర్నమెంటు ఎగ్జమ్షన్ యిస్తామన్నారు. కాని ఇప్పటివరకు ఎగ్జమ్షన్ యివ్వలేదు. అవి యధాతధముగా వున్నాయి. 2 పైపులు మాత్రమే పని చేస్తున్నాయి. గ్రామమంతా అట్లాగే వుంది. దానికి తగిన ఆదేశాలిస్తారా?

శ్రీ కె. రామచంద్రరావు:—2 రకాలు వున్నాయి. నార్మల్ స్కీముకు కంట్రిబ్యూషన్ వుంది. ఎ. ఆర్. డబ్ల్యు స్కీముకు కంట్రిబూషన్ లేదు. నార్మల్ ఎక్స్‌టెన్షన్‌కు కంట్రిబ్యూషన్ లేదు. దానికి ఎస్టిమేట్సు తయారు చేశాం. తీసుకొన్న నిర్ణయాలను అమలు చేయడానికి ఏర్పాటు చేస్తాం.

శ్రీ పి. శివారెడ్డి (జమ్మలమడుగు):—ప్రతి మండల కేంద్ర స్థానములోను ఈ రక్షిత మంచి నీటి పధకం అమలు చేయాలనే ప్రతిపాదన వుందన్నారు. ప్రత్యేకించి మండల కేంద్రములోని ప్రజలు ముందుకు వచ్చి ఎస్టిమేటెడ్ కాస్టులో ఏ 5 శాతమో, 10 శాతమో విరాళం క్రింద యిస్తే వాటికి ప్రాధాన్యత యిస్తారా?

శ్రీ కె. రామచంద్రరావు:—నార్మల్ స్కీముగా తీసుకొనే ప్రతి స్కీముకు వారి ఆదాయాన్నిబట్టి కంట్రిబ్యూషన్ వుంది. 20 లోపల ఆదాయం వుంటే కంట్రిబ్యూషన్ లేదు. ఆపై ఆదాయం అయితే ఒక శ్లాబ్ వుంది. దాని ప్రకారం కట్టవలసి వుంటుంది. 5 శాతం అనే సమస్య లేదు.

శ్రీ పి. శివారెడ్డి:—ఆదాయంతో నిమిత్తం లేకుండా ప్రజలు ముందుకు వచ్చి కట్టినచోట ప్రాధాన్యత యిస్తారా?

శ్రీ కె. రామచంద్రరావు:—పరిశీలిస్తాం.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):—మన రాష్ట్రములో కొన్ని మండల గ్రామాలలో రూరల్ వాటర్ స్కీమ్సుకు ఇనీషియల్ అమౌంట్ కట్టి 4, 5 సంవత్సరాలైంది. ఈ స్కీములను పూర్తి చేయలేదు. మా జిల్లా

సభ్యులు మంత్రిగారి వెంటపడినా 2 సంవత్సరాలుగా పూర్తి చేయలేని పరిస్థితి వుంది. మంత్రిగారు హామీ యిచ్చారు. రూరల్ వాటర్ స్కీములను పంచాయతీ విభాగం నుంచి విడదీయాలి. మన రాష్ట్రాన్ని చూసి మిగతా రాష్ట్రాలు అవలంబిస్తున్నాయి. కంట్రాక్టర్స్ తొందరగా డబ్బు దొరికే పనులు తీసుకుంటారు. మన రాష్ట్రములో ఈ రెండింటిని కలపడం వల్ల ఈ చిక్కు వస్తున్నది. సెంటర్ మెటీరియల్ పంపిస్తామన్నారు ఏ జిల్లాలోను మెటీరియల్ రాలేదు. ప్రొటెక్టెడ్ స్కీములు రావడంలేదు. మండల స్థాయిలో మంచి నీరు యిస్తామన్నారు. డబ్బు కట్టిన మండలాలు కొన్ని వున్నాయి. ఈ విభాగాన్ని వేరు చేయకపోతే సమస్య పరిష్కారం కాదు. దాన్ని గురించి ఒక హామీ యిస్తారా?

8-40 a.m. శ్రీ కె. రామచంద్రరావు:—గతంలో పంచాయతీరాజ్, ఆర్.డబ్ల్యు.ఎస్. సపరేట్‌గా ఉన్న మాట వాస్తవం. కాని గత ప్రభుత్వం—కారణాలు తెలియవు—ఈ రెండు కలిపి ఉంటే బాగుంటుందని నిర్ణయం తీసుకుంటే—అదే ఇప్పుడు అమలు చేస్తున్నాము. అయినా సి. ఇ., ఆర్. డబ్ల్యు ఎస్., ప్రత్యేకంగా ఉన్నాడు. గతంలో కూడా కన్సల్టేటివ్ కమిటీలో ఆలోచించడం జరిగింది. ఆ అంశం గురించి పరిశీలన జరుగుతూ ఉన్నది. కన్సల్టేటివ్ కమిటీలో మళ్ళీ పెట్టి, వారి అభిప్రాయాలు తీసుకుని, వేరే విభాగం ఉంటే బాగుంటుంది అంటే పరిశీలించడం జరుగుతుంది. సెంట్రింగ్ మెటీరియల్ అన్ని జిల్లాలకు పంపడం జరిగింది—అందలేదనడం భావ్యం కాదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:—కంట్రాక్టర్లు రావడంలేద. స్కీమ్సు మధ్యలో మానివేసినవి ఉన్నాయి. వాటిపై చర్య తీసుకుంటారా?

శ్రీ కె. రామచంద్రరావు:—ఎస్. ఇ. లకు 25 శాతం ఎక్కువ ఇవ్వడానికి ఆదేశాలు ఇచ్చాము. సి. ఇ. కి 40 శాతం ఎక్కువ ఇవ్వడానికి ఆదేశాలు ఇచ్చాము. అంతకంటే ఎక్కువ ఎవరైనా పెడితే ప్రభుత్వం అంగీకరించడానికి అవకాశం ఉంది. సెంట్రింగ్ మెటీరియల్ అన్ని డివిజన్లలో ఏర్పాటు చేశాము. కార్యక్రమాలు సత్వరంగా జరగడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది.

శ్రీ ఎం. బాగారెడ్డి (జహీరాబాద్):—గౌరవమంత్రి స్టేట్ లెవెల్‌లో సి. ఇ. వేరే ఉన్నారని చెప్పారు. మంచిదే. జిల్లాలలో పనులు ఎగ్జిక్యూట్ చేయడానికి సపరేట్‌గా ఉంటేనే ఎగ్జిక్యూషన్ జరుగుతుంది గాని సపరేట్‌గా లేకపోతే ఆర్. అండ్. బి. లో తీసుకునే శ్రద్ధ ఇ. ఇ. లు ఈ పి.డబ్ల్యు. ఎస్. లో తీసుకోరు. కనుక ఇంకా ఆలోచించడం కాకుండా—నీళ్ళ కోసం ఒత్తిడి పెరుగుతున్నది—ప్రాబ్లమాటిక్ విలేజస్ కానివి కూడా ప్రాబ్లమాటిక్ విలేజెస్‌గా అవుతున్నాయి—కనుక సపరేట్ చేస్తేనే దీని ప్రాధాన్యత పెరిగి పనులు సరిగా జరుగుతాయి.

శ్రీ కె. రామచంద్రరావు:—గతంలోనే ఈ నిర్ణయం తీసుకున్నారు కాబట్టి—దానిని పునఃపరిశీలించి, ఆలోచించి నిర్ణయం తీసుకుంటాము

శ్రీ మహమ్మద్ రజబ్ అలి (సుజాతానగర్):—మంచినీటి కొరత తీవ్రంగా వుండె సపరేట్ విభాగం పెట్టినా— కార్యక్రమాలు చాలా జాప్యంగా జరుగుతున్నాయి— దానిని నివారించాలి. డిసెంబరు వరకు వర్షాలు ఉన్నాయని ఈ కార్యక్రమాలు మార్చి, ఏప్రిల్‌లో చేపడుతున్నారు. పనివి అంతా నీళ్ళు లేక ఇబ్బంది పడుతున్నారు. ఈ పనులకు మూడు నెలలు పడుతుందని ఇ. ఇ. చెపుతున్నారు. ఈ పనులను రపస్ చేయడానికి, వార్ ఫుటింగ్‌లో చేయడానికి ఒక పాలసీ నిర్ణయం తీసుకుంటారా? ఈ విభాగం విడదీసి ఒక సి.ఇ.ని. వేశారు. కానీ జిల్లాలలో ఎక్కడా ఆ విధంగా కనిపించడం లేదు. మంచినీళ్ళు లేని రోజుల్లోనే ఈ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఎర్లీగా ప్రారంభించి, మంజూరు చేసి, పనులు చెకప్ చేస్తారా?

శ్రీ కె. రామచంద్రరావు:—ఇవి సమ్మర్‌లోనే చేయాలని లేదు. అక్కడ పనులు చేయడానికి వీలులేకపోతే సమ్మర్‌లో చేస్తున్నారు. వర్ హెడ్ ట్యాంక్ కోసం వెయిట్ చెయ్యకుండా— పంప్ చేసి, సింగిల్ పైపు ద్వారా నీళ్ళు ఇవ్వడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వేసవిలోనే కాకుండా వేరే టైములో కూడా చేసి పూర్తి చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి):—కవర్ కావడం అంటే పూర్తి అవడమా లేక కాగితం మీద పూర్తి చేయడమా లేక పునాదిరాయి వేయడమా— ఏమిటి అర్థం? కవర్ అయిన వాటిలో సత్తెనపల్లి ఉందా? పది సంవత్సరాల క్రింద ప్రారంభం అయింది కానీ ఇప్పటివరకు పూర్తి కాలేదు. కవర్ అయింది అంటే అర్థం ఏమిటి?

శ్రీ కె. రామచంద్రరావు:—715 మండలాలలో ఇప్పటికే స్కీమ్సు ఉన్నాయి. ఈ 715 లో 415 మండలాలలో స్కీమ్సు పూర్తయి పని చేస్తున్నాయి. ఈ 715 లో 300 మండలాలలో ఇంకా ఎక్స్‌టెన్షన్ గానీ అగ్‌మెంటేషన్ గానీ అవసరం ఉంది. 415 మండలాలలో పూర్తిగా పని చేస్తున్నాయి.

శ్రీ పి. వెంకటపతి:—715 కవరయ్యాయి అంటే అర్థం ఏమిటి? పూర్తి అయ్యాయి అనా? మంజూరు అయ్యాయి అనా?

శ్రీ కె. రామచంద్రరావు:—715 మండలాలలో స్కీమ్సు పని చేస్తున్నాయి. 300 మండలాలలో ఎక్స్‌టెన్షన్ గానీ అగ్‌మెంటేషన్ గానీ అవసరం ఉంది—ఆ 300 మండలాలలో అట్టి స్కీమ్సు అవసరం ఉన్నాయి.

శ్రీమతి వి. సరోజ (టెక్కలి):—అసెంబ్లీ సమావేశాల్లో పలుసార్లు నీళ్ళు కావాలని చెప్పడం జరుగుతున్నది. మా ప్రాంతంలో కొండలు, సముద్రం— ప్రజలు మంచినీళ్ళు లేక కటకట లాడుతున్నారు. కొన్ని మినీ స్కీమ్సు మంజూరయ్యాయి గానీ పూర్తి కాలేదు. ముఖ్యమంత్రి జూన్ వరకు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఇంతవరకు పూర్తి కాలేదు. మంచినీళ్ళకు ఒత్తిడి అలాగే ఉంది. ఈ మంచినీటి స్కీమ్సు ఎప్పుడు పూర్తవుతాయి?

శ్రీ కె. రామచంద్రరావు:—జిల్లాల వారీగా గౌరవ సభ్యులతో అధికారులతో సమావేశము జరిపి ఆ స్కీమ్సు వీలైనంత త్వరలో పూర్తి చేయడానికి టైమ్ బౌండ్ పెట్టడం జరిగింది. ఆ సమయానికి పూర్తి చేయడం జరుగుతుందని చెప్పారు. ఆ టైమ్ బౌండ్ ప్రకారం పూర్తి చేయడం జరుగుతుంది. ఎక్కడైనా ఆలస్యం జరిగితే వెంటనే చర్య తీసుకొని పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాము.

8-50 a. m. శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్ నగర్):—ఇప్పుడు మండలాల్లో 715లో యేదో కొంత పని ప్రారంభం అయింది, మిగతా వాటిలో చేయవలసి ఉంది. అయితే యీ మొత్తం మండలాల్లో మంచినీటి సరఫరా క్రింద యెంత మొత్తం కేటాయించబడింది? యింతవరకు యెంత ఖర్చు పెట్టబడింది? అది మంత్రిగారి దృష్టికి వచ్చిందా? కోదాడ నియోజకవర్గంలోని ఒక తాలూకాలో తెళ్లవల్లి అనే గ్రామములో మంచినీటిని సరఫరా చేసే ఒక టాంక్ నుంచి ఒక ప్రజా ప్రతినిధి తన మామిడి తోటకు ఆ వాటర్‌ను తీసుకొని పోతున్నారని ఆ గ్రామీణ ప్రజలు ఆందోళన చేస్తున్నారు. అది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? వస్తే దాని మీద తీసుకున్న చర్య యేమిటి?

మిస్టర్ స్పీకర్:—ఇక్కడ ప్రశ్న యేమిటంటే ప్రొవైడింగ్ మోర్ ఫెసిలిటీస్, అని అబ్యూజ్ ఆఫ్ ఫెసిలిటీ కాదు.

శ్రీ ఎ. నరేంద్ర:—ఇప్పుడు దీనిని ప్రొవైడ్ చేసేది ప్రజల కొరకే కదా. కాని యీ నీటిని ప్రజలకు అందకుండా దీనిని ప్రజా ప్రతినిధులే తీసుకుంటే యీ ప్రభుత్వం దీనిని ప్రజలకు యెట్లా సరఫరా చేయగల్గుతుంది?

మిస్టర్ స్పీకర్:—మంత్రిగారూ, ఆ యిండివిడ్యువల్ కేసు చూడండి.

శ్రీ కె. రామచంద్రరావు:—వెంటనే చర్య తీసుకుంటాము. ఈ మొత్తం 889 మండలాల్లో స్కీమ్స్ తేవడానికి రూ. 12 కోట్లు చిల్లర కావలసి వస్తుందని అంచనా వేయబడింది. ఇక మిగతా 300 స్కీమ్స్‌లో అగ్‌మెంటేషన్ అవసరం ఉంటుందని లెక్కవేయబడింది. దీనికి రూ. 34 కోట్లు అవసరం ఉంటుందని అంచనా వేయబడింది. మొత్తం రూ. 46.33 కోట్లు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో సంపూర్ణంగా యీ స్కీమ్స్ చేయడం కోసం కావలసిన డబ్బు అని అంచనా వేయడం జరిగింది. దీనికిగాను రూ. 17 6 కోట్లు నార్మల్ ఫండ్స్ నుంచి పెట్టుకున్నాము. నెదర్లాండు నుంచి మనకు రూ. 17.6 కోట్లు వచ్చింది. దీనిలో యివన్నీ ప్రధానమైన కార్యక్రమాలు తీసుకొని చేస్తున్నాము.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):—ఈ నీరు మానవ జీవితానికి చాలా అవసరమైనది. కనుక యీ నీటి సదుపాయాన్ని కేవలం మండలాల కేంద్రం వరకే పరిమితం చేయకూడదు. దీనిని పరిశీలిస్తే అనంతపురం, మహబూబ్‌నగర్, కరీంనగర్, నల్గొండ మున్నగు మెట్ట ప్రాంతాలు కరువు ప్రాంతాలుగా ఉన్నాయి. యీ మంచినీటి సరఫరాను ప్రత్యేకం మండలాల వరకే పరిమితం చేస్తే చాలదు. మండలాల కేంద్రాలు కాని గ్రామాలలో ప్రజలు నీరు కోసం

అలమటిస్తున్నారు. కనుక దీనిని డ్రాఫ్ట్ ఉన్న యేరియాస్‌కు వర్తింపచేసి 2,000 పైన ఉన్న జనాభా ఉన్న గ్రామాలకు యీ రక్షిత నీటి సదుపాయాన్ని కల్పించడానికి ఆలోచిస్తే మంచిది. ఆ విధంగా ఆలోచిస్తారా? పి. డబ్ల్యు. డి. మినీ స్కీమ్స్ అన్వయించే చేసే పథకం ప్రభుత్వానికి ఉందా?

శ్రీ కె. రామచంద్రరావు :— మండలాల వరకే పరిమితం కాకుండా మిగిలినవి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామములో మంచినీటి సమస్యను పరిష్కారం చేయాలనేది ప్రభుత్వ విధానం. కాంప్రిహెన్సివ్‌గా దీనికి సర్వే యేర్పాటు చేయడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా యింకా 14,000 గ్రామాలలో మంచినీటి ఎద్దడి ఉందని తెలుస్తున్నది. దీనిని భాగాలుగా చేయడం జరిగింది. 1000 జనాభా తక్కువగా దానికి శాశ్వత పరిష్కారం చేయాలని నిర్ణయించడం జరిగింది. 1,000 నుంచి 2,000 జనాభా ఉన్న దానికి మినీ పి. డబ్ల్యు. ఎస్. స్కీమ్స్ ద్వారా పరిష్కారం చేయాలని నిర్ణయించడం జరిగింది. 2,000 పైన జనాభా ఉన్న దానికి రెగ్యులేటర్స్ పెట్టాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనికి కావలసిన మొత్తం అంచనా వేయబడింది. వీటిని పూర్తి చేయడం కోసం రూ. 21 కోట్లు అవుతుందని అంచనా వేయబడింది. దీనికి గాను 7వ పంచవర్ష ప్రణాళిక ఆఖరు నాటికి యీ సమస్యను రాష్ట్ర వ్యాప్తంగా పరిష్కారం చేయాలని ప్రభుత్వం ఉద్దేశ్యం. అందుకు గాను బడ్జెటులో ప్రతి సంవత్సరం రూ. 40 కోట్లు పెట్టాలని అనుకున్నాము. ఈ సంవత్సరం కూడా బడ్జెటులో రూ. 40 కోట్లు యేర్పాటుచేసి అది అన్ని ప్రాంతాలలో చేసి మండల కేంద్ర ప్రాంతంలో ప్రాధాన్యత యిస్తున్నాము.

శ్రీ ఆర్. చంగారెడ్డి (నగరి) :— ఈ రక్షిత నీటి సరఫరా పథకం క్రింద 1988 ముందు కొన్ని పథకాలు అసంపూర్తిగా నిలిచిపోయి ఉన్నాయి. దీనికి కారణాలు డబ్బు లేకపోవడమా? లేక పని చేయడానికి యెవరూ ముందుకు రాకపోవడమా? దీనిని గురించి కొన్ని కాంప్రెహెన్సివ్ స్కీమ్స్ ప్రభుత్వానికి యివ్వడం జరిగింది. దీనికి యేమైనా ప్రభుత్వంలో ఆలోచన ఉందా? కొన్ని స్కీమ్స్ యీ కాంప్రెహెన్సివ్ స్కీమ్స్ పెట్టి యీ రక్షిత నీటి సరఫరా పథగాన్ని అమలు చేస్తామని ప్రభుత్వం యిదివరకు హామీ యిచ్చింది. దీనిని గురించి ప్రభుత్వానికి యేమైనా ఆలోచన ఉందా?

శ్రీ కె. రామచంద్ర రావు :— కొన్ని కాంప్రెహెన్సివ్ స్కీమ్స్ ఇప్పటికే పూర్తి అయినాయి. ఇంకా కాంప్రెహెన్సివ్ స్కీమ్స్ పంపించడం జరిగింది. ఇంకా 4 స్కీమ్స్ సర్వే చేసి పంపించడం జరిగింది. ఈ నాల్గింటిలో ఒక దానికి క్లియరెన్స్ వచ్చింది. ఇంకా కొన్ని స్కీమ్స్ ఎకనామికల్లీ వీకర్ సెక్షన్ ప్రోగ్రాం కోసం పంపించినాము. ఈ విధంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. 1988 కన్న ముందు తీసుకొన్న స్కీమ్స్ స్తంభించిపోయాయని సభ్యులు అంటున్నారు. అటువంటివి యేమైనా వారు నా దృష్టికి తీసుకవస్తే అవి పూర్తి చేయడానికి నిర్ణయం చేస్తాము.

శ్రీ ఆర్. చంగారెడ్డి :— అవి అసంపూర్తిగా నిలిచిపోయినాయి.

శ్రీ కె. రామచంద్రరావు :—ఆ వివరాలు యివ్వండి.

## MISAPPROPRIATION OF FUNDS IN AGRICULTURAL CO-OP. SOCIETIES OF KHANAPUR AND BUDHARAOPET VILLAGES

22—

*4830-Q.–Sri D. Venkat Rao (Huzurabad) :—Will the Minister for Co–operation be pleased to state :

(a) whether it is a fact that the Presidents of Agricultural Co-operative Credit Societies of Khanapur and Budharaopet villages in Khanapur Mandal of Warangal district have misappropriated an amount of rupees three lakhs;

(b) if so, whether any enquiry was conducted and the findings thereof; and

(c) the action taken to recover the said amount?

సహకార శాఖా మంత్రి (శ్రీ వై. రామకృష్ణుడు) :—(ఎ) అవునండి.

(బి) ఖానాపూర్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం వ్యవహారాలపై ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘాల చట్టంలోని 52 విభాగం క్రింద జరిపిన చట్టబద్ధమైన తనిఖీలో మాజీ అధ్యక్షుడు రూ. 1,13,147-41 పైసలు దుర్వినియోగం చేసినట్లుగా వెల్లడయింది

ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘాల చట్టంలోని 51వ విభాగం క్రింద నియమించిన విచారణాధికారి సమర్పించిన ప్రాథమిక నివేదిక ప్రకారం బుద్ధారావుపేట ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం మాజీ అధ్యక్షుడు రూ. 2,12,781-80 పైసలు దుర్వినియోగం చేసినట్లుగా వెల్లడయింది.

(సి) (1) ఖానాపూర్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం :

దుర్వినియోగం చేసిన మొత్తాన్ని దానిపై వడ్డీని సంఘం మాజీ అధ్యక్షుని నుండి తిరిగి రాబట్టుకోవటానికి 60 విభాగం క్రింద సంజాయిషీ నోటీసు జారీ చేశారు.

సర్ చార్జి కేసును ఖరారు చేస్తున్నారు. క్రిమినలు చర్యకు సంబంధించి వరసంపేటలోని స్టేషను హౌసు ఆఫీసరు వద్ద కేసు నమోదు చేశారు. అది దర్యాప్తులో వుంది.

(2) బుద్ధారావుపేట ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం :

విచారణ నివేదిక అందిన తర్వాత దుర్వినియోగం చేసిన మొత్తాన్ని తిరిగి రాబట్టుకోవటానికి ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టంలోని 60 విభాగం క్రింద సివిలు చర్యను, ఇండియన్ పీనలుకోడు క్రింద క్రిమినలు చర్యను చేపట్టడం జరుగుతుంది.

(శ్రీ) ఎన్. రాఘవరెడ్డి.—ఇంత పెద్ద స్టేట్ మెంటు చదివితే మాకు జ్ఞాపకం ఉండదు. కనుక దీనిని మాకు రిటెన్‌గా యివ్వాలి.

(శ్రీ) వై. రామకృష్ణుడు:—ఇది స్టేట్ మెంటు కాదు. ప్రశ్నకు జవాబు చదువుతున్నాను.

శ్రీ) ఎన్. రాఘవరెడ్డి:—ఇంతకు ముందు స్టేట్ మెంటు కాక, ప్రశ్నకు కూడా జవాబు పెద్దది అయితే రిటెన్‌గా యివ్వాలని స్పీకర్ రూలింగ్ ఉంది

(శ్రీ) వై. రామకృష్ణుడు:—కావాలంటే రిటెన్‌గా యిస్తాను అభ్యంతరం లేదు.

(శ్రీ) ఎం. ఓంకార్ (నరసంపేట్):— ఇక ముందు నుంచి అయినా యివ్వండి.

(శ్రీ) డి. వెంకట్రావు:—ఈ సొసైటీలు రూ. 1 లక్ష బినామీ లోన్స్ కూడా తీసుకోవడం జరిగింది. దీనికి మంత్రిగారు వివరణ చెప్పలేదు. ఇది విచారణలో మంత్రిగారి దృష్టికి యీ విషయం వచ్చిందా ?

(శ్రీ) వై. రామకృష్ణుడు:— ఎంక్వైయిలో నేను చెప్పిన ఎమౌంట్స్ తేలినవి. ఇన్‌స్పెక్షను డిటేల్డుగా చేయడం జరిగింది. బోగస్‌కు సంబంధించి గాని, బినామీకి సంబంధించి గాని, ఎక్కౌంట్ ఫర్ చేయకుండా ఉన్న డబ్బు గాని మొత్తంగా రెండు సొసైటీలనుంచి దుర్వినియోగం చేసినటువంటిడబ్బు రెండు సొసైటీలకు సంబంధించి మూడు లక్షల వరకు ఉన్నదని గౌరవ సభ్యులకు యిందాకనే మనవి చేశాను. 9-00 a.m.

(శ్రీ) యం. ఓంకార్ :—గత రెండు సంవత్సరాలు నుంచి ఈ సమస్య నడుస్తున్నది. దుర్వినియోగం జరిగింది. ఆడిట్ చేయడం జరిగిన తరువాత కూడా యాక్షను తీసుకోకుండా రాజకీయ ఇన్‌ఫ్లూయన్సు ఉపయోగించడం జరిగిందని, పై అధికారులు కుమ్మక్కుతో ఈ విధంగా జరుగుతున్న మాట వాస్తవమేనా ? హైకోర్టు నిర్ణయాలను, క్రింది అధికారుల నిర్ణయాలను కొంతమంది సెక్షను ఆఫీసర్సు వాటిని ఇంప్లిమెంట్ చేయకుండా నిరోధిస్తున్న మాట వాస్తవమేనా ?

(శ్రీ) వై. రామకృష్ణుడు:—దీంట్లో ఎవరు ప్రత్యక్షంగా ఉన్నారో తెలియదు. నా దగ్గర ప్రస్తుతం ఇన్ఫర్మేషన్ లేదు. ఇన్ఫర్మేషను దొరకక పోదు. ఇన్‌స్పెక్షన్ జాప్యము జరిగింది. ప్రిలిమినరీ రిపోర్టు సబ్ మిట్ చేయడం జరిగింది. ఫైనల్ రిపోర్టు 20 రోజులలో రాబోతూంది. క్రిమినల్, సివిల్ కేసులు తీసుకోవడం జరుగుతుంది. ఇది 1984 సంవత్సరంలో జరిగిన మాట వాస్తవమే. దీనికి సంబంధించిన ఎంక్వైయిరీ ఆఫీసరుకు ఎక్స్‌ప్లనేషన్ కాల్ ఫర్ చేయడం జరిగింది.

Financial Assistance From European Economic Community

23–

*4295-Q.—Sri Ch. Rajeswara Rao (Siricilla):–Will the Minister for Agriculture and Animal Husbandry be pleased to state:

(a) whether it is a fact that the European Economic Community has provided financial assistance to the State for increasing agricultural production; and

(b) whether the particulars of the scheme will be placed on the Table of the House?

వ్యవసాయ, పశుసంవర్ధన శాఖ మంత్రి (శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి):—

(ఎ) అవునండి.

(బి) ఆ వివరాలు సభాసమక్షంలో ఉంచడమయింది.

Statement showing The European Economic Community Programme In Andhra Pradesh State

The European Economic Community EEC offered aid of Rs. 2.00 crores each to M/s Fertilizers and Chemicals, Travancore Ltd, (FACT) and to M/s Rashtriya Chemicals and Fertilizers Ltd. (RCF) Fertilizer Manufacturers through Central Government for undertaking fertilizer promotion and Agricultural developmental activities in the selected states, selected districts and selected villeges over a period of three years starting from 1985.

The purpose of the programme is to promote fertilizer consumption and agricultural developmental activities in selected villages. Benefits to the farmers are given in kind only. The Fertilizer Manufacturers M/s Fertilizers and Chemical Travancore Ltd. (FACT) and M/s. Rashtriya Chemicals and Fertilizers Ltd. are the implementing agencies in Andhra Pradesh State and the programme is for a period of three years starting from 1985.

A district level committee will direct and monitor the activities throughout the project period. The district level committee consists of :—

| | | |
|---|---|---|
| i. | District Collector | Chairman |
| ii. | Representative of Fertilizer manufacturer (marketing manager) | member |
| iii. | Joint Director of Agriculture | " |
| iv. | District Development Officer | " |
| v. | Nominee of DRDA | " |
| vi. | Nominee of ITDA | " |
| vii. | Deputy Director, Veterinary | " |
| viii. | District Co-operative Officer | " |
| ix. | Senior Agronomist of the Manufacturing firm | Member–Secretary. |

The Committee meets twice a year, once before Kharif season once before Rabi season to review the progress, identify the problems and suggest remidial measures.

M/s Fertilizers and Chemicals Travancore Ltd. is implementing the programme in 20 clusters of each 5 to 6 villages in four States. In Andhra Pradesh six clusters are selected covering about 50 villages in six districts. FACT has been allotted Rs. 6.3 lakhs under Capital Revenue and developmental programmes to implement the EEC programme in six districts of Andhra Pradesh. During 1985–86 FACT has utilised about Rs. 4.68 lakhs in six Units of Andhra Pradesh under Capital and Revenue expenditure up to end of February, 1986.

M/s Rashtriya Chemicals & Fertilizers Ltd., implements the programme in 24 clusters 10 (villages in each cluster) in three States. Khammam District is selected in Andhra Pradesh covering 40 villages grouped in four clusters. The RCF has utilised about Rs. 4.65 lakhs in four units of Khammam district towards Capital and Revenue expenditure up to the end of February, 1986.

The above expenditure pertains to the construction of godowns at Koligerla and Kalluru village (by RCF) purchase of equipments, implements, Seed Drills, thressers Winnowers. Type writers preparation of posters, wall paintings, hoardings, demonstration hoards and printing of leaflets etc.

The particulars of details of villages where E.E.C. programme is implemented by FACT & RCF are given in the statements enclosed. A list of schemes under implementation by M/s FACT and M/s REF in Andhra Pradesh are enclosed.

Action plan for 1986–87 is under preparation and it has to be approved by High Level Committee, which is scheduled to meet in the middle of April, 1986. Booklet and guidelines of the programme are also brought out by the said firms for the benefit of farmers.

| District | Taluk | Block | Village | Predominant Crc |
|---|---|---|---|---|
| 4. Khammam | Khammam | Khammam | 1. Khammam | Paddy |
| | | | 2. Chansulapuram | |
| | | | 3. Gadimalli | |
| | | | 4. Mudigonda | |
| | | | 5. Venkatapuram | |
| | | | 6. Akinapalli | |
| | | | 7. Guvalagudem | |
| | | | 8. Nelakondapalli | |
| | | | 9. Jangareddipalem | |
| | | | 10. Thirumalapuram | |
| | | | 11. Painampally | |
| | | | 12. Cherumadharam | |
| | | | 13. Viravanipally | |
| | | | 14. Machepally | |
| 5. Kurnool | Nandyal | Nandyal | 1. Udumulapuram | Cotton |
| | | | 2. Kowlur | (Rainfed) |
| | | | 3. Balampur | |
| | | | 4. Chilakala | |
| | | | 5. Neravada | |
| | | | 6. Panyam | |
| | | | 7. Konededu | |
| | | | 8. Kondajutur | |
| | | | 9. Polur | |
| | | | 10. Gorkkal | |
| 6. Nellore | Kovur | Kovur | 1. Kovur | Paddy |
| | | | 2. Padugupadu | |
| | | | 3. Inamadugu | |
| | | | 4. Patturu | |
| | | | 5. Gangavaram | |
| | | | 6. Pattireddypalem | |
| | | | 7. Ramanapalem | |
| | | | 8. North Rajupalem | |

21. Organising fee veterinary camps in the villages
22. Arranging high yielding variety seed with the help of Department of Agriculture and Agricultural Research Stations
23. Organising Rodent control campaign
24. Purchase and keep plan protection equipments at unit office for the use of the farmers
25. Organising young farmers club,s youth Associations and Mahila Samajams in villages
26. Organising Rural sports
27. Display wall charts in the Information centre
28. Construction of godowns at key villages for service-cum sales counters.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:—మీరు యిచ్చిన స్టేటుమెంటులో కొన్ని వివరాలు ఉన్నాయి. రెండు సంస్థల ద్వారా ఈ మొత్తం ఎమౌంట్‌ను ఆరు జిల్లాలలో 90 గ్రామాలకు ఖర్చు పెడతామని మీరు ఇచ్చిన స్టేట్‌మెంటులో చెబుతున్నారు. ఆరు లక్షల రూపాయలు 90 గ్రామాలలో ఖర్చు పెడతామని చెబుతున్నారు. మీరు దీనిని ఏదో పెద్ద ఘనత వహించిన కార్యక్రమంగా చెబుతున్నారు. ఆరు లక్షల రూపాయలతో 90 గ్రామాలు ఏ విధంగా సర్దుతారు. మీరు యిచ్చే ఎమౌంట్ అధికారులు డి.ఎ., టి.ఎ. లకు సరిపోతుంది. మీరు చేసే ప్రచారం ఎక్కువగా ఉంది. కాని కేటాయింపులు తక్కువగా ఉన్నాయి. నాలుగైదు గ్రామాలు జిల్లాకు తీసుకుని డెవలప్ చేయడానికి ప్రభుత్వము ఎందుకు ప్రయత్నం చేయకూడదు.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి:— వారు చెప్పినట్లుగా యూరోపియన్ ఎకనమిక్ కమ్యూనిటీ రెండు కోట్ల చొప్పున ఫాక్ట్ కంపెనీకి, రాష్ట్రీయ కెమికల్ అండ్ ఫెర్టిలైజర్సు లిమిటెడ్ కంపెనీకి ఎగ్రికల్చరల్ డెవలప్‌మెంటల్ ఏక్టివిటీస్ గురించి, వాటిని పాప్యులరు చేయడం కోసము కేటాయించారు. మన రాష్ట్రములో ఆ రెండు కంపెనీలు మాత్రమే ఆపరేట్ చేస్తున్నారు. ఫాక్ట్ కంపెనీ 50 గ్రామాలలోను, రాష్ట్రీయ కెమికల్ అండ్ ఫర్టిలైజరు కంపెనీ ఖమ్మం జిల్లాలో 40 గ్రామాలు ఎన్నుకున్నారు. పోయిన సంవత్సరము నుంచి ఈ ప్రోగ్రాము తీసుకున్నారు. మొత్తం వారు ఆరు లక్షల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. గౌరవ సభ్యులు చెప్పినట్లు యింత పెద్ద ప్రచారం జరిగింది. ఎమౌంట్ చూస్తే చాలా తక్కువ అనే మాట నిజమే. డబ్బు చాలా తక్కువగా కనపడుతున్నది. అందుకనే నెలాఖరులోగా ఆ కంపెనీ ప్రతినిధులతో వ్యవసాయ డైరెక్టరు, వ్యవసాయ కార్యదర్శి ఒక మీటింగు ఏర్పాటు చేయబోతున్నారు. వారి నుంచి అధికంగా డబ్బు కేటాయింపు చేసే విషయంలో వారితో ఆ సమావేశంలో సంప్రదించి ఎక్కువ డబ్బు కేటాయింపు గురించి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం):—కేవలం ప్యాడీ పండించే ఏరియా అని కాకుండా కమర్షియల్ క్రాప్ అయినటువంటి కాటన్, టుబాకో అనికూడా ఉంది. వీటితో పాటు కోకోనట్ కూడా వుంది. ఆ ప్రాంతంలో కూడా ఈ స్కీము అమలు చేసేందుకు ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :—వర్షపాతం దృష్ట్యా—ఉత్పాదక శక్తి ఎక్కువ చేసేందుకు వాటిని ఉపయోగించాలని డ్రై లాండులో ఎగ్రికల్చర్‌ను ఎన్నుకున్నారు. ఆ ప్రాంతాలాలలో అవసరంఉందని రిపోర్టులో వుంది. కోకోనట్ గురించి వేరే బోర్డు వుంది. బోర్డు వుంది కనుక కోకోనట్‌ను యిందులో చేర్చడం అనవసరం.

శ్రీ కడిపూడి ప్రభాకరరావు:—వెట్ ఏరియా కాకపోతే ప్యాడీ ఎట్లాగు యిందులోకి వస్తుంది.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :— ఉదహరణకు మెట్ట తాలూకాలైన మెదక్ జిల్లా తీసుకున్నారు. అక్కడ ఉన్నటువంటి ఉత్పాదక శక్తిని తీసుకుని అభివృద్ధి పరచేందుకు వీటిని వాడడానికి ప్రయత్నం చేస్తున్నారు.

శ్రీ యస్. సాంబయ్య (చిలకలూరిపేట) :—రైతులకు మీరు ఏ విధంగా మేలు చేస్తున్నారు ? మీరు వారికి ఎరువులు సబ్సిడీ ద్వారా గాని, కోఆపరేటివ్ సొసైటీవ్ ద్వారా గాని వారికి అందచేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారా ? మీరు రైతులకు మేలు చేస్తున్నాము అని చెబుతున్నారు, ఏ విధంగా మేలు చేస్తున్నారో మంత్రిగారు తెలవిస్తారా ?

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :— ఈ నెలాఖరులోగా సమావేశము ఏర్పాటు చేయబోతున్నాము. ఆ సమావేశములో ఆ కంపెనీ ప్రతినిధులతో అన్ని విషయాలు కూలంకషంగా చర్చించి, వారు ఏమి చేయబోతున్నారో తెలుసుకుని, యింకా ఎక్కువ డబ్బు కేటాయింపు కోసము ప్రయత్నం చేసామని మనవి చేస్తున్నాను.

## NOMINATION OF STEWARDS IN HYDERABAD RACE CLUB

24—

*5126-Q.—Sarvasri D. Sripada Rao (Manthani), R. Chenga Reddy, R. Damodar Reddy (Thungathurthy), Y. S. Rajasekhar Reddy (Pulivendala) and V. Rambhupal Chowdary (Kurnool):—Will the Minister for Home be pleased to state:

(a) whether the Government have nominated any persons from out side the State to serve as stewards of the Hyderabad Race Club; and

(b) if so, the reasons thereof?

హోం శాఖామంత్రి (శ్రీ వసంత నాగేశ్వరరావు) :—(ఎ) అవునండి.
(బి) రేసుక్లబ్బు స్టెవర్డుగా పనిచేయడా నికి ఏ వ్యక్తినైనా నామినేటు చేసే అధికారం ప్రభుత్వానికి ఉంది

శ్రీ డి. శ్రీపాదరావు :—అవుట్ సైడర్ ను వేసే ఆనవాయితీ ఉందా? అ వేసిన వారి పేరు ఏమిటి?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— రెవిన్యూ పెంగడానికి అట్లాంటి వాటిలో వేసి చేసిన వారి సూచనలు స్వీకరించవచ్చును It is the prerogative of the Government. Therefore we have nominated him

శ్రీ డి. శ్రీపాదరావు :—క్రైటీరియా ఏమిటి? ఆయన పేరు ఏమిటో చెప్పలేదు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఆయన పేరు భగవాన్ దాస్. ఆయన యిచ్చిన సూచనల ప్రకారం వలన టాక్సు తగ్గించిడం వలన—రేసు క్లబ్ ఇన్కం పెరిగింది ప్రయోగాత్మకమైన సూచనలు యివ్వడం జరిగింది. ఆయనను రేస్ క్లబ్ స్టెవార్డుగా నియమించడం జరిగింది

శ్రీ ఆర్. చంగారెడ్డి :—మన ప్రభుత్వ అధినేత ఆత్మగౌరవాన్ని గురించి చెబుతూ ఉంటారు. మీరు యిప్పుడు రేస్ క్లబ్ కు స్టెవార్డుగా అపాయింట్ చేసిన వ్యక్తిని అవుట్ సైడు స్టేట్ నుంచి ఎందుకు తీసుకుని వచ్చినారు. మన రాష్ట్రములో ఎవరు లేరా? ఆత్మ గౌరవానికి తిలోదకాలు యిచ్చినారా?
9-10 a.m. ఇప్పుడు ఈ భగవాన్ దాసును కర్నాటక రాష్ట్రములో రేస్ క్లబ్ వారు స్టివర్డు నుండి తీసివేసినారు. ఈయన కర్నాటక రాష్ట్రములో దాస్ ప్రకాశ్ హోటల్ యజమానిగా వున్నారు. ఇదివరలో తెలుగుదేశం ఎం ఎల్. ఎ లు రక్షణ కొరకు అక్కడకు వెళ్లినపుడు ఈయన వాళ్లందరికి ఆశ్రయమిచ్చి తోడ్పడినారు. అందుకు ప్రతిఫలంగా ఈ భగవాన్ దాసు గారిని ఇక్కడ స్టివర్డుగా వేసినారా? ఇక్కడ ఇంతవరకు ఏ రెవిన్యూ డిపార్టుమెంట్ సెక్రటరీనో లేదా హోం సెక్రటరీనో లేదా మరొక డిపార్టుమెంట్ సెక్రటరీనో అనుభవం వున్న అధికారిని స్టివర్డుగా వేసే ఆనవాయితీ వుంది. అటువంటి అనవాయితీని వదిలి, బయటి వారిని తీసుకొని రావలసిన పరిస్థితి ఈ ప్రభుత్వానికి ఎందుకు వచ్చింది? 'తెలుగు ఆత్మ గౌరవం, ఆత్మ గౌరవం' అని అంటారు. అది ఏమైందిపుడు? తెలగు స్టివర్డు ఏమైనాడు?

మిస్టర్ స్పీకర్ :— మీకిచ్చిన అన్సరులోనే సమాధానముంది.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :— కర్నాటకలో క్యాస్......

శ్రీ వసంత నాగేశ్వరరావు :— రాష్ట్రానికి అవసరమైన వారిని ఇతర రాష్ట్రాల నుండి తీసుకొని ఉపయోగించకూడదనేటటువంటిది ఎక్కడా లేదు. ఇక్కడి వారి సలహాలను స్వీకరించడంలేదనేది లేదు. వారియొక్క సలహాలు రేస్ క్లబ్ ఆదాయాన్ని పెంచేవిగా వున్నాయనే ఉద్దేశముతో ప్రభుత్వము వారిని

స్టివర్డుగా వేసింది గాని మరే ఇతర ఉద్దేశముతో వేయలేదు. రుస్తుంజీ పాల్కీ-వాలాల సంపాలు తీసుకోవడం లేదా ?

శ్రీ ఆర్. చెంగారెడ్డి :— 'తెలుగు ప్రజల ఆత్మగౌరవము, ఆత్మగౌరవం' అని ప్రచారము చేస్తున్న ఈ ప్రభుత్వము ఇపుడు బయటివారిని ఎందుకు స్టివర్డుగా ఎపాయింట్ చేశారు ?

Sri Vasanta Nageshwara Rao :— This is the prerogative of the Government. Whatever action we felt - necessary, we have taken.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :— మంత్రిగారు ఆంధ్ర రాష్ట్రము నుండి ఎందుకు తీసుకోలేదు ? ఇక్కడి వారిని స్టివర్డుగా పెట్టవచ్చు కదా ? ఇంకొకటి ఏమంటే ఈ భగవాన్ దాస్ కర్నాటకలోని దాస్ ప్రకాశ్ హోటల్ యజమాని అన్న విషయం వాస్తవమా ?

శ్రీ వసంత నాగేశ్వరరావు .— ఆ వివరాలు నా దగ్గర లేవు.

శ్రీ వి. రామభూపాల్ చౌదరి :— ప్రతి విషయంలో తెలుగు మనిషి, తెలుగు మనిషి' అని అంటున్నారు కదా ? స్టివర్డుగా నియామకం చేయడానికి అర్హతగల తెలుగు మనిషి ఈ రాష్ట్రములో ఒకరు కూడా లేరా ? భగవాన్ దాస్ కర్నాటక రాష్ట్రములోని దాస్ ప్రకాశ్ హోటల్ యజమాని అవునా ? There are somany Stewards in our State, why did you not take one of them ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఇతర రాష్ట్రాల వారినైనా స్టివర్డుగా తీసుకొనే అధికారము ప్రభుత్వానికి వుంది. గతములో కూడా చేశారు. ఆయన ఏ హోటల్ యజమానియో తెలియదు. ఆయన యిచ్చిన సూచనలు రేస్ క్లబ్ ఆదాయాన్ని పెంచేవిగానూ, రిజల్ట్సు కూడా సంతృప్తిగానూ వున్నవని మనవి చేస్తున్నాను. రుస్తుంజీ పాల్కీవాలా ఆంధ్రులు కారా అని....

(ఇంటరప్షన్స్)

శ్రీ ఆర్. దామోదరరెడ్డి :— మంత్రివర్యులు స్టివర్డ్సని ఎక్కువ చేయడం వుందా ? మంత్రివర్యులు ఎపుడయినా రేస్‌కు పోయారా ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఇపుడు స్టివర్డ్సని పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదు.

### AYURVEDIC RESEARCH INSTITUTE AT RAMAGIRI GUTTALU

25—

*3810-Q.—Sarvasri Ch. Vidyasagar Rao and A Narendra:— Will the Minister for Health and Medical be pleased to state :

(a) whether it is a fact that Aurvedic herbs are available at "Ramagiri Guttalu" of Peddapalli tq. Karimnagar district; and

(b) if so, whether there is any proposal to establish Ayurvedic research institute there ?

వైద్య, ఆరోగ్య శాఖామంత్రి (శ్రీ ఎం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు):— (ఎ) రామగిరి గుట్టల వద్ద లభించే మూలికలను గుర్తించి, నివేదిక సమర్పించ వలసిందిగా రాష్ట్ర ప్రభుత్వ ఆయుర్వేద సలహాదారును కోరడం జరిగింది ఆయన నివేదిక ఇంకా అందలేదు.

(బి) లేదండి.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు:— నివేదిక అందలేదని అన్నారు. ఎప్పుడు వస్తుందో స్పష్టము చేయాలి ? ఇపుడు ఏ అధికారికైతె ఆదేశాలిచ్చారో ఆ అధికారి సమగ్రమైన దర్యాప్తు చేయకపోవచ్చు, సంబంధిత జిల్లా కలెక్టరుకు ఆదేశమిచ్చి సమగ్రమైన దర్యాప్తు చేయించి. ఈ విషయంలో నివేదిక ఇప్పిస్తారా?

డా. ఎం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు :— ఇపుడు 1500 ప్లాంట్స్ శ్రీశైలంలోనూ, నల్లమల లోను. తూర్పు గోదావరి జిల్లాలోను పర్యటించి వివిధరకాల మొక్కలను సంపాదించి, ఒక గ్లాజరీని తెలుగులోను, ఇంగ్లీషు లోనూ, సంస్కృతములోను హిందిలోను, లాటిన్ లోనూ ఉపయోగపడేవిధంగా తయారు చేయాలని తీసుకోవడం జరిగింది, రామగిరిగుట్టకు సంబంధించి ఈ సంవత్సరము ఆగస్టు, సెప్టంబరులో పర్యటించాలని ప్రోగ్రాము నిర్ణయించుకోవడం జరిగింది.

శ్రీ ఎ నరేంద్ర :— రామగిరిగుట్టలో దొరికిన మూలికలు ఇప్పటివరకు ఉపయోగించడం జరుగుతున్నదా ? లేదా ? వాటిని గురించి పరిశీలించడానికి బయటివాళ్లకంటే, మన రాష్ట్రము వాళ్లను ఆనర్ చేయడానికి ప్రభుత్వము ఆలోచించినదా ?

డా. ఎం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు :— రామగిరిగుట్ట వద్ద దొరికిన ఔషధ మూలికలు పనికి వస్తాయా రావా అనేది ముందు పరిశీలన చేసిన తరువాత మిగతా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ డి. శ్రీపాదరావు :— మంత్రి దగ్గర కూడా ఒక రామగిరిగుట్ట వుంది. ఇదివరలో అక్కడ పరిశోధన చేస్తామని అన్నారు. అక్కడ పరిశోధనను మొదలు పెట్టిన విషయం వాస్తవమేనా ? ఇపుడు చెప్పిన రామగిరి గుట్టలో పరిశోధన మొదలు పెట్టింది ఏమీ లేదు. ఎపుడు మొదలు పెడతారు ?

డా. ఎం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు .— 1600 మొక్కలు ఇంతవరకు సేకరించడం జరిగింది. రామగిరి గుట్టకు సంబంధించి, మొక్కల గురించి మొదట పరిశీలన జరగాలి, తరువాతనే పరిశోధన చేయడం జరుగుతుంది.

శ్రీ డి. శ్రీపాదరావు :— నేను చెప్పిన రామగిరిగుట్ట మంథెన వద్ద వున్న దేనా ?

(సమాధానము లేదు.)

డా. జి. కుతూహలమ్మ :— ఆయుర్వేద పరిశోధనకు సంబధించి చిత్తూరు తిరుపతి కొండలో అనేక విధాలుగా పనికివచ్చి ఆయుర్వేదిక్ ప్లాంట్స్ వున్నాయని

చెప్పి. 4 సంవత్సరాల క్రితం వాటిని పరిశోధించే ఒక సంస్థను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆ సంస్థ ఏర్పడి పనిచేస్తున్నదా? అక్కడ వైద్యానికి సంబంధించిన విషయాలు తెలియజేస్తారా ?

డా. ఎం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు :— ప్రకృతిలో ఔషధాలకు పనికి 9-20 a. m.
వచ్చే మొక్కలు చాల ఉన్నాయి. వాటి అన్నిటినీ పరిశీలించడం జరుగుతూ ఉంది. నాగార్జునసాగర్ దగ్గర హెర్బేరియమ్ ఏర్పాటు చేయడానికి 200 ఎకరాలు కేటాయించడం జరిగింది. ఆ కార్యక్రమం కూడా త్వరలోనే ప్రారంభం అవుతుందని మనవి చేస్తున్నాను.

### YAIRIK NIVAS

26 —

*5211–Q.–Sri Ch. Jayaram Babu (Guntur–II) :—Will the Minister for Women and Child Welfare and Tourism be pleased to state :

(a) whether the Government of India is providing funds to the State Governments for the construction of Yatrik Ntvas Hotels;

(b) if so, the conditions there of; and

(c) the places where they are going to be constructed?

టూరిజం శాఖ మంత్రి (శ్రీమతి ప్రత్తి మణెమ్మ) :—(ఎ) యాత్రిక నివాస్ నిర్మాణమునకు కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వానికి నిధులను సమకూరుస్తున్నది. హోటలు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి నిధులను సమకూర్చడం లేదు.

(బి) యాత్రిక నివాస్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 85 లక్షల మేరకు నిధులను సమకూరుస్తున్నది. కాగా రాష్ట్రప్రభుత్వము అభివృద్ధి పరచిన భూమికి ఎప్రోచ్ రోడును, ఫెన్సింగును నిర్మాణ స్థలము వరకు నీరు విద్యుచ్ఛక్తిని సరఫరా సమకూర్చవలసి ఉంటుంది. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వము యాత్రిక నివాస్ యాజమాన్య బాధ్యతను స్వీకరించవలసి ఉంటుంది.

(సి) ప్రస్తుతం హైదరాబాదులో యాత్రిక నివాస్ నిర్మాణానికి మంజూరు కోసం రాష్ట్ర పర్యటన శాఖ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించింది.

శ్రీ సిహెచ్. జయరాంబాబు :— ఈ రకంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసే యాత్రిక నివాస్‌లు జిల్లా హెడ్‌క్వార్టర్సులో కూడా ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నదా?

శ్రీమతి ప్రత్తి మణెమ్మ: — రాష్ట్రానికి ఒకటే కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నది.

శ్రీ మహమ్మద్ జాని (గుంటూరు-1) :— ఈ యాత్రిక నివాస్ హోటళ్ళు రాష్ట్ర టూరిజం డిపార్టుమెంటు ఏదైనా కార్యక్రమం పెట్టి జిల్లా హెడ్‌క్వార్టర్సు

లోను లేకపోతే నాగార్జున సాగరం, విశాఖపట్టణం వంటి ప్రాంతాలలో ఏర్పాటు చేయడానికి ఏదైనా నిర్దుష్టమైన చర్యలు చేపడుతుందా?

శ్రీమతి ప్రతి మణెమ్మ :— ఏమీ లేదు.

శ్రీ బద్దం బాల్ రెడ్డి (కారవాన్) —హైదరాబాదులో యాత్రిక నివాస్ ఏర్పాటు చేస్తాము అంటున్నారు. హిస్టారికల్ ప్లేస్ అయినటువంటి గోలుకొండ ప్రాంతంలో అక్కడ లంగర్ హౌసు టాంకు కూడా ఉంది అక్కడ ఇటువంటి యాత్రిక నివాస్ హోటల్సు నిర్మించడానికి ఏమైనా ప్రభుత్వం ప్రయత్నిస్తుందా?

శ్రీమతి ప్రతి మణెమ్మ :— అటువంటి ప్రతిపాదన ప్రస్తుతం ప్రభుత్వానికి లేదు.

COMMITTEE ON LEGAL AID TO POOR

27—

*4959-Q —Sri K. Jayaram (Singanamala):—Will the Minister for Law and Mines be pleaed to state:

(a) whether the Committee for Legal-aid to the poor has been reconstitut.d ;

(b) the functions of the said committee;

(c) the number of persons benefited so for by the scheme;

(d) the funds allotted for the scheme during 1986-87 ?

న్యాయ, గనుల శాఖామంత్రి (శ్రీ హెచ్. బి. నర్సేగౌడ్):—

(ఎ) అవునండీ.

(బి) సంఘం పేదవారికి, బలహీన వర్గాల వారికి ఉచితంగా న్యాయ సహాయాన్ని, సలహాలను అందిస్తుంది; న్యాయ సహాయ పథకం ఉద్దేశాలను గురించి, సాంఘిక సంక్షేమ చట్టాల క్రింద సమాజంలోని బలహీన వర్గాల వారికి సంక్రమించిన ప్రయోజనాలను గురించి ప్రజలకు తెలియ చెప్పేందుకుగాను అప్పుడప్పుడు న్యాయ సహాయ శిబిరాలు నిర్వహిస్తుంది.

(సి) ఈ పథకం క్రింద ఇప్పటివరకు సుమారు నాలుగు వేల నాలుగు వందల ఎనభై ఆరు మంది ప్రయోజనం పొందారు.

(డి) ఈ పథకానికి 1986-87లో 10 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది.

శ్రీ వి. శ్రీరాములు (వర్ధనపేట) :—ఈ న్యాయ సలహా సంఘ కమిటీ పునర్నిర్మాణం చేయబడింది అన్నారు. ఆ కమిటీలో ఉన్నటువంటి సభ్యుల సంఖ్య ఏ విధంగా ఉన్నది? జిల్లాల నుంచి ఏమైనా తీసుకున్నారా? గత సంవత్సరం 4,486 మందికి సహాయం చేశాము అని మంత్రిగారు చెప్పారు. గత సంవత్సరం వారికి ఇచ్చినటువంటి డబ్బు ఎంత ?

శ్రీ సి హెచ్. వి. నర్సేగౌడ్ :— 'ప్రభుత్వం పది లక్షల రూపాయలు హైకోర్టుకు రిలీజ్ చేయడం జరిగింది. పది లక్షల రూపాయలూ కూడా దగ్గర దగ్గర ఖర్చు చేయడం జరిగింది. మరల 1986-87కి 10 లక్షలే కాకుండా ఇంకా పది లక్షలు ఇచ్చేదానికి సిద్ధముగా ఉన్నాము అని చెప్పి ప్రభుత్వము హైకోర్టుకి హామీ ఇచ్చింది. ఇవి జిల్లాకు, స్టేటుకు, తాలూకాకు వేరే వేరే కమిటీలు ఉంటాయి.

శ్రీ వి శ్రీరాములు :— కమిటీలో సభ్యుల సంఖ్య ఎంత?

శ్రీ సిహెచ్. జయరాంబాబు : — లీగల్ ఎయిడ్ కోసము వచ్చిన అప్లికేషన్సు ఎన్ని?

శ్రీ హెచ్. వి. నర్సేగౌడ్ :—మొత్తం 10,221 అప్లికేషన్సు రావడం జరిగింది. వాటిలో 4,486 అప్లికేషన్సుకి లీగల్ ఎయిడ్ గ్రాంటు చేయడం జరిగింది. 5728 అప్లికేషన్సుని వారి అభిప్రాయాన్ని తెల్పి డిస్పోజు చేయడం జరిగింది. 1981-82 134 కేసులు మాత్రమే వచ్చాయి 82-83లో 467కి ఇవ్వడం జరిగింది. 83-83లో 601 కేసులకు 1984-85లో 9457 కేసులకు, 1985-86లో 2,299 కేసులకు లీగల్ ఎయిడ్ గ్రాంటు ఇవ్వడం జరిగింది.

శ్రీ ఆలపాటి ధర్మారావు (దుగ్గిరాల) :—లీగల్ ఎయిడ్ కమిటీ ద్వారా ఎలాట్ చేస్తున్న మొత్తం చాల కొద్దిగా ఉంది. ఆ కొద్ది మొత్తం కూడా ఖర్చు కావడంలేదు. దానికి కారణం ఈ పనిలో చొరవ ఉన్నవారిని కమిటీ మెంబర్సుగా వేయకపోవడమేనని నా అభిప్రాయము. లోకల్ బార్ ఎసోసియేషన్ ప్రెసిడెంటుని కనుక దీంట్లో మెంబరుగా వేస్తే అది కాస్త ఎఫెక్టివ్‌గా జరగడానికి వీలుంటుంది. అది ఏమైనా కన్సిడర్ చేస్తారా? ఆ కమిటీలు వేయడానికి ఏమైనా గైడు లైన్సు ఉన్నాయా?

శ్రీ హెచ్. వి నర్సేగౌడ్ :— గైడ్‌లైన్సు ఉన్నాయి. స్టేటు లీగల్ ఎయిడ్‌లో ఏ విధంగా గైడ్‌లైన్సు ఉన్నాయో అదే విధంగా డిస్ట్రిక్టు, తాలూకా కమిటీలకు కూడా గైడ్‌లైన్సు ఉన్నాయి. ఆ గైడ్‌లైన్సు మేరకు మేము కమిటీని నిర్మాణం చేయడం జరుగుతుంది. ఇంతవరకు ఒక్కొక్క జిల్లాలో ఒక్క తాలూకా మాత్రమే ఎంపిక చేయడం జరిగింది. ఈ సంవత్సరం ఇంకొక తాలూకాకు కూడా విస్తరించాలని నిర్ణయించడం జరిగింది. అందువల్లనే 10 లక్షలు అదనంగా ఇవ్వడం కూడా జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్) :— గత అనుభవాన్ని బట్టి చూస్తే న్యాయ సహాకారం సరిగా జరగడంలేదని తెలుస్తూ ఉంది. గత సంవత్సరంలో కేటాయించిన డబ్బు ఖర్చు కాకుండా ప్రభుత్వానికి తిరిగి వాపస్ వచ్చింది. గత సంవత్సరం కేటాయించింది ఎంత? ఖర్చు కాకుండా మిగిలిపోయింది ఎంత? ఈ సంవత్సరం కేటాయించిన పది లక్షలలో ఎంత ఖర్చు అయింది?

శ్రీ హెచ్. వి. నర్సేగౌడ్ :— అది లాప్సు కాదు. రిలీజు అయిన తరువాత హైకోర్టులోనే ఉంటుంది. దానిని క్యారీ ఫార్వర్డు చేస్తాము, కాని గవర్న

మెంటుకి ఇచ్చేది లేదు. న్యాయ సహాయం సరిగా జరగలేదు అన్నారు. అది సత్యదూరము. న్యాయ సహాయం చేసినదానిలో మొత్తం భారత దేశంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము రెండవ స్థానంలో ఉందని గర్వంగా చెబుతున్నాను.

శ్రీ ఎస్. పి. ఎల్. నరసింహా రావు (ఖాన్సవాడ) :— తాలూకాకు ఒక కమిటీ అంటున్నారు. ఇప్పుడు మండలానికి ఒక కమిటీ పెట్టే ప్రతిపాదన ఏమైనా మీ దగ్గర ఉన్నదా?

శ్రీ హెచ్. బి. నర్సేగౌడ్ :— అది ప్రత్యేక ప్రశ్న.

9-30 a. m. శ్రీ పి. రామచంద్రరెడ్డి(సంగారెడ్డి):—సుప్రీమ్ కోర్టు కేసుల విషయంలో కూడా న్యాయ సహాయం చేయడానికి ఏదైనా ప్రతిపాదన ఉందా ? రెండవది హైకోర్టు జడ్జీలు, డిస్ట్రిక్టు కోర్టు జడ్జీలు కొందరు యీ న్యాయ సహాయ పథకాన్ని ఎంకరేజ్ చేస్తున్నారు.. కొందరు డిస్‌కరేజ్ చేస్తున్నారు. కొన్ని జిల్లాలలో నెలకు యిన్ని కేసులకు యీ లీగల్ ఎయిడ్ కొరకు సహాయం అందించాలని పెట్టుకొన్నారు. ఈ పథకం కొన్ని జిల్లాలలో బాగా అమలు జరుగుతున్నది. కొన్ని జిల్లాలో బాగా అమలు జరడం లేదు. ఆయా జిల్లాల జడ్జీల ఇంటరెస్ట్ బట్టి యీ పథకం నడుస్తున్నది. కాబట్టి ప్రభుత్వం జిల్లాకు యిన్ని కేసులు టేకప్ చేయాలనే నిభందన పెడతారా తరువాత కొందరు జడ్జీలు సక్రమంగా అమలు చేస్తున్నారు. కొందరు సక్రమంగా అమలు చేయడంలేదు, కాబట్టి అన్ని జిల్లాలలో యీ పథకం సక్రమంగా అమలు జరిగేట్లు చూస్తారా?

శ్రీ హెచ్. బి నర్సే గౌడ్: —కొన్ని జిల్లాలలో తక్కువ కెసులు చేసినట్లు కొన్ని జిల్లాలలో ఎక్కువ కేసులకు యీ లీగల్ ఎయిడ్ అందించినట్లు నాకు సమాచారం ఉంది. కొందరు జడ్జీలు ఈ పథకం విషయంలో సక్రమంగా నెరవేర్చడంలేదనేది కూడా ఉంది. ఈ విషయాలన్ని కూడా నేను పరిశీలించి సక్రమంగా జరిగేట్లు చూస్తాను. దీనిమీద బుక్‌లెట్స్, బ్రోచర్స్ వేయించి ప్రచారం కూడా చేయించడం జరుగుతుంది. దీనిని ప్రగతి పథకం క్రింద తీసుకొని ఎవరు అయినా సరే లీగల్ ఎయిడ్ కొరకు అప్లయిచేస్తే వారికి యీ సహాయం అందేట్లు చూస్తాము. తరువాత సుప్రీమ్ కోర్టుకు సంబంధించిన కేసుల విషయంలో కూడా ఎవరైనా లీగల్ ఎయిడ్ కొరకు అప్లయిచేస్తే ఆ అప్లికేషన్స్ కూడా పరిశీలించడం జరుగుతుంది.

## Thermal Power Station at Kothagudem

28—

*2843-Q.– Sri V. Kesanna (Gorantla):—Will the Minister for Power be pleased to state :

(a) the generating capacity of the Thermal Power Station at Kothagudem ; and

(b) the problems being faced in renovating the power station?

విద్యుచ్ఛక్తి శాఖామంత్రి (శ్రీ ఎం. నరసింహులు) :—

(ఎ) కొత్తగూడెం థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రం ఉత్పత్తి శక్తి 680 మెగావాట్లు.

(బి) ఆ విద్యుచ్ఛక్తి కేంద్రాన్ని పునరుద్ధరించటంలో ఎట్టి సమస్యలు ఎదురుకావటం లేదు.

శ్రీ వి. కేశవ్ :—అధ్యక్షా, గత సంవత్సరం యీ కొత్తగూడెం థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రంలో ఉత్పత్తి కావలసిన విద్యుచ్ఛక్తి అక్కడ ఉన్న 8 యూనిట్ల ద్వారా ఉత్పత్తి అయినదా? ఈ సంవత్సరము ఎంత విద్యుచ్ఛక్తి అక్కడ ఉత్పత్తి అయింది.

శ్రీ ఎం. నరసింహులు:—రామగుండం విద్యుచ్ఛక్తి కేంద్రంలో యీ సంవత్సరం ఉత్పత్తి అయిన విద్యుచ్ఛక్తి 570 మెగావాట్లు.

## REBATE TO HANDLOOM SOCIETIES

29—

*4362-Q.- Sarvasri N. Raghava Reddy, A. Lakshminarayana (Miriyalaguda), J. Venkaiah (Allur) and P. Ramaiah (Nidumolu) :— Will the Minister for Textiles be pleased to state:

(a) the rebate paid by the State and Central Government to the Primary Handloom Weaving Societies during 1985 and 1986 ; and

(b) the steps taken by the Government to ensure that the rebate is reached directly to Primary Handloom Weaving Co-operative Societies actually working and not to bogus Societies or defunct societies?

చేనేత, జౌళి, పరిశ్రమల శాఖామంత్రి (శ్రీ ఎం. కాశిరెడ్డి) :—

(ఎ) 1985-86 సంవత్సరంలో రూ. 685.82 లక్షల మేరకు రిబేటు క్లెయిములను పరిష్కరించడమైంది. ఇందులో రూ. 399.56 లక్షలను రాష్ట్ర బడ్జెటునుండి భరించడమయింది. మిగిలిన 285 76 లక్షలను కేంద్ర ప్రభుత్వం భరించింది.

1985-86లో చెల్లించిన రూ. 685.82 లక్షల మొత్తం రిబేటుకు గాను, ప్రాథమిక నేత సహకార సంఘాలకు రూ. 392 26 లక్షలు చెల్లించడమయింది.

(బి) ప్రభుత్వం ఈ చర్యలు తీసుకున్నది:—

(i) గత మూడు సంవత్సరాలలో వార్షిక అమ్మకాల టర్నోవరు రూ. 3.00 లక్షలకు మించిన ప్రాథమిక నేత సహకార సంఘాలు మాత్రమే రిబేటుకు అర్హమవుతాయి.

(ii) సంఘాలు, సభ్యుల వేతనాలు నుండి 6 శాతం మేరకు పొదుపు పై కాన్ని వసూలు చేయాల్సివుంటుంది.

(iii) సంఘాలు, 5 శాతం చొప్పున పై ఖర్చులను, ఉత్పత్తి వ్యయం మీద 15 శాతం లాభం మార్జిను పై కొన్ని కలపాల్సి వుంటుంది.

(iv) సంఘాలు, తమకు అవసరమైన దారాన్ని ఆప్కో నుండి గాని, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకం పన్ను చట్టం క్రింద రిజిష్టరయిన, నిజమైన దారం వ్యాపారుల నుండి గాని తీసుకోవాల్సి వుంటుంది.

(v) సంఘాలు, రిబేటు గడువు ఆరంభం కావడానికి ముందు, ఆ గడువు ముగిసినప్పుడు స్టాకు వివరాలు తెలియజేయాల్సి వుంటుంది. అంతే కాకుండా రోజువారీ రిబేటు అమ్మకాల వివరాలను కూడా పోస్టు కార్డు ద్వారా తెలియజేయవల్సి వుంటుంది.

(vi) సంఘాలు, అమ్మకం రాబడులను జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో జమ కట్టాలి. వేతనాలు మొదలైనవి చెల్లించవచ్చు. ఇతర ఖర్చులు పెట్టరాదు.

(vii) ఉత్పత్తి, అమ్మకాల యధార్థతను తనిఖీ చేసే నిమిత్తం రిబేటు క్లెయిములను క్షుణ్ణంగా పరిశీలించాలి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—ఈ ప్రాథమిక చేనేత సహకార సంఘాలలో కేవలం నూలు కొన్నట్లు చూపించి రిబేటు తినివేస్తున్నారు. నిజంగా ఎవరు అయితే నేత పని చేస్తున్నారో వారికి యీ రిబేటు అందడం లేదు. కుండలు ఉన్నట్లు, కక్కలు తిన్నట్లుగా చూపిస్తూ యీ రిబేటు వృధా చేస్తున్నారు. కాబట్టి యీ ప్రాథమిక సంఘాల ద్వారానే కాకుండా నేరుగా చేనేత పనివారు ఎవరు అయితే స్వయంగా పని చేసుకుంటున్నారో వారికి ఈ యీ రిబేటు యిచ్చే ఏర్పాటు చేయిస్తారా? ఎందుకంటే రాష్ట్రంలో బోగస్ సొసైటీలు చాలా ఉన్నాయి.

శ్రీ ఎం. కాశిరెడ్డి:—ఏ సొసైటీ అయినా బోగస్‌గా వ్యవహరిస్తున్నట్లు లిఖితపూర్వకంగా గౌరవ సభ్యులు తెలియజేస్తే దాని మీద నేను పరిశీలన చేయిస్తాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—ఈ రాష్ట్రంలో 100 కు 90 బోగస్ ప్రాథమిక చేనేత పనివారి సంఘాలు ఉన్నాయి. మంచిగా పనిచేస్తున్న వాటిని లెక్కించి చెప్పగలం గాని బోగస్‌గా ఉన్నవి చాల ఉన్నాయి కాబట్టి లెక్కించి చెప్పడం కష్టం. నిజంగా యీ సొసైటీలు ఎంత నూలును కొని చేనేత పని వారి చేత పనిచేయిస్తున్నది, ఎంత రిబేటు వారు పొందింది వివరాలు పరిశీలన చేయిస్తే యీ బోగస్ సంఘాలు ఎన్నో తెలుస్తాయి. ఆ విషయంలో మంత్రిగారు పరిశీలన చేయిస్తారా?

శ్రీ ఎం. కాశిరెడ్డి:—గౌరవ సభ్యులు లిఖితపూర్వకంగా ఏ సొసైటీలు బోగస్‌గా ఉన్నవో వ్రాసి పంపిస్తే ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ చేనేత పనివారి సంక్షేమం కోసమే ప్రభుత్వం సకల చర్యలు తీసుకుంటున్నది. గౌరవ సభ్యులు చేసిన సూచనలను దృష్టిలో పెట్టుకుంటాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— కరీంనగర్ లోని బోగస్ ప్రాథమిక చేనేత సహకార సంఘాల విషయంలో లిఖిత పూర్వకంగానే వ్రాసి పంపాను.

మిస్టర్ స్పీకర్ :—మంచి సూచనలు యిక్కడ సభ్యులు సూచించినవి ప్రభుత్వం దృష్టిలో తీసుకొని పరిశీలన చేయించడం జరుగుతుంది.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:—మేము లిఖిత పూర్వకంగానే కరీంనగర్ జిల్లా చేనేత సహకార సంఘాలలో బోగస్‌గా ఉన్నవి యివ్వడం జరిగింది. అయినా యిప్పటి వరకూ ఆ సొసైటీలు కార్యకలాపాలు సాగిస్తున్నాయి. మొత్తం యీ కోఆపరేటివ్ డిపార్టుమెంటుకు సంబంధించిన చేనేత పరిశ్రమకు సంబంధించిన డైరెక్టర్ల లెవెల్ నుంచి క్రింది స్థాయి వరకూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములు యిచ్చిన సబ్సిడీలను సహాయాన్ని సర్వనాశనం చేస్తున్నారు. ఇప్పుడు మంత్రిగారు కొత్తగా ఆ శాఖకు వచ్చారు కాబట్టి ధైర్యంతో, సాహసంతో యీ చేనేత పనివారి సంఘాలను సక్రమంగా పనిచేసే విధంగా చేయండి.

శ్రీ ఎం. కాశిరెడ్డి:—తప్పకుండా యీ ప్రాథమిక చేనేత పనివారి సంఘాల విషయంలో బోగస్‌గా రన్ అవుతున్నవాటి విషయంలో పరిశీలన చేయిస్తాను.

## DISTRIBUTION OF ESSENTIAL COMMODITIES IN EAST GODAVARI DISTRICT

30—

*2394 Q – Sarvasri G. Butchaiah Chowdary, M. Gopalakrishna, T.S.L. Naiker (Sampara), Ch. Ramachandra Rao and N. Moola Reddy (Anaparthy) :–Will the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that the Fair price shop dealers in East Godavari District are not distributing the commodities properly; and selling them in Black-market;

(b) whether it is also a fact that the officials of vigilence cell and the Revenue department are not inspecting the fair price shops properly giving scope for corrupt practices; and

(c) if so, the action proposed to be taken for the proper distribution of essential commodities ?

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్.టి.రామారావు) :— (ఎ) లేదండి.

(బి) లేదండి.

(సి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:—అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లాలో చౌక ధరల దుకాణాల డీలర్లు రెవెన్యూ మండల్ అధికారులు లాలూచీపడి బోగస్ కార్డులు యిష్యూ చేయడం జరుగుతోంది, మండల్ అధికారులు, తాలూకాలలో

స్టాటిస్టికల్ అసిస్టెంట్లుగా ఉన్నవారు కూడా ఏ మాత్రం బాధ్యత తీసుకోకుండా చౌక దుకాణాల యజమానులతో కలిసి లంచాలు తీసుకొని బోగస్ కార్డులు యిచ్చినందువల్ల అమాయక పేద ప్రజలకు చాలా అన్యాయం జరుగుతోంది. ఈ స్టాటిస్టికల్ ఆఫీసర్ను చాలా కాలంగా ఒకే జిల్లాలో ఉండడం వల్ల యీ విధంగా జరుగుతున్నది కాబట్టి వారి మీద ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందా ? అంతే కాకుండా ఎక్కువ జీతాలు పొందే ఉద్యోగస్తులను కూడా యీ ఆకు పచ్చ కార్డులు యివ్వడం జరుగుతున్నది. ఆటువంటి అవకతవకలు తొలగించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

శ్రీ ఎన్.టి. రామారావు:—ఇపుడు యీ స్టాటిస్టికల్ అసిస్టెంట్స్‌కు జిల్లాలలో కార్డులు యిచ్చే అధికారాలు లేవు. మండల్ రెవెన్యూ ఆఫీసర్లు యీ కార్డులు యిష్యూ చేస్తారు. అయినా యీ కార్డుల విషయంలో ఫుడ్ కమిటీలు ఏర్పాటు చేశాము. ఈ విషయంలో ఎక్కడైనా అన్యాయం జరిగితే దానిని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే తగిన చర్య తీసుకుంటాము. జిల్లాలలో సక్రమంగా యీ ఫుడ్ గ్రైన్స్ పంపిణీ జరుగుతున్నదనేది మా ముందు ఉన్న రిపోర్టు?

9-40 a. m శ్రీ ఎ. నరేంద్ర:—ముఖ్య మంత్రి గారి ప్రశ్న ఇంపార్టెంట్ అయినది. అసలు సప్లిమెంటరీస్ లేకుండా లాస్టులో వచ్చింది. ఎట్లా అండీ?

మిస్టర్ స్పీకర్:—రొటేషన్ పద్ధతి ఉంటుంది. దట్ ఈజ్ ఎరేంజ్‌డ్ ఇన్ ది సెక్రెటేరియట్ లెజిస్లేచర్. అన్ని డిపార్టుమెంట్స్ ఈక్వల్. ఒకటి చిన్న, పెద్దా అని కాదు. మీరు ఎడ్వయిజ్ చేయండి? బిఎసిలో పెట్టండి దాని ప్రకారం నడుస్తాము.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

### Identification of Diseased Coconut Palms In East Godavari District

30–A.

S.N.Q. No. 5934-G.-Sri Kudupudi Prabhakara Rao:—Will the Minister for Agriculture be pleased to state:

(a) whether it is a fact that Horticulture Department of East Godavari District has taken up identification of diseased Coconut Palms in Amalapuram Revenue Division;

(b) the area covered so far in the said operation and the area yet to be covered and the time by which it is likely to be completed,

(c) the nature of financial assistance and man power contemplated for the said scheme ;

(d) the action taken to control the diseased palms?

వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి) :—

(ఎ) అవునండి.

(బి) సర్వేలో ఇంతవరకు 50 గ్రామాలలోని 9.80 లక్షల చెట్లను పరిశీలించడం జరిగింది. వీటిలో 12662 చెట్లకు తెగులు సోకింది. ఇంకా 168 గ్రామాలలో చెట్లను సర్వే చేయవలసి ఉంది. ఆ 168 గ్రామాలలో సర్వే 1987 మార్చి అంతానికి పూర్తి అవుతుందని ఆశిస్తున్నాం.

(సి) ఈ సర్వేను చేపట్టడానికి తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు రూ. 0.50 లక్షల సహాయాన్ని అందజేశారు. 168 గ్రామాలలో చెట్లను సర్వే చెయ్యడానికి ఇంకా రూ. 2-00 లక్షలు అవసరమవుతుంది. ఈ మొత్తంలో కొబ్బరి చెట్ల అభివృద్ధి మండలి రూ. 0.50 లక్షలు మిగిలిన మొత్తం అంటే రూ. 1.50 లక్షలను రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తుంది. గ్రామాలలోని యువత సహకారంతో తోటల పెంపకం శాఖ సిబ్బంది, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ సిబ్బంది ఈ సర్వే పని చేస్తున్నారు.

(డి) ఇంతవరకు ఈ తెగులు సోకడానికి వాస్తవ కారణాలను గుర్తించలేదు, కనుక తెగులు సోకిన చెట్లను తొలగించి వాటి స్థానే కొత్త మొక్కలను గరిష్ఠ సంఖ్యలో నాటి, నిర్వహించడానికి వీలుగా రైతులకు సలహా ఇస్తున్నారు. 1986-87 కాలంలో తెగులు సోకిన 12560 చెట్లను తొలగించి వాటి స్థానే కొత్త వాటిని నాటే కార్యక్రమాన్ని చేపట్టి ఈ వర్షాకాలం అంతానికి పూర్తి చేయడం అవుతుంది. ఇందుకుగాను ఒక్కొక్క చెట్టుకు రూ. 100/- ఖర్చు అవుతుంది.

సహాయ విధానం :—

తెగులు సోకిన చెట్లను తొలగించడానికి అవసరమయ్యే మొత్తం రూ. 12.56 లక్షలు.

| | |
|---|---|
| రాష్ట్ర ప్రభుత్వ వాటా 25 శాతం | రూ. 3.14 లక్షలు |
| కొబ్బరి చెట్ల అభివృద్ధి మండలి వాటా 50 శాతం | రూ. 6.28 లక్షలు |
| రైతుల వాటా 25 శాతం | రూ. 3.14 లక్షలు |

23-7-86 తేదీన హైదరాబాదులో కొబ్బరి చెట్ల అభివృద్ధి మండలి తదుపరి సమావేశం జరుగుతుంది. అందులో వారి వాటా మొత్తం అంటే 50 శాతం మొత్తం సమకూర్చే విషయాన్ని వారితో సంప్రదించడమవుతుంది.

మిగిలిన 168 గ్రామాలలో వెంటనే సర్వేని చేపట్టి అదే కాలంలో తెగులు సోకిన చెట్లను తొలగించి వాటి స్థానే కొత్త వాటిని నాటే కార్యక్రమాన్ని చేపట్టి వచ్చే వర్షాకాలం అంతానికి పని పూర్తి చేయగలమని ఆశిస్తున్నాం.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :— మంత్రిగారు సవివరమైన సమాధానం చెప్పినందుకు సంతోషము. కాని ఈ మిగిలినటువంటి "డిసీజ్ ఫారమ్స్" అన్నీ కూడా ఐడెంటిఫై చేసేటటువంటి కార్యక్రమం గత మూడు సంవత్సరాల నుంచి ప్రారంభించినా కూడా డిపార్టుమెంటు అలక్ష్యం వల్ల ఇంత వరకు జరుగలేదు.

మిగిలినచోట్ల డిసీజ్ పాటుతున్నది. తమరు ఏది అయితే డెడ్‌లైన్ పెట్టి, 1987 మార్చి లోపల డిసీజ్ ఫారమ్స్ అన్ని ఐడెంటిఫై చేయాలి అన్నారో ఆ కార్యక్రమం తప్పనిసరిగా జరిగేటట్లుగా డిపార్టుమెంటు చర్యలు తీసుకోవాలి. ఎక్కడెక్కడ నుంచో, ఎగ్రికల్చర్ యూనివర్శిటీ నుంచి, అదర్ డిస్ట్రిక్ట్సు నుంచి మీ ఆఫీసర్స్‌ను మోబిలైజ్ చేసే బదులు లోకల్‌గా కాలేజీల్లో ఉండే ఎన్. ఎస్. ఎస్, ఎన్. సి. సి. బాయిస్‌ను ఇన్‌వాల్వు చేసి వన్‌డే ట్రియినింగు యిచ్చి, ఆ ట్రియినింగు కూడా ఒక రోజు మాత్రమే సరిపోతుంది. కాబట్టి, ఎన్, ఎస్. ఎస్, ఎన్. సి. సి. బాయిస్‌ను ఎక్కువ మందిని ఉపయోగించి ఈ స్కీమ్‌ను వెంటనే టేకప్ చేసి ప్రయత్నం చేయాలి ఫైనాన్సియల్ గా మీరు రెండు లక్షలు టార్గెట్ పెట్టారు. రెండు లక్షలు కాకుండా, ఎంత డబ్బు అయినప్పటికీ కూడా డిపార్టుమెంటు యుటిలైజ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :—ఆ ప్రయత్నమే చేస్తున్నాము. లోకల్ వాలంటీర్స్‌కు ట్రయినింగు యిచ్చి వారి సహకారం తీసుకుని మార్చి అంతానికి చేయడం జరుగుతుంది. 40లక్షల చెట్లు ఉన్నాయని అంచనా వేయబడింది. ఇక్కడ కూడా 10, 15 వేల చెట్లు దెబ్బ తగిలిన చెట్లు ఉంటాయని కూడా అంచనా వేస్తున్నారు. అందువల్ల వాలంటీర్స్‌ను కూడా 12 వేల మాన్‌డేస్ కావాలని లెక్క వేశారు. దానికి కూడా రు. 15 లెక్క వేసి ఇది మొత్తం చేయాలని అంచనా వేశారు. రెండు లక్షల రూపాయలు కూడా సమకూర్చడం జరిగింది. కావలసిన ఆర్థిక వనరులు కూడా దీనికి సమకూర్చి ఈ కార్యక్రమాలు పూర్తి చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:-అధ్యక్షా, ఇదివరకు కోకనట్ రీసెర్చి స్టేషన్ కేవలం వెస్టు కోస్టులో ఉంది తప్ప, ఈస్టు కోస్టు, వెస్టు కోస్టు, టొపోగ్రఫీలో డిఫరెన్సె చాలా ఉంది కాబట్టి ఈస్టు కోస్టులో ఉండే మన అంబాజీపేటలో కోకనట్ రీసెర్చి ఉంది దాన్ని బాగా ఉపయోగించుకోవచ్చును. 40 ఎకరాల భూమి ఉంది. ఇది ఎగ్రికల్చర్ యూనివర్సిటీ మేనేజ్‌మెంటులో ఉంది కాబట్టి దీన్ని అప్‌గ్రేడ్ చేసి ఈస్టు కోస్టులో ఒక కోకనట్ రీసెర్చి స్టేషన్ పెట్టి కోకనట్‌ను వ్యాప్తి చేయడానికి స్టేట్ గవర్నమెంటు ప్రయత్నం చేస్తుందా?

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :—ఈ విషయం పరిశీలిస్తాము.

శ్రీ ఐ. ఎస్ రాజు :—అధ్యక్షా, గైనోడామ్ తెగులు ఇప్పటికే సుమారు మొత్తం ప్రాంతాలలో లక్ష ఎకరాలలో ఉంది. సుమారు 60 లక్షల చెట్లు తూర్పు గోదావరి జిల్లాలో ఉన్నాయి తూర్పు గోదావరి జిల్లా నుంచి వెస్టు కోస్టుకు కూడా పాకింది ఇంతవరకు ఖర్చు పెట్టింది కేవలం సుమారు 50 వేలు మాత్రమే. మొత్తం ఐడెంటిఫై చేయడానికి నాలుగు అయిదు సంవత్సరాలు పడుతుంది. అందుచేత డబ్బును పెంచుతామన్నారు మంత్రిగారు. కాని అది ఏమాత్రం సరిపోదు. సుమారు 60 లక్షలు ఐడెంటిఫై చేయాలంటే స్టాఫ్ చాలా ఎక్కువగా కావాలి. సెలవులు-వేసవి కాలంలో అక్కడ ఉండే స్టూడెంట్స్‌ను ఏక్టివైజ్ చేసి కొంత ట్రయినింగ్ యిచ్చి వారికి కొంత యిస్తే

అరికట్టడానికి అవకాశం ఉంటుంది. దీన్ని ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. కొన్ని వందల ఎకరాలలో రైతులు పూర్తిగా నష్టపోయారు. వారిని ఆదుకోన డానికి ఏమైనా ఆర్థికంగా సహాయం చేస్తారా అని అడుగుతున్నాను? ఇంతవరకూ, వీటికి సరైన వ్యాధి నిరోధక తెగులు మందు కనిపెట్టలేదు. రిసెర్చి కూడా ఇమ్మీడియేట్ గా చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా వారిని కోరు తున్నాను.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :—ఇప్పుడే మనవి చేశాను. రు. 50 వేలతో కొంత కార్యక్రమం చేపట్టడం జరిగింది. వనరులు సమకూర్చి మార్చి లోపల ఐడెంటిఫై కంప్లీట్ చేస్తామని ఈ మధ్యకాలంలో ఐడెంటిఫై చేసిన చెట్లను నాటిస్తామని, కొత్త చెట్లు వచ్చే వర్షాకాలంలో పూర్తిగా నాటిస్తామని, దానికి కావలసిన వనరులు కూడా సమకూర్చాము. సుమారు ఈ కార్యక్రమానికి రు. 25 లక్షలు కావాలి. మన రాష్ట్రంలో ఉన్న ప్రాంతంలో కొబ్బరి ప్రాంతం 1/4 అని లెక్క వేసి ఆ కార్యక్రమాన్ని చేశాము. కాబట్టి ఇబ్బంది లేదు. వచ్చే వర్షాకాలానికి ఈ కార్యక్రమం పూర్తి చేస్తామని మనవి చేస్తున్నాను. నిధుల కొరత ఏమీ లేదు. కార్యక్రమం పూర్తి చేస్తాము.

## Publication Of Text-Books In Private Press

30–B.

S.N.Q. No. 5934-I:-Sarvasri M. Omkar, N.Indrasena Reddy (Malakpet), V. Rambhupal Chowdary :–Will the Minister for Education be pleased to state:

(a) whether it is a fact that a larger number of Text Books are being Published in Private Presses ;

(b) whether it is a fact that if that amount is used in Public secotor more Government Presses can be established and the Government can be benefitted ;

(c) if so, the steps taken in this regard?

విద్యాశాఖ మంత్రి (శ్రీ బి. ముద్దుకృష్ణమనాయుడు):— (ఎ) పాఠ్య పుస్తకాలకు గిరాకీ పెరిగినందువల్ల, పాఠ్య పుస్తకాలలో కొన్నింటిని 1982—88 నుండి 1985-86 సంవత్సరాలలో ప్రైవేటు ప్రెస్సులకు అప్పచెప్పడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ పాఠ్యపుస్తకాల ప్రెస్సులో అదనపు యంత్రాలను ఏర్పాటు చేయడ మైంది. ఈ సంవత్సరంలో అన్ని పాఠ్యపుస్తకాలను ఆంధ్రప్రదేశ్ పాఠ్యపుస్తకాల ప్రెస్సులోనే ముద్రించడం జరిగింది.

(బి) లేదండి.

(సి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, మీరు గవర్నమెంట్ ప్రెస్‌లో అవకాశం లేక ప్రైవేట్ ప్రెస్‌లో వేయించడానికి కొన్నిటికి ఆర్డర్స్ ఇస్తున్నామని అన్నారు. వాటి మీద మీరు ఖర్చు చేస్తున్న డబ్బు ఎంత? దయచేసి వివరాలు చెప్పండి?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :— అధ్యక్షా, ఆ పుస్తకాలు గవర్న మెంటు ప్రెస్‌లో ప్రింటు చేస్తే ఒక కోటి 18 లక్షలు ఖర్చు అవుతుంది. అదే ప్రైవేట్ ప్రెస్‌కు ఇస్తే 71 లక్షలు అవుతుంది.

శ్రీ ఎం. ఓంకార్ :— ఇది ఎట్లా ఉందంటే, ఇంట్లో ఎలుకలు ఉన్నాయి కాబట్టి ఇంటికి నిప్పు పెట్టండన్నట్లుగా ఉంది. ప్రైవేట్ ప్రెస్‌లో 71 లక్షలు రూపాయలకు వస్తున్నాయి కాబట్టి మన గవర్నమెంటు ప్రెస్ దండగ అందుకే మనం ప్రైవేటు వారికి ఇస్తున్నామని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటున్నారు. అసలు ఒక కోటి 18 లక్షల రూపాయలు ఖర్చు కావలసిన అవసరం ఎందుకు వచ్చింది? ఎక్కడ జరుగుతుంది ఈ దుబారా? ఓవర్ హెడ్ ఛార్జెస్ పెరిగాయా? లేక వేరే రకంగా పిల్ఫరేషన్ ఉందా? ఈ విషయం ఆలోచించి కరెక్టు చేయకుండా, ప్రైవేటు ప్రెస్‌లకు ఈ రకంగా ఇస్తే, పబ్లిక్ సెక్టార్‌ను నిర్వీర్యపరచి, ప్రైవేట్ సెక్టార్‌ను ప్రోత్సహించినట్లు కాదా? ఇది గవర్నమెంటు పాలసీకి వ్యతిరేకం కాదా? దీన్ని ఇప్పటికైనా మీరు సవరించడానికి చర్యలు తీసుకుని గవర్నమెంటు ప్రెస్‌లో ఇది జరిగేటట్లు చేస్తారా?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :—అధ్యక్షా, నేను చెప్పాను. ప్రైవేటు ప్రెస్‌లకు ఇవ్వలేదని చెప్పాను. ఈ ఏడు ఒక్క పుస్తకం కూడా ప్రైవేట్ వారికి ఇవ్వలేదు. మన ప్రింటింగు ప్రెస్ కెపాసిటీ పెరిగింది. ఇంతకు ముందు ప్రింటింగు ప్రెస్ కెపాసిటీ ఒక కోటి ఉంటే, ఇప్పుడు రెండు కోట్లు అయింది. వచ్చే సంవత్సరానికి ఇంకా పెరుగుతుంది. రెండున్నరకోట్లు ఫుల్ కెపాసిటీ ప్రింటు చేసుకోవడానికి వీలుంటుంది. ప్రైవేటు ప్రెస్ వారికి ఇవ్వవలసిన అవసరం లేదు.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి :—అధ్యక్షా, దీనిని బట్టి యిప్పుడు ఈ ప్రైవేట్ ప్రెస్‌లో, గవర్నమెంట్ ప్రెస్‌కంటే తక్కువ ఖర్చు అవుతుందని మీరు చెప్పారు. కాబట్టి ఈ వ్యత్యాసాన్ని తగ్గించడానికి, అంటే ప్రైవేట్ ప్రెస్‌లో పోటీగా మన దగ్గర కూడా ధరను తగ్గించడానికి ఏ విధమైన చర్యలు తీసుకున్నారు ? ఒక్కడ పిల్ఫరేజస్ జరుగుతున్నాయి. పేపర్‌ను, పుస్తకాలను దొంగిలిస్తున్నారు. పనులు చేయకుండా జీతాలు తీసుకుంటున్నారు. మన దగ్గర కాస్ట్ పెరిగి, బయట ఎందుకు తగ్గుతున్నది ? మంత్రి గారిని దయచేసి వివరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు:- మన దగ్గర ఉద్యోగస్థులకు జీతభత్యాలు ఎక్కువ వుంటాయి. ప్రైవేట్ ప్రెస్‌లలో తక్కువ జీతభత్యాలకు ఎక్కువ కాలం పని చేయించుకుంటారు. దానితో వారికి గిట్టుబాటు అవుతుంది. ప్రభుత్వంలో వీలైనంతవరకు స్ట్రీమ్‌లైన్ చేస్తూ వుంటే క్రమేణా తక్కువ

వస్తూ వుంది. ప్రింటింగ్ కెపాసిటీ ఇప్పుడు పెరుగుతుంది కనుక ఆటోమేటిక్‌గా వచ్చే సంవత్సరం కొంతమటుకు తగ్గుతుంది.

(శ్రీ) యన్. ఇంద్రసేనారెడ్డి :—పిల్‌ఫరేజ్ కాకపోతే, 45 కాత జీవ భత్యాలు ఎక్కువ వుంటాయా అండి ? మొత్తం కాస్టు చూసినట్లయితే, ప్రైవేట్ ప్రెస్‌లో రూ. రూ. 78 వేలు ఖర్చు అవుతూవుంటే, ప్రభుత్వ ప్రెస్‌లో రూ. 1 కోటి 18 లక్షలు ఖర్చు అయిందన్నారు. ఇంత మార్జిన్ వ్యత్యాసం మరెక్కడయినా వుంటుందా ? వుండదు. ఇది కాగితాల్లో, సిరాలో, పేపర్స్‌లోనో, ఎక్కడనో తప్పు పిల్‌ఫరేజ్ వున్నాయి. దాన్ని అరికట్టడానికి ఏమి చేస్తున్నారు ? దయచేసి కొంచెం చెప్పండి.

(శ్రీ) జి. ముద్దుకృష్ణమనాయుడు :—అటువంటిది ఏదీ నా దృష్టికి రాలేదు. తప్పకుండా దాన్ని సమగ్రంగా విచారణ చేస్తాము.

(శ్రీ) వి. రామ్‌భూపాల్ చౌదరి :—స్పీకర్ సర్, ఈ ప్రశ్నలో 'డి' అంశానికి సంబంధించి విద్యాశాఖామంత్రి కన్‌సర్న్ కాదు. ఇంకా ఏ ఏ ప్రాంతాలలో అయినా గవర్నమెంట్ ప్రెస్‌ను పెట్టే ప్రతిపాదన వుందా ?

Mr. Speaker :—For working of economics certainly he comes into picture. Labour and Printing Minister comes in executing only. Ultimately on the economic side the Education Minister is concerned.

(శ్రీ) వి. రామ్‌భూపాల్ చౌదరి :—నా పాయింటు ఏమంటే ప్రభుత్వ ముద్రణాలయాలను వేరే ప్రాంతాలలో పెట్టే ప్రతిపాదన ఏదయినా వున్నదా అనే నా ప్రశ్నకు సంబంధించి కన్‌సర్న్ మినిష్టర్ వేరే అవుతారు.

Mr. Speaker :—Then again so many other questions arise.

Sri V. Rambhoopal Chaudhary :— Sir, let him note my question atleast.

Mr. Speaker :—He will not answer. Certainly, he will note every question.

(శ్రీ) వి. రామ్‌భూపాల్ చౌదరి :—ఇప్పుడు హైదరాబాద్‌లో 1, విజయవాడలో 1, కర్నూల్‌లో 1, ప్రభుత్వ ముద్రణాలయాలు ఉన్నాయి. కర్నూల్‌లో 1958లోనే గవర్నమెంట్ ప్రెస్ పెట్టినప్పటికీ ఈ నాటికి కూడా పర్మనెంట్ బిల్డింగ్ లేదు. 1983లో గవర్నమెంట్ ప్రెస్ విజయవాడలో పెట్టినప్పటికీ, బ్రహ్మాండమైన బిల్డింగ్ కట్టారు. ఎందువల్ల ఇంత డిస్క్రిమినేషన్ ఆ రెండు ప్రెస్‌ల మధ్య వచ్చింది ? Why this discrimination ? I want a straight answer from the Minister.

Mr. Speaker :—No. that question does not arise.

(శ్రీ) ఆర్. గోపీనాథన్ :—అధ్యక్షా, గవర్నమెంట్ ప్రెస్‌లో ఒక లక్ష పుస్తకాలను ప్రింట్ చేయడానికి రూ. 1 కోటి 18 లక్షలు కావాలా ? అదే

ప్రైవేట్ ప్రెస్‌లో అయితే రూ. 71 లక్షలు వుంటుందన్నారు. అంటే రూ. 47 లక్షలు తేడా వస్తుంది. దీన్ని అరికట్టడానికి ఏమి చర్య తీసుకున్నారు ?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :— నేను శాలరీస్ ఎక్కువగా వుంటాయని చెప్పాను అందువల్ల ప్రభుత్వ ప్రెస్‌లలో ఆటోమేటిక్‌గా ఎక్కువ అవుతుంది తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఈ ఏడాది ప్రింటింగ్ కెపాసిటీ పెరుగుతుంది కనుక, తరువాతి సంవత్సరం ఆటోమేటిక్‌గా తగ్గుతుంది.

శ్రీ బి. బాల్‌రెడ్డి:—అధ్యక్షా, హైదరాబాద్‌లో వున్నటువంటి ప్రభుత్వ ముద్రణాలయంలో విదేశాల నుండి తెచ్చిన ఆఫ్–సెట్ మెషీన్స్ వున్నాయి. అవి సక్రమంగా పని చేయడంలేదని అక్కడి కార్మికులకు పని చెప్పడంలేదు. బయట ఇవ్వవలసిన అవసరం ఏమిటి? గవర్నమెంట్ ప్రెస్‌లో లక్షల రూపాయల విలువ చేసే ఆఫ్‌సెట్ మెషీన్స్ వుంటే బయట ఎందుకు యిస్తారు ? దాన్ని ఉపయోగించి వుండి వుంటే బయటకంటే తక్కువే అవుతుందని నా అభిప్రాయం. దయచేసే మంత్రిగారు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :— అధ్యక్షా ఈ ఏడాది బయట ఎక్కడా యివ్వలేదని అన్నాను. 1985–86 లో ఎక్కడా యివ్వలేదు. ఇంపోర్టెడ్ మెషినరీ యిప్పుడు పని చేస్తున్నది. ఇంతకు ముందు కోటి కెపాసిటీతో చేస్తూవుంటే యిప్పుడు రెండు కోట్లు మన ప్రెస్‌లో చేస్తున్నాము. వచ్చే ఏడాది కెపాసిటీ యింకా పెరుగుతుంది.

శ్రీ యన్. రాఘవరెడ్డి : – అధ్యక్షా, జీతాలలో తేడావల్ల తేడా వస్తున్నదని చెబుతున్నారు. జీతాల తేడా కాకుండా మిగతా విషయాలను మంత్రిగారు పరిశీలించవలసిన అవసరం వుంది మీ దగ్గర మెషినరీ అధునాతనమైనది. అట్లాగే మిగతా విషయాలలో కూడా ఏమయినా లోపం జరుగుతున్నదా అనే విషయం పరిశీలింపచేయండి. జీతాలలో తేడా 40 శాతం వుండదండి. కొంత తేడా మాత్రమే వుంది. ప్రైవేట్ ప్రెస్‌లలో కూడా మినిమం వేజెస్‌కంటే ఎక్కువ యిచ్చే విధానాన్ని ప్రభుత్వమే అమలుచేస్తున్నది కనుక ఈ మొత్తమును కేవలం జీతాల తేడా క్రింద కొట్టివేయవద్దు. కేవలం జీతాల తేడా అని అంటే సమర్థించడం సమంజసం కాదు. తగ్గించడానికి ఏమయినా వీలు వున్నదేమో పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :— నేను 'పరిశీలిస్తాను' అని అప్పుడే చెప్పాను.

## BUSINESS OF THE HOUSE

శ్రీ ఎ. నరేంద్ర :— అధ్యక్షా, నిన్న నేను అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను మూవ్ చేశాను.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— 304 కంటే ముందుగా రామయ్యగారిని శాసనసభలో పాల్గొనే అవకాశం కలిగించవలసిందిగా కోరగా, మీరు నిన్న, వదలివేయండనీ, ఆలోచిస్తామనీ అన్నారు.

మిస్టర్ స్పీకర్ :— నేను కాన్‌స్టిట్యూషన్ ప్రొవిజన్స్ చూస్తే, పీనల్ అఫెన్స్‌లో ఎవరు వుంటే యిన్‌వాల్వ్ అవతారో, వాళ్లను అసెంబ్లీ ద్వారా పిలవ డానికి వీలు లేనట్లు తెలిసింది. I connot even protect him within the walls.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— ఇతడు నేరం చేసింది కాదు కదండీ. . .

మిస్టర్ స్పీకర్ :— కోర్టు డిసైడ్ చేయాలి.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— కోర్టు కాదు సర్. నిన్న నా వాదనను, హోం మినిస్టర్ గారి వాదనను మీరు విన్నారు. సభ్యుడు తన విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చడానికి వెళ్లాడు. గవర్నమెంట్ యొక్క చట్ట ప్రకారం మినహాయించ బడిన భూమిని పంచకుండా చట్ట వ్యతిరేకంగా దాన్ని లీజుకు యిస్తే, దానిని లీజుకు యివ్వడం తప్పు, యితరులకు దారాదత్తం చేయడం తప్పు అని చెప్పడానికి పోతే, అతని మీద నేరం మోపి కేస్ పెట్టడం, ప్రభుత్వం చేయడం సరికాదు. ప్రభుత్వం కేస్‌ను విత్‌డ్రా చేసుకోవాలని కోరడం జరిగింది. తమరు డైరెక్షన్ యివ్వాలె కానీ యితర నేరాలతో పోల్చితే ఎట్లా? అసలు ప్రభుత్వం నేరం చేసిందనేది స్పష్టం.

శ్రీ యం. ఓంకార్ :— అధ్యక్షా, నిన్న ఈ విషయంలో హోం మినిస్టర్ గారు సభకు హామీ యిచ్చారు. అది ఏమిటంటే, వాళ్లతో సంప్రదిస్తామనేదే కాకుండా ఈరోజు శాసన సభకు రామయ్యగారిని శాసన సభకు తీసుకువస్తాము అనే ధ్వని వచ్చే విధంగా ఆ హామీ వున్నది. అంతే కాకుండా ఈ కేస్‌ను ఉపసంహ రించుకోవడానికి రామయ్యగారిని ఇక్కడకు తీసుకురావడానికి మిగతా మినిస్టర్స్ ఆమోదిస్తారేమోనని నా నా తంటాలూ పడ్డారు. చాలా ప్రయత్నించారండీ. ఆ విషయంలో, దీనిని పొలిటికల్ ఉద్యమంగా తీసుకోవాలి. పొలిటికల్ ఉద్యమా లలో ఇలాంటి కేస్‌లు, చివరకు ట్రియల్ స్టేజ్‌లో వున్నప్పటికి ఉపసంహరించు కున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇది ఒక పొలిటికల్ మూవ్‌మెంట్. కాబట్టి ఈ కేసును ఉపసంహరించుకోవడం అనేది రాజకీయ విజ్ఞత అనిపించు కుంటుంది. ఇప్పటికయినా ముఖ్యమంత్రి గారితో సంప్రదించి హౌస్‌లో స్టేట్ మెంట్ యిప్పిస్తారా అని అడుగుతున్నాను.

Mr. Speaker :— I will not compel anybody to do it. మీకు ఈ అవకాశం యివ్వడమే చాలు. You have ventilated the views.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— ఒక కేస్‌ను పెట్టి, క్రిమినల్ ప్రొసీజర్ వుంది కనుక వారు అటు పోతారని మేము సభకు వస్తే.... మాకు ప్రొటెక్షన్ ఏమి వుంది?

మిస్టర్ స్పీకర్ :— ప్రభుత్వం యొక్క ప్రివిలేజెస్ యిందులో ఇన్‌వాల్వ్ అయి వుంటే immediately I will direct the Government to do it, release or whatever it may be. ప్రివిలేజెస్ అనేది వర్తించదు కనుక . . నో . . నో.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— మేము ప్రివిలేజ్ అనడం లేదు.

మిస్టర్ స్పీకర్ :— నిన్ననే నేను నా వ్యూస్‌ను క్లియర్‌గా ఎక్స్‌ప్రెస్ చేయడం జరిగింది. టెక్నికల్ అఫెన్స్ అని పోలీస్ స్టేషన్‌లో పెట్టడం, వారిని సమర్థించడం కరెక్టని చెప్పడం జరిగింది.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— అడ్వకేట్ దగ్గర సలహా తీసుకోండి.

Mr. Speaker:— Allright, I will seek the Advice of the Advocate.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, నిన్నటికీ, ఈ రోజుకూ ఇంత తేడా వస్తే ఎలా ?

శ్రీ పి. వెంకటపతి :— అధ్యక్షా, మొత్తం పరిస్థితిలో అంత తేడా రావలసిన ప్రమాదం అక్కడ ఏమీ లేదు నిన్న మంత్రిగారు 'మా వైఖరి ఇది కాదు' అని చెప్పారు. వారి వైఖరి అదే అని ఋజువు కావడానికి ఆస్కారం ఈ రోజు ఏర్పడింది. కాకపోతే—మామిడి చెట్టు కొట్టలేదు, చేను దున్నలేదు - అంటూ....

మిస్టర్ స్పీకర్ :— ఆ డిటెయిల్స్‌లోకి ఇప్పుడు వద్దు. అవన్నీ నిన్న జరిగాయి. I will not allow you to speak now.

శ్రీ పి. వెంకటపతి :— అధ్యక్షా, నిన్నటి సమస్య 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే వున్నది' అన్నట్లుగా వుంది. అందువల్లనే మేము లేవవలసి వచ్చింది. అంతకుమించి మరేమీ లేదు. ప్రభుత్వాన్ని ఈ కేస్‌ను విత్‌డ్రా చేసుకునేటట్లుగా తమ పలుకుబడిని వినియోగించమని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

10-00 a.m. శ్రీ ఎమ్. బాగారెడ్డి :— పోలీసులు కేసు పెట్టినప్పుడు క్రిమినల్ సెక్షన్స్ పెడతారు, అది తమకు తెలుసు. అది ఏమి ఉన్నా కూడా వారికి మనము చెప్పవలసిన అవసరం లేదు. క్రిమినల్ కేస్ కాకుండా పెట్టడం తమరికి తెలియని విషయం కాదు ఈ విషయములో శాసనసభ్యుని ఇన్‌వాల్వ్ చేయడం జరిగింది. రాజేశ్వరరావుగారు డిటెయిల్డ్‌గా చెప్పారు. మహాత్మాగాంధీ, నెహ్రూ గార్ల మీద కేసులు పెట్టడం జరిగింది. పెద్ద పెద్ద లీడర్స్‌పైన కూడా పెట్టారు. దీనిని క్రిమినల్ దృష్టితో ఆలోచించకుండా హోమ్ మినిష్టరుగారు ఆ దృష్టిలోకి పోకుండా ఒక శాసనసభ్యుడు ఇన్‌వాల్వ్ అయి ఉన్నాడన్నది చూడాలి. మనము లా చేసినాము, సీలింగ్ ఏర్పాటు చేసినాము. దాని ఇంప్లిమెంటేషన్ విషయములో దీనిని ఎట్లా సాల్వ్ చేయాలి, శాసనసభ్యుడు దీనిలో పాల్గొనడానికి అవకాశం ఎట్లా ఏర్పాటు చేయాలనే దృష్టితో చూసి దీనిని సాల్వ్ చేయాలి.

మిస్టర్ స్పీకర్ :— నేను నిన్న క్లియరుగా చెప్పడం జరిగింది. అది ఒక లాండ్ మూవ్‌మెంట్. పొలిటికల్ రైట్ ఉపయోగించకుండా ఆ పరిస్థితిలో the Sub-Inspector feels that he has committed the offence. టెక్నికాలిటీస్‌లోకి పోకుండా దీనిని రొటీన్‌గా తీసుకొని - 144 ఎంతో మంది వయిలేట్ చేస్తున్నారు. అందరి మీద పెట్టడం లేదు. అది కూడా చెప్పడం జరిగింది. Next day, they are released. It is left to the Government. I will not say anything.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— గౌరవనీయ స్పీకర్ గారు శాసనసభ్యుల అభిప్రాయాన్ని అర్థం చేసుకొని చాంబర్ లో మంత్రిగారికి ఇచ్చిన సలహానే నేను ఈ సభాముఖంగా మీరు చెప్పినట్లుగా మరొకసారి సవినయముగా మనవి చేస్తున్నాను. బాగారెడ్డిగారు చెప్పినట్లుగా దీనిని క్రిమినల్ దృష్టితో ఆలోచించ కుండా పొలిటికల్ దృష్టితో ఆలోచించి ఇది కేవలం ప్రజా సమస్యను ప్రభుత్వ దృష్టికి తేవడానికి కార్యకర్తలు తీసుకువచ్చే ఉద్యమం కాబట్టి అందులో ఇన్ టెన్షన్ ప్రభుత్వ ఆస్థిని గాని, ప్రైవేట్ ఆస్థిని గాని స్వాధీనం చేయడానికి, దురాక్రమణ చేయడానికి ఏ మాత్రమూ అవకాశం లేదు కాబట్టి ఇది కేవలం శాంతియుతంగా జరిగింది. ఈ శాంతియుత పోరాటాల సందర్భాలలో రాజకీయాల ప్రయోజనాలను మాత్రం మీరు అర్థం చేసుకోవాలి. చాలా సందర్భాలలో మీరు ఇలాంటి విషయాలలో వదిలిపెడుతున్నారు. కొన్ని సందర్భాలలో బహుశా మీ గురించి మాకు ఉన్న అనుభవాలను అర్థం చేసుకోడానికి రోజురోజుకు మాకు మీ మీద ఉన్న భ్రమలు తొలగిపోవడానికి చేస్తున్నారో కాని దయచేసి ఈ విషయములో హుందాగా ఉండేటందుకు, మా అభ్యర్థనకు ఫలితంగా రేపు ఉదయానికైనా ఈ సభలో ఆయనను కూర్చోబెట్టి మమ్మల్నందరిని ఆనందింపచేస్తారా ?

• శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాదు) :— శాసన సభ్యుడు ప్రభుత్వ దృష్టికి ఆకర్షించడానికే ఈ చర్య చేసారు. దానిని ఏదో కబ్జా చేసుకోవాలనే దురుద్దేశముతో కాకుండా మిగులు భూమిని పంపిణీ చేయాలి. భూసంస్కరణల విషయం ప్రభుత్వ దృష్టికి తేవాలి అని ప్రభుత్వ దృష్టిని ఆకర్షించడానికే చేశారు. అది కూడా శాంతియుతంగా. ఒక బాధ్యతగల శాసన సభ్యుడు చేస్తే దానికి పోలీసు వారు నిజముగా క్రిమినల్ దృష్టితోనే ఆలోచిస్తారు, క్రిమినల్ సెక్షన్స్ పెడతారు. కాబట్టి మీరు పోలీసు వారికి వెయిట్ ఇవ్వకుండా, వారు చేసిన చర్యను సపోర్టు చేయకుండా మంత్రిగారు ఉదారభావముతో చూడాలి. వారు రాజకీయాలలో చాలా కాలముగా ఉన్నారు. శాసన సభ్యులుగా ఉన్నారు. ఇప్పుడు మంత్రి అయినారు. కాబట్టి దీనిని హుందాగా తీసుకొని ఈ కేసును ఉపసంహరించుకొని శాసన సభ్యుడు సమావేశానికి వచ్చే అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :—అధ్యక్షా......

Mr. Speaker :—You have thrown enough of light on the subject.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :—మీరు ఎన్నో సార్లు ప్రత్యేకముగా చెప్పినప్పటికి కూడా హోమ్ మినిష్టర్ గారు దీనికి సమాధానం ఇవ్వలేదు. అందుకు నేను మళ్ళా లేవవలసి వచ్చింది. మీరు కూడా ఎన్నో సార్లు సలహాలు ఇచ్చినట్లుగా నాకు అనిపిస్తోంది.

మిస్టర్ స్పీకర్ :—ఎందుకంటే పిటిషన్ లో దురాలోచన లేదు, గవర్న మెంటును ఆకర్షించడానికే చేయడం జరిగింది.

శ్రీ పి. హెచ్. విద్యాసాగరరావు :—అంతేకాకుండా ఈ మధ్య మిగులు భూములను పేద ప్రజలకు పంచాలనేటటువంటి ప్రగతిశీలకమైన ఆలోచన అందరికీ కలుగుతోంది.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :—మంత్రి గారు సమాధానం చెప్పడం లేదు.

మిస్టర్ స్పీకర్ :—ఆన్సర్ ఇవ్వడానికి కాదు, డ్రాయింగ్ ది అటెన్షన్—మీరు అన్నట్లుగా ఆకర్షించడానికే చెప్పడం, వీలు కలిగించడం అన్న విషయం లేదు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :—నేను నిన్న ఒక ప్రశ్న వేసాను. ట్రెస్‌పాస్ అనేది గవర్నమెంట్ లాండ్‌లో మనిషి నిలబడితే ట్రెస్‌పాస్ అవుతుందా లేక అతను స్వాధీనం చేసుకుడానికి ప్రయత్నం చేస్తే అవుతుందా? ప్రైవేట్ లాండ్‌కి ట్రెస్‌పాస్ కాని గవర్నమెంట్ లాండ్‌లో మనిషి నిలబడితే ట్రెస్‌పాస్ అవుతుందా, నాకు ఆశ్చర్యముగా ఉంది. చట్టం తప్పినది ప్రభుత్వం. ఇర్రెగులర్ గా, ఇల్లీగల్ గా ఇంకొకరికి లీజ్ ఇవ్వడం చట్టం తప్పడమే. లేని అధికారాన్ని తీసుకొని ప్రభుత్వం లీజ్‌కి ఇచ్చింది. లీజ్ పిరీడ్ అయిపోయింది. అయినా పంచకుండా ఇన్‌ఫ్లుయన్స్‌తో ఇంకొ రకంగా ఆ భూమిని గార్డెన్ పేరు మీద అట్టేపెట్టి, ఇదివరకే గార్డెన్ ఉంటే ఇంకో గార్డెన్ పేరుతో ఇంకొకరికి కట్టబెట్టడానికి ప్రయత్నం చేస్తే అది సబబు కాదు. ఇది పంచవలసిన భూమి. నాలుగేళ్లు ట్రిబ్యునల్ నిర్వహించింద. ఇది చట్ట వ్యతిరేకమైన చర్య అని చెప్పడానికి శాసన సభ్యుడు అక్కడకు వెడితే ట్రెస్‌పాస్ అంటే మంత్రిగారికి చట్టం తెలియక మాట్లాడుతున్నారా? ఇట్లాంటి సందర్భాలు మేము చూశాము. 144 సెక్షన్ ధిక్కరిస్తే, 151 క్రింద అరెస్టు చేస్తే కొంచెము దూరం తీసుకుపోయి విడిచిపెడతారు. అదే విధంగా పెద్ద నేరం, సీరియస్ జరిగింది? ఈ కేసులో నేరం జరిగితే రిమాండ్ చేయడం చూశాము. కాని అక్కడ ఏమి నేరం ఒక గౌరవ శాసన సభ్యునికి బంధించడం మీ ప్రభుత్వానికి ప్రతిష్ట కాదు. మీరు అర్థం చేసుకోవాలి. డెమోక్రసీ ఎడల మీరు చూపిస్తున్నటువంటి ఈ గౌరవం ఏదయితే ఉందో అది చరిత్రలో నిలిచిపోతుంది. మీరు మరువవద్దు మీరు తప్పు చేసి ఆ తప్పును శాసనసభ్యుని మీద రుద్ది. శాసనసభ్యుని మీద తోసేసి ఈ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేటటువంటి ఈ చర్యకి రేపు మీరు చరిత్రకు జవాబు చెప్పవలసిన వారు అవుతారు. కాబట్టి ప్రభుత్వం ఈ విషయములో వివరంగా ఆలోచించాలని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. అయినా కూడా ఆలోచించకపోతే మీకు ఇక అంతే. మీకు డెమాక్రసీ ఎడల ఎంత గౌరవం ఉందో అన్నది ప్రపంచానికి అర్థమవుతుందని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :—నరేంద్రగారు, మీ ఎడ్‌జరన్‌మెంట్ మోషన్ డిజెలౌ చేయడం జరిగింది. ఎందుకంటే ఇది ఎట్రాక్ట్ కాదు. 19 నెలల నుంచి జరిగే గొడవలు. ఏదయినా రీసెంట్ ఇన్సిడెంట్ అయితే ఇమ్మీడియేట్‌గా . . . . .

శ్రీ ఎ. నరేంద్ర :—అది కాదండి, 14 మంది ఆకలిచావుల విషయం.

మిస్టర్ స్పీకర్ :—నేను చెప్పేది వినండి. నేను చెప్పేది వేరు మీరు మాట్లాడేది వేరు.

శ్రీ ఎస్. రామవరెడ్డి :—నేను అడిగిన దాని విషయములో మంత్రిగారు ఏమీ చెప్పలేదు.

Mr. Speaker :- I will not ask the Minister to say anything because there is no notice before me. నా ట్రియల్స్ జరిగాయి. నేను ఏమి చెప్పాలో చెప్పాను. మీరు ఏదయితే అడ్వకేట్ జనరల్‌ను పిలిపించండి అన్నారో దానికి కూడా నేను విచారిస్తాను. ఐ విల్ టేక్ నెసరి స్టెప్స్.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :—ఈ ప్రభుత్వ వ్యతిరేక విధానానికి నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ. (ఎమ్) సభ్యులందరూ వాకౌట్ చేసిరి) 10.10-a.m.

శ్రీ ఎ. నరేంద్ర :—అధ్యక్షా, అడ్జర్న్‌మెంట్ మోషన్, దాని అవసరం ఎంత ఉంది అనేది తమరు దృష్టిలో పెట్టుకొని చూస్తే బాగుండేది.

మిస్టర్ స్పీకర్ :— 304రూల్ క్రింద రేపు చర్చకు వస్తుంది. అది అడ్జర్న్‌మెంట్ మోషన్ కాదు. 304 క్రింద అడ్మిట్ అయింది.

శ్రీ ఎ. నరేంద్ర :—అది డిస్కషన్. సమస్య ఆవశ్యకతను మీరు గుర్తించాలి అధ్యక్షా, వేలాది మంది కార్మికులు ఉరి వేసుకొని . . . .

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్ :—అడ్జర్న్‌మెంట్ మోషన్ కాదు. ఈ సెక్షన్‌లో లేదు. మీరు నన్ను కన్విన్స్ చేయండి. ఇది అడ్జర్న్‌మెంట్ మోషన్ అని. లేదంటే విద్యాసాగర రావు గారినో, బాగారెడ్డిగారినో చెప్పమనండి. 304 క్రింద రేపు వస్తుంది కనుక రేపు డిస్కస్ చేయండి.

శ్రీ ఎ. నరేంద్ర :— ఒకసారి సభలో 304 క్రింద, 74 క్రిందా కూడా సమాధానం అయింది.

మిస్టర్ స్పీకర్ :—ఒక పద్ధతి అవలంభించాలి. ప్రతి దానికి అడ్జర్న్‌మెంట్ మోషన్ కాదు. ఈ సెక్షన్‌ని ఇది ఎట్రాక్ట్ చేయదు.

శ్రీ నాయని నరసింహా రెడ్డి :—అక్కడ ఉరి వేసుకొనే పరిస్థితి ఉంది.

మిస్టర్ స్పీకర్ :—రేపు చర్చించండి ఇది అడ్జర్న్‌మెంట్ మోషన్ కాదు.

శ్రీ ఎం. బాగారెడ్డి :— అధ్యక్షా, మాకు అడ్జర్న్‌మెంట్ మోషన్ అవసరం లేదు. 304 అవసరం లేదు. ప్రాబ్లెం సాల్వ్ కావాలి. ఇది అవసరం గత మూడు, నాలుగు మాసాలుగా సర్‌సిల్క్ పరిస్థితి "ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు" గా ఉంది. 9 వేల మంది ఉరి వేసుకొని, ఉపవాసాలు చేసి, చచ్చే పరిస్థితి ఉంది. 304 క్రింద వచ్చి వాగ్దానం చేయడం జరిగింది. దానిని

అమలు చేయలేదు. రేపు 304 ఏమిటి ? ఇప్పుడే చెప్పండి. ఇప్పుడే చర్చిద్దాము. అడ్జర్న్‌మెంట్ మోషన్ తీసుకొనిరావాలని మాకు లేదు.

(ఇంటరప్షన్)

శ్రీ సి.హెచ్. రాజేశ్వర రావు :– రూల్ ప్రకారం తమరు దానికి అంగీకరించడమో, కన్వర్ట్ చేయడమో . . .

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్ :—నరేంద్ర గారూ, ఒక సారి ప్రొవిజన్ చదవండి. చదివితే మీరే నాతో ఏకీభవిస్తారు,

శ్రీ ఎన్. నరసింహా రెడ్డి :—ఇది 304 క్రింద అడ్మిట్ చేస్తే మేము చర్చించడమూ, మంత్రిగారు ఆలోచిస్తామని చెప్పడమూ జరుగుతుంది. అడ్జర్న్‌మెంటు మోషన్ ఇవ్వడం సభ దృష్టికి, ప్రభుత్వ దృష్టికి సమస్యను తేవడం, ఉరి వేసుకొని చనిపోయే పరిస్థితి ఉంది. ఆకలి చావులున్నాయి. ఇది చాలా అన్యాయం. చాలా దారుణం.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్ :—నరేంద్ర గారూ, మీకు లేబర్ ప్రాబ్లంపై ఇంట్రెస్టు ఉందికదా?

శ్రీ ఎ. నరేంద్ర :—అవును మీకు డిస్అలవ్ చేసే అధికారం ఉంది, చేయవచ్చును. కాని ఈ సమస్య ఎట్లా పరిష్కారం అవుతుంది?

మిస్టర్ స్పీకర్ :—రేపు చర్చించుకుందాము. రూలు 304 క్రింద అడ్మిట్ అయింది కనుక రేపు చర్చించండి.

శ్రీ ఎ. నరేంద్ర :—అపోజిషన్ నాయకులంతా ఒప్పుకున్నారు కనుక రేపు 304 క్రింద చర్చిద్దాము.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—ఇది వరకు డి. బి. ఆర్ మిల్స్‌కి సంబంధించిన 304 కి ఇచ్చిన సమాధానంలా కాకుండా, ఒక ఉపయోగపడే సమస్యని పరిష్కరించే సమాధానంతో సభకు రావాలని దయచేసి మంత్రిగారిని ఆదేశించండి.

శ్రీ ఎ నరేంద్ర :— అధ్యక్షా, నేను రూల్ 148 క్రింద ప్రభుత్వం ప్రకటించిన "వారుణి వాహిని పథకం" ప్రజల ముందు ఎనౌన్స్ చేసినది. . . .

మిస్టర్ స్పీకర్ :—మీరు ఈ అవకాశం తీసుకోవద్దండి

శ్రీ ఎ. నరేంద్ర :—దాని క్రింద పబ్లిక్ ఎనౌన్స్ చేసినప్పుడు నాకు కాన్ఫిడెన్షియల్ అని జవాబు వచ్చింది. దానికి సంబంధించిన ఒక జి. వో. కాపీ నేను అడిగాను. దానిని ఇవ్వడానికి వీలు లేదని లెటర్ ఇచ్చారు. దానిని ప్రివిలేజ్ మోషన్ క్రింద రూల్ 148 క్రింద ప్రివిలేజ్ కమిటీకి రెఫర్ చేయమని ఇచ్చాను.

మిస్టర్ స్పీకర్ :—అది పరిశీలనలో ఉంది, ఏదైనా ప్రివిలేజ్ ఉన్నట్లయితే కమిటీకి రెఫర్ చేయడం జరుగుతుంది. అది ఎందుకు జరిగిందో పరిశీలిస్తాను. నాకు వదిలేయండి.

శ్రీ ... నగేంద్ర :—ఆలోచన అవసరం లేదు. ప్రజా ప్రతినిధికి ప్రభుత్వం ఇచ్చిన ప్రోగ్రాంని ఇవ్వడానికి నిరాకరిస్తే ఇంకేముంది? తమరు రేపు అయినా పరిశీలించండి. తీసుకోండి.

మిస్టర్ స్పీకర్ :—ఇవాళ పరిశీలించడం జరుగుతుంది. రిపోర్ట్ కోసం అడిగాను రేపు చూద్దాము ఇప్పుడు మీరు అడగద్దు.

## MATTERS UNDER RULE 304 :

re : Death of an innocent person in Sanjeevareddy Nager Police Station, Hyderabad City on 10/11-7-1986.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర రావు :—అధ్యక్షా, ఈ రెండు సంవత్సరాల నుంచీ రాష్ట్రంలో గౌరవ వసంత నాగేశ్వరరావు గారు హోం శాఖ మంత్రి అయిన తరువాత లాకప్ డెత్స్ రొటీన్‌గా మారినాయి. దాదాపు 50 లాకప్ డెత్స్ ఈ రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో అయినట్లుగా స్పష్టమైన సమాచారం ప్రభుత్వానికి, వసంత నాగేశ్వర రావు గారికి కూడా తెలుసు ఈనాడు మొత్తం రాష్ట్రంలో ఈ పోలీసు వ్యవస్థ చూస్తుంటే, ఈ ప్రజల యొక్క మాన ప్రాణాలకు పోలీసులు రక్షణ కల్పించడం లేదు, కనీసం పోలీసులు సామాన్య పౌరుని ప్రాణం తియ్యకపోతే చాలు అని ప్రజలు భావిస్తున్నట్లుంది. రాజధాని లోని సంజీవరెడ్డి నగర్ పోలీస్ స్టేషన్‌లో నరసింహ అనే వ్యక్తిని 10 రోజులు రాంగ్‌ఫుల్ కన్‌ఫైన్‌మెంట్‌లో ఉంచి, దారుణంగా చిత్రహింసలు పెట్టి, హత్య చేయడం చూస్తే, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి ఏ విధంగా ఉందనేది తెలుస్తోంది. ఈ నాడు రాష్ట్ర నడిబొడ్డులో ఉన్న ఒక పోలీసు స్టేషనులో ఒక వ్యక్తిని దారుణంగా చంపితే, గ్రామాలలోని ప్రజల పరిస్థితి ఏ విధంగా ఉంది అనేది ఊహిస్తే, చాలా ఆందోళనకరమైన పరిస్థితి ఉందని చెప్పవచ్చును. ఈ నెల ఒకటవ తేదీన, ఎవరో ఒక వ్యక్తి కంప్లయింట్ చేసాడనే నెపంతో నరసింహాను, అతని భార్యను పోలీసు స్టేషనులో లాకప్‌లో ఉంచి, నరసింహాను చిత్రహింసలకు గురి చేయడమే కాక, అతని భార్యను అతని ముందే వివస్త్రను చేసి, కొట్టారు. దాదాపు 10 రోజుల పాటు నరసింహాను లాకప్‌లో పెట్టారు. అతని భార్య రోజూ ఇంటి నుంచి అన్నం తీసుకొని వెళ్ళినప్పుడు తనను చిత్రహింసలు చేస్తున్నట్లుగా నరసింహ భార్యతో చెప్పడం, ఆమె పోలీసులతో విడుదల చెయ్యమని కోరినా, విడుదల చేయకపోవడమూ జరిగింది. 10 వ తేదీన అతడు చనిపోయిన తరువాత అన్ని పార్టీల వారు ఈ సంఘటనను ప్రజల దృష్టికి తెచ్చినప్పుడు డి.సి.పి. వ్యాస్ ఒక విచిత్రమైన ప్రకటన చేశారు. ఈ సంఘటనను కేవలం చర్చించుకొని, అతని భార్యకు ఏదో కొంత డబ్బు ఇచ్చి, ఎంక్వయిరీ

చేయిస్తే సరిపోయేది కాదు. సమస్య పరిష్కారం కాదు. ఇక ముందు కూడా శాంతి భద్రతలు రాష్ట్రంలో ఎట్లా ఉండాలో అనే దానికి స్పష్టమైన అవగాహన, స్పష్టమైన ప్రకటన అవసరం, స్పష్టమైన చర్య ఉండడం అత్యవసరం. లాకప్‌లో మరణించిన తరువాత, అన్ని పార్టీల వారి దృష్టి ఉంది కనుక, ప్రజల దృష్టికి రాకుండా ఉండడానికి, అతని భార్యను వేరే పోలీసు స్టేషనులో బంధిస్తే ఆ విషయం అందరి దృష్టికి రాకుండా ఉండేందుకు వ్యాస్‌గారు ఒక ప్రకటన చేశారు. ఏమంటే "నరసింహా రాజేంద్రనగర్‌లో ఎనిమిది రోజుల క్రితమే దొంగనేరంలో పట్టుకోబడినాడు, అతనిని కొట్టడంవల్ల ఆ గాయాలవల్ల ఇతను లాకప్‌లో మరణించాడు" అన్నారు.

ఈ ప్రకటన పసిపిల్లవాడు కూడా నమ్మడు, ఒప్పుకోడు. ఆ రకంగా ఉంది. ఒక వేళ లాకప్‌కి రాకముందే ఈ నరసింహాకు గాయాలుంటే అతడిని హాస్పటల్‌లో చేర్పాలి. కేసు బుక్ చేయాలి. అది లేకుండా కేవలం బాధ్యతా రహితంగా ఇంత పెద్ద ఆఫీసర్ ఇటువంటి ప్రకటన చేయడం, ఈ సంఘటనని పక్కదారులు పట్టించడానికిగా ఉంది. మొత్తం రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి భయంకరంగా ఉండే విధంగా ఉంది.
10-20 a.m. దీని మీద జుడిషియల్ ఎంక్వయిరీ ఆల్‌రెడి వేసాము అంటున్నారు; కేవలం సంబంధిత అధికారులను ఎవరినీ సస్పెండు చేయకుండా, విచారణ లేకుండా సబ్ ఇన్స్పెక్టర్‌ని మాత్రం ఈ సంఘటనలో బలి పశువుగా చేయడం జరిగింది. 10 రోజుల ముందే నర్సింహాను తీసుకవచ్చారు. ఈ పోలీస్ స్టేషన్‌కు రొటీన్‌గా టూర్ చేస్తున్న డి.సి.పి గారిని కానీ, సర్కిల్ ఇన్స్పెక్టరు గారి మీద గానీ ఏమీ చర్య తీసుకోలేదు. సర్కిల్ ఇన్స్పెక్టర్ లీవ్‌లో ఉన్నాడని ఒక విచిత్రమయిన నాటకం రచిస్తున్నారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ దీనికి బాధ్యుడు. అతనే తీసుకువచ్చి ఇతనిని కొట్టడం వల్ల ఇతను చచ్చిపోయాడు. కాబట్టి సర్కిల్ ఇన్స్పెక్టర్‌ను సస్పెండు చేయాలని కోరుతున్నాను. తప్పుడు ప్రకటన చేసిన వ్యాస్‌గార్ని కూడా శిక్షించాలి. దీని మీద సరయిన స్టేట్‌మెంటు ఇవ్వాలని, లేనట్లయితే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉండవనీ, మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి (ఖైరతాబాద్):—అధ్యక్షా, ఈ నర్సింహా అనే వ్యక్తి చిన్న కాంట్రాక్టరు బోడ బండ నివాసి. ఇది మా నియోజకవర్గానికి సంబంధం ఉంది. నరసింహా ఇంకొక వ్యక్తి కలసి పని చేసే వారు చిన్న తగాదా వల్ల పోలీసులకు కంప్లయింట్ ఇవ్వడం జరిగింది ఇతని మీద. ఇద్దరికీ బిజినెస్‌లో డిఫరెన్స్ వచ్చింది డబ్బు వద్ద, దానితో పగ తీర్చుకోవాలని ఇతని మీద దొంగతనం చేసినట్లు ఫాల్సుగా వాడు కంప్లయింట్ చేస్తే, పోలీసు అధికారులు అతనిని తీసుకు వెళ్ళి పోలీసు స్టేషనులో పెట్టి ప్రతి రోజు అతనిని చిత్రహింసలు పెట్టారు. అతని భార్య అన్నం తీసుకొని వెళితే లాకప్‌లోకి అతని భార్యను పిలిచి నర్సింహా ఎదురుగానే భార్య బట్టలు విప్పి నానా చిత్రహింసలు పెట్టారు. భార్యను బాధ పెట్టడమే కాకుండా నర్సింహాను రోజూ కొట్టేవారు. ఆ దెబ్బలతోనే 10వ తేదీన చనిపోయాడు. నాకు ఈ విషయం

తెలిసిన తరువాత నేను ఏ.సి.పి. గారికి ఫోన్ చేస్తే ఏదో గోల అని చెప్పారు. రాత్రి 11-30 గంటలకు నేను పోలీసు స్టేషనుకు వెళితే నన్ను కూడా లోపలకు రానివ్వలేదు. పోలీసు అధికారులు నన్ను ఆపివేశారు. మీరు వెళ్ళకూడదు అన్నారు. ప్రజా ప్రతినిధిగా నేను తప్పకుండా వెళతాను అని వారిని తోసుకొని నేను లోపలకు వెళ్లాను. అక్కడ డెడ్ బాడీ లాకప్‌లో పెట్టి ఉంది ఏ.సి.పి. ఎదురుగా కూర్చొని ఉన్నాడు అక్కడ భాస్కరరావు అని మండల్ రెవిన్యూ అధికారి కూడా ఉన్నారు రాత్రి 12 గంటలకు అతను పంచనామా చేయడం జరిగింది. మేము ఏదయినా పోలీసులను పంచనామా చేయాలని అడిగితే సూర్యుడు అస్తమించాక మేము చేయకూడదు అంటారు. రాత్రి 12 గంటలకు పంచనామా చేయడం, విట్‌నెస్‌కు మందిని తీసుకురావడం జరిగింది. ఈ వ్యక్తిని ఎవరు, ఎందుకు చంపారు అని నేను ఏ.సి.పి గారిని అడిగితే 10 తారీఖు మధ్యాహ్నం గుడిలో సామాను తీసుకువెళుతుంటే అనుమానం వచ్చి, ఆ వ్యక్తిని పోలీసు స్టేషనుకు పట్టుకు వచ్చాము అన్నారు. అప్పటికే శరీరంమీద దెబ్బలు ఉన్నాయి, హాస్పిటల్‌కు తీసుకుపోక ముందే చనిపోయాడు అని చెప్పారు. పోలీసు స్టేషనుకు ఏ కానిస్టేబుల్ తీసుకువచ్చాడు. అంటే చనిపోయిన వ్యక్తినే అడగండి అని ఏ.సి.పి. సమాధానం చెప్పాడు. అతను చనిపోక ముందు నుంచే అదే పోలీసు స్టేషనులో ఉన్నాడని తెలిసింది. అంటే ప్రజా ప్రతినిధిని అని కూడా చూడకుండా, లాకప్‌లో అతనిని నేను చూసిన తరువాత కూడా, మీరే పోయి ఆ డెడ్ బాడీతో మాట్లాడమని అన్నారు. అప్పుడే ఏ.సి.పి. గారే పోలీసు వ్యాన్‌లో నర్సింలు భార్య అయిన చంద్రకళను మీ భర్తను మేము విడిచిపెడుతున్నాము, నీవు రా అని ఆమెను ఇంటి వద్ద నుంచి తీసుకువచ్చారు. అక్కడి నుంచి పంజగుట్ట పోలీసు స్టేషనుకు, అక్కడి నుండి సనత్‌నగర్ పోలీసు స్టేషనుకు, లాస్ట్‌లో సదాశివపేట పోలీసు స్టేషనుకు తీసుకువెళ్ళి పెట్టారు. పోలీసు దెబ్బలకు చనిపోకుండా, వేరే దెబ్బలకు చనిపోయినట్లయితే అతని భార్యను సదాశివపేట పోలీసు స్టేషనుకు పంపించవలసిన అవసరం ఎందుకు వచ్చింది? కారణం ఏమిటి? అన్ని పార్టీల వారమూ ధర్నా చేసాము. వ్యాస్‌గారు అక్కడికి వచ్చారు. మేము కొట్టలేదు అన్నారు. అంతకుముందే అతనిని ఎవరో కొట్టారు, అతను లాకప్‌లో మరణించాడు. అతని భార్య ఎక్కడ ఉందో నాకు తెలియదు అన్నారు. వ్యాస్‌గారు మాట్లాడుతుంటే ఆందోళన చెందుతున్న ప్రజలపైన ముఖ్యంగా స్త్రీలపైన, యువకులపైన లాఠీ ఛార్జి చేయడం జరిగింది. అతి దారుణంగా కొట్టడం జరిగింది. డి.సి.పి. గారే ఈ విధంగా పోలీసులతో లాఠీ ఛార్జి చేయించడం అంటే ఈ హైదరాబాదులోనే ఈ విధంగా ఉంటే గ్రామాలలో ఇంక ఏ విధంగా ఉంటుంది పరిస్థితి? ఆ వ్యక్తి ఎలా చనిపోయాడని డి.సి.పి. గారిని ఆ తరువాత అడిగితే నాకు తెలియదు అన్నారు. మాతో మాట్లాడిన తరువాత సబ్ ఇన్‌స్పెక్టరు తప్పు చేశాడు అన్నారు. ఏ.సి.పి గారిని సస్పెండు చేయమని అడిగాము. సర్కిల్ ఇన్‌స్పెక్టరును ట్రాన్స్‌ఫర్ చేస్తాము అన్నారు. డి.సి.పి. గారు సబ్ ఇన్‌స్పెక్టరుపైన ఎందుకు

చర్య తీసుకున్నారు? రెండవ రోజు స్టేట్ మెంట్ ఇవ్వడం జరిగింది అతనిని ఎవరు కొట్టారో తెలియదనీ, అతను పోతుంటే పట్టుకువచ్చినట్లు, పట్టుక వస్తుంటే చనిపోయినట్లు ఫాల్స్ స్టేట్ మెంటు ఇవ్వడం జరిగింది డి.సి.పి. బాధ్యతగల వ్యక్తి. ఈ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత పోలీసుల మీద ప్రజలకు పూర్తిగా నమ్మకం పోయింది. ఆ వ్యక్తిని పోలీసు స్టేషనులో కొట్టి చంపారు. బాధ్యత గల వ్యక్తి అయిన డి. సి. పి. నే ఆ విధంగా ఫాల్స్ స్టేట్ మెంటు ఇవ్వడం జరిగింది. అతని పైన కూడా చర్య తీసుకోవలసిందిగా మనవి చేస్తున్నాను. మేము మాట్లాడిన తరువాత శవాన్ని తీసుకువెళ్ళమని అతని చుట్టాలకు చెప్పారు. అతని భార్య ఎక్కడ ఉన్నదో మాకు తెలియదు అన్నారు. వ్యాస్ గారు తెలియదు అన్నారు. ఆ తరువాత గంటన్నరలోపల అతని భార్యను ఇక్కడికి తెప్పిస్తాను అన్నారు. భార్యను ఎందుకు తీసుకొపోవలసి వచ్చింది? మేము అడిగితే ఎందుకు చెప్పాలి ఫలానా చోట ఉన్నారని అన్నారు. ఆమెనే కాకుండా వారి పిల్లల్ని కూడా తీసుకుపోయారు వారి కుటుంబాన్ని తీసుకువెళ్ళినట్లు మా దృష్టికి రానట్లయితే, వారి భార్యను, పిల్లలను కూడా చంపాలని చూసారు. ఎం ఆర్ ఓ. భాస్కరరావుగారు రాత్రి 12 గంటలకు పంచనామా చేయడం అన్యాయం. పోలీసుల అత్యాచారాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. అక్కడ లాకప్ లో సాంబయ్య, కృష్ణ ఉన్నారు. వారు డెడ్ బాడీని చూచారు. ఐ విట్ నెస్ గా వారు ఉన్నారు. ఆ ఏ.సి.పి. బాధ్యత గల వ్యక్తి అయినా కూడా హైదరాబాదు నగరానికి చెందిన ప్రజా ప్రతినిధులమయిన మమ్ముల నే చనిపోయిన వ్యక్తితో పోయి మాట్లాడమంటే ఈ ప్రభుత్వం ఎందుకు ఊరకొంటున్నది? ప్రభుత్వం చెప్పినట్లు పోలీసువారు వినడంలేదా? లేక ప్రభుత్వమే చెబుతుంటే వారు అలా చేస్తున్నారా? ఈ ప్రభుత్వం వారిపైన సరయిన చర్య తీసుకొంటే, ప్రజలకు కూడా నమ్మకం, విశ్వాసం ఉంటుంది. ముఖ్యమంత్రిగారు కానీ, మంత్రిగారు కానీ న్యాయంగా చర్య తీసుకోక పోయినట్లయితే, ఈ తెలుగు దేశం ప్రభుత్వంలో లాకప్ చావులు ఎక్కువ అవుతాయి. పాత పట్నంలో కూడా ఒక అమ్మాయిని రేప్ చేయడానికి ప్రయత్నం చేస్తుంటే ఒక కానిస్టేబుల్ ని సస్పెండు చేయడం జరిగింది. ఏ.సి.పి. బాధ్యత గల వ్యక్తిగా ఉన్నాడు. అతనిని ముఖ్యంగా సస్పెండు చేయాలి. అప్పుడే జుడీషియరీ ఎంక్వయిరీ వేసిన దానికి సరయిన న్యాయం జరుగుతుంది. లేకపోతే అన్నీ ఫాల్స్ స్టేట్ మెంట్సు వస్తాయి. లాఠీఛార్జి చేసిన దాని పైన కూడా న్యాయ విచారణ చేయాలని కోరుతున్నాను.

10.30 a.m. శ్రీ వి.హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, సంజీవరెడ్డి నగర పోలీసు స్టేషన్ లో జరిగిన దుర్మార్గము—పోలీసు డిపార్ట్ మెంట్ వారు, పోలీసు శాఖ ప్రత్యేకంగా క్రింది స్థాయిలో వున్న ఎస్.ఐ.లు అంతకంటే క్రింది వాళ్ళు రాష్ట్రంలో ఈ దేశంలో కొనసాగిస్తున్నప్పటి దమనకాండ దుర్మార్గమునకు పరాకాష్టగా జరిగిన కథనమని తెలియచేస్తోంది. ప్రజలపట్ల పోలీసు వాళ్ల వైఖరి ఏమిటి? శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసుల పాత్ర ఏమిటి? ఏ విధంగా

చేస్తే శాంతి భద్రతలు కాపాడవచ్చు, అనే దాని గురించి ఆలోచించటంలేదు. మాంధాతల కాలంనుండ పూర్వం వ్యవస్థ కాలంనుండి వున్న సిద్ధాంతం ఏమిటంటే ఎంత తీవ్రంగా, నిర్దాక్షిణ్యంగా దండిస్తే, ఎంత హింసిస్తే అంత త్వరగా, అంత బాగా శాంతి భద్రతలు కాపాడవచ్చు అనేది. ప్రజా వ్యతిరేకులైన సామ్రాజ్యవాదులు, పూర్వకాలం నాటి సిద్ధాంతాలు పట్టుకొని వేళ్లాడుతున్నారు తప్ప వాళ్లలో ఏమాత్రం నాగరిక ప్రపంచంలో ఆధునిక పురాణాలకు సంబంధించిన మార్పు వస్తున్నదా అంటే లేదు, ఇంతవరకు ఏ ప్రభుత్వం అది చేయలేదు. ఈ తెలుగు దేశ ప్రభుత్వం వస్తుంది, చేస్తుంది అని ప్రజలు అనుకున్నారు. అనేక సందార్భాలలో ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారు స్త్రీలపై అత్యాచారాలు, సాంఘిక న్యాయం గురించి, పోలీసుల దౌర్జన్యాల గురించి మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల పరిపాలనలో ప్రతి శాసన సభలోను పరిస్థితులను చక్కబరుస్తామనే వాగ్దానాలు చెబుతున్నారు. అయినా పోలీసులు అనేక అత్యాచారాలను సాగిస్తున్నారు. దమనకాండ, దుర్మార్గాలు, లంచగొండితనాలు విచ్చలవిడిగా సాగిస్తున్నారు. వీటన్నిటికి పరాకాష్ట సంజీవరెడ్డినగర్‌లో జరిగినది కాదు. ఒకటిన్నర సంవత్సరాల సుపరిపాలనలో తెలుగుదేశ ప్రభుత్వం వారి కిరీటం నెత్తిమీద ఇది బాగా పెట్టుకోవచ్చని నేను చెబుతున్నాను. ఒక అమాయకుడిని హత్యచేసి, ఒక అబల జీవితాన్ని సర్వనాశనముచేసి ప్రజలందరిలో భయం కల్పించే పద్ధతిలో మీరు రాజ్యాలు చేయగలుగుతున్నారు. ప్రజలకు పోలీసులమీద వున్న కొద్దో, గొప్పో విశ్వాసాన్ని, అభిప్రాయాన్ని కాళ్ట్టు పెట్టకుండా వాళ్లు బ్రతుకులు వాళ్లు వెళ్లదీసే పరిస్థితి ప్రభుత్వం కల్పిస్తుందా? అనే ప్రశ్న వుదయిస్తున్నది. నేను ప్రభుత్వానికి మనవి చేసేదేమంటే పోలీసుల హింసాత్మక చర్యలను ఖండించాలి. ఇలాంటి విషయాలలో వెంటనే చర్య తీసుకోవాలి. అతను చనిపోయినాడనే అనుమానము వచ్చినప్పుడు, జరిగిన అన్యాయాన్ని దేశం అంతా వేలెత్తి చూపుతున్నప్పుడు వెంటనే ప్రభుత్వం ధైర్యముతో, సాహసంతో పోలీసు ఇన్స్పెక్టర్‌ను జైలులో పెట్టకూడదా? వెంటనే సస్పెన్షన్ చేయకూడదా? అని అడుగుతున్నాను, అలాంటి పోలీసు అధికారిని అరెస్టు చేసి విడుదల చేయకుండా, మానసికంగా హింసిస్తే ఒక నాలుగు మాసాలు అలా చేస్తే, ప్రజలకు కొంత వూరట కలుగుతుంది. మీ మీద ప్రజలకు విశ్వాసం వుంటుంది. "దుర్మార్గము జరిగిపోయింది కాబట్టి ప్రభుత్వం వూరుకోలేదు, వెంటనే అతనిని జైలులో పెట్టేసింది." అని ప్రజలు అనుకొనే అవకాశం ఉంటుంది. ఇంకా జుడీషియల్ ఎంక్వయిరీ చేసి యాక్షన్ తీసుకుంటున్నారా అంటే అది ఏమీ లేదే? అలాంటి దౌర్జన్యం చేసిన వ్యక్తికి ఇచ్చే పనిష్‌మెంట్ సస్పెన్షనా? నిండు ప్రాణాన్ని బలిగొన్న దానికి సస్పెన్షన్ అని ఆలోచిస్తారా? 5,000 రూపాయలు ముష్టి ఇచ్చి వేస్తే సరిపోతుందా? రూ. 5,000 కాదు 500 కోట్లు రూపాయలు ఇచ్చినా ప్రాణం రాదు ఒక అబల జీవితం సర్వనాశనం అయిపోయింది. మనం రూ. 5000లు, రూ. 500లు ఇచ్చి ఎంక్వయిరీ వేశామని అధికారం చేసి

రాజ్యాలు చేయగలుగుతారా? అది పొరపాటు అయినప్పటికీ, గ్రహపాటు అయినప్పటికి ఆ దుర్మార్గుణ్ని తీసుకువచ్చి జైలులో పెట్టాలి. అప్పుడు మేము ప్రజలు అందరం శాంతిస్తాము. ఏదో జరుగుతుందనుకొంటాము కోర్టు ఆఫ్ లా ఏమి చేస్తుంది? తరువాత చూసుకుందాము. పోలీసు వారు చెప్పిన కథనం ప్రకారం ఇక్కడ చెప్పడం జరుగుతూ వున్నది. దీనిని చూసిన వారు లేరు. కొట్టినట్లు సాక్ష్యం లేదు. 'ప్రైమాఫేసి కేసు లేదు' అని మంత్రిగారు చెబుతారు. ఇలా కల్లబొల్లి కబుర్లు చెబుతారు. కాబట్టి ప్రభుత్వానికి మంచి చేసేది ఇప్పుడయినా ప్రజాస్వామ్యం ఎడల భవిష్యత్తులో అయినా ఆసక్తి వుందని చెప్పడానికి, ప్రజలలో విశ్వాసం వుంటున్న దానిని పదిల పరచి, భద్ర పరచటానికి వెంటనే ఆ దుర్మార్గుణ్ని సస్పెండు చేసి, జైలులో పెట్టి తగిన చర్య తీసుకుంటారా అని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—అధ్యక్షా, ఇప్పుడు సభ్యులు చాలా వివరాలు చెప్పినారు కాబట్టి నేను మరలా ఆ వివరాలలోకి వెళ్లి సభా సమయం నిరుపయోగం చేయదలచుకోలేదు. అయితే మంత్రిగారిని ఒక విషయం అడుగుతున్నాను. మంత్రిగారేమో ఎస్. ఐ. ని, సస్పెండు చేశాము, సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను ట్రాన్స్‌ఫర్ చేశామని ఒక స్టేట్‌మెంట్ చదువుతారు. ఇంతకంటే ఎక్కువ ఏమి కావాలని సగౌరవంగా ప్రకటిస్తారు. మేము దానికి మంత్రిగారికి చెప్పదలచుకొన్నది ఏమిటంటే ప్రతి సంవత్సరం పోలీసు బడ్జెట్ నిర్ణయించేప్పుడు ఇంత మందిని చావగొడుతున్నారు కాబట్టి ఇంత బడ్జెట్ కావాలని కేటాయిస్తే బాగా వుంటుంది. పోలీసు స్టేషనులో హత్యలు జరగటమును ఒక ఛాలెంజీగా తీసుకోవలసిన అవసరముంది. పోలీసు స్టేషనులో ఇలాంటివి జరగడానికి వీలు లేదని ఒక వార్నింగ్ మాదిరి ఒక ప్రకటన చేయవలసిన అవసరం వుండినది. కానీ ఇంత వరకు ఏ ప్రకటన లేకపోగా చివరకు ఇది ఒక మామూలు దినచర్యగా మారిపోయింది. వాళ్లు చంపడం మామూలే. జుడీషియరీ ఎంక్వయిరీ వేయడం మామూలే. ఒక యాడాదికో, ఆరు నెలలకో అది ఒక నిర్ణయం చేస్తుంది. ఈ లోపల ఎస్.ఐ. రిటైర్ అయిపోతారు. పంచాయితీ ఏమీ లేకుండా పోతుంది. దయచేసి ఇలాంటి పద్ధతి మాత్రం ఇక ముందు జరగదని చెప్తూ ఏదైనా ఒక వేళ జరిగితే తెలుగు దేశం ప్రభుత్వం దీనిని ఒక ఛాలెంజీగా తీసుకుంటుందని చెప్పగలిగితే నేను సంతోషిస్తాను. ఎవ్వరినైనా పోలీసు లాకప్‌లో 24 గంటలకన్నా ఎక్కువ పెట్టడానికి వీలు లేదని ఒక చట్టాన్ని పెట్టించమని హోమ్ మంత్రిగారిని అడుగుతున్నాను. ఈ లాకప్‌లో మరణాలు కానీ, లాకప్‌లో రేపులు కాని జరుగుతున్నాయని కోర్టుకు పోయి సర్చి వారంటు పట్టుకొస్తే మీరు తీసుకున్న చర్యలు ఏమిటి? ఎంత సేపు పాత పాటే పాడితే ప్రయోజనం లేదు. రాజేశ్వరరావుగారు అన్నట్లు, వారిని అరెస్ట్ చేయడం మంచిది. కఠినంగా శిక్షిస్తామని ప్రకటన ఇస్తే మంచిది. ఇక ముందు ఇలాంటి వాటిని ప్రభుత్వం ఛాలెంజీగా తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ నాయని నర్సింహారెడ్డి :—అధ్యక్షా, ఒకటవ తేదీ నుంచి రెండవ తేదీ వరకు సంజీవరెడ్డినగర్ పోలీసు స్టేషన్‌లో నర్సింహా అనే వ్యక్తిని ఇల్లీగల్‌గా నిర్బంధించి, చిత్రహింసలు చేసి, ఆయన భార్యచేత డబ్బులు కొట్టి, నష్టంగా చెయ్యడం యీ విధంగా చెయ్యడం వల్లనే నర్సింహా అనే వ్యక్తి చనిపోవడం జరిగింది. మన రాష్ట్రంలో పోలీసుల దురాగతాలు తారాస్థాయికి చేరుకున్నాయని దానికి యిదొక వుదాహరణ. సబ్ ఇనస్పెక్టర్‌ను సస్పెండ్ చేశారు. ఎందుకని? సంజీవరెడ్డినగర్ పోలీసు స్టేషన్‌లో నర్సింహా అనే వ్యక్తి చనిపోవడానికి సబ్ ఇనస్పెక్టర్ ఒక్కడే బాధ్యుడు కాదుగదా. ఇంతకుముందు కానిస్టేబుల్ దెబ్బలు కొట్టుకుంటూ రావడం జరిగింది. స్టేషన్ ఇన్‌చార్జ్, సర్కిల్ ఇనస్పెక్టర్, ఆయన అనుమతి లేకుండా లాకప్‌లో పెట్టరుగదా, అక్కడ అన్ని చిత్రహింసలు పెట్టారు అతను చనిపోయాడు, ఆ తరువాత సబ్ ఇనస్పెక్టర్‌ను సస్పెండ్ చేశారు. నేను చెబుతున్నాను సబ్ ఇనస్పెక్టరును, సర్కిల్ ఇనస్పెక్టరును, అతన్ని అరెస్టు చేసి వారిని మర్డర్ కేసులో పెట్టాలి. జైల్లో పెట్టాలి న్యాయమైతే అప్పుడే మీరు నిజంగా ప్రజాప్రభుత్వంగా పరిపాలించే వ్యక్తులని మేము గుర్తిస్తాము. లేకపోతే, ఆ ఖాకీ బట్టలు వేసుకున్న వారి సపోర్టర్సు అని డిక్లేర్ చేయవలసి వుంటుంది మీది ప్రజా ప్రభుత్వం కాదు– అని చెప్పవలసి వుంటుంది. ఖాకీ బట్టలు చూస్తే మీకు ఎందుకు భయం? మీరు వారిపై ఎందుకని యాక్షన్ తీసుకోరు? డి.సి.పి. వ్యాన్‌ను తీసుకొచ్చి పెట్టారు, అప్పుడికప్పుడు ప్రకటనలు చెయ్యడం మొదలు పెట్టారు. హైదరాబాదులో అప్పుడే మొదలై సంజీవరెడ్డి నగర్ పోలీసు స్టేషన్‌లో నర్సింహా చనిపోయాడు. ఇంకా ఎంతమంది చనిపోతారో లెక్క వేసుకోవలసి వుంది. ఆయన ఒక స్టేట్‌మెంట్ యిచ్చాడు– ఎక్కడో దొంగతనం చేస్తే, అక్కడ ప్రజలు కొడితే యితను చనిపోయినాడని, ఎక్కడో ప్రజలు కొడితే అతనొచ్చి పోలీసు స్టేషన్‌లో ఎందుకు చనిపోతాడు? అక్కడ కొడితే అక్కడే చనిపోతాడు, ఈ విధంగా చేసి, యిటువంటి తప్పుడు ప్రకటన యివ్వడానికి యీ డి.సి.పి. కి యింత ధైర్యం ఎట్లా వచ్చింది? కారణం–యీ ప్రభుత్వం సపోర్టు వుంది. వెనక కలప దొంగతనంలో ముఖ్యమంత్రి, ప్రభుత్వం అతన్ని సపోర్టు చేశారు. ఆ ధైర్యంతో, ఒక వ్యక్తిని చావగొడితే నన్నేమి చెయ్యగలరు? అన్న ధైర్యంతో యీ విధంగా చెయ్యడం జరిగింది. ఇటువంటి పోకడలు సపోర్టు చేసి మీరు చాలా కాలం ప్రభుత్వం నడపలేరు. ప్రజలు తిరుగుబాటు చేస్తారు? విప్లవం వస్తుంది, దానిని మీరు ఆపలేరు అని నేను చెబుతున్నాను. తప్పులు చేసినవారిని, మర్డర్స్ చేసిన ఆఫీసర్సును సపోర్టు చేస్తూ వుంటే, యిదేవిధంగా సమర్థిస్తుంటే యిది ప్రజా ప్రభుత్వం, ప్రజలకు న్యాయంచేసే ప్రభుత్వం అనిపించుకోదు హోంమినిష్టరు గారికి మంచి పేరు తెచ్చే చర్య అనిపించుకోదు. నా కాన్‌స్టిట్యూయెన్సీలో నాగేశ్వరరావు అనే వ్యక్తిని. సంవత్సరం క్రిందట, ఎరెస్టు చేశారు. ఇంతవరకు పత్తాలేదు. హైకోర్టులో 40 వేలు ఫైన్ అయి, సర్కిల్ ఇనస్పెక్టర్‌ను అరెస్టు చెయ్యడంగాని, సస్పెండ్ చెయ్యడంగాని జరగలేదు. ట్రాన్స్‌ఫర్ అన్నారు. అక్కడ మర్డర్ జరిగితే, ట్రాన్స్‌ఫర్ అన్నారు, నిన్నో, మొన్నో ట్రాన్స్‌ఫర్ 10-40 a.m.

చేశారు. ట్రాన్స్‌ఫర్ ఎక్కడికి? సిటీలోనే. చాంద్రాయణగుట్ట ప్రాంతంలోకి, సుప్రీంకోర్టుకు పోవడం... హైకోర్టు హోం మినిస్టరుపై సీరియస్‌గా కామెంట్ చేసింది. మీరు నాలుగు రోజులు పరిపాలించినా, ప్రజల పక్షాన, ప్రజలకు న్యాయం చేసే విధంగా పరిపాలించండి. మీకు పోలీసుల సపోర్టు అక్కరలేదు. మీకు ప్రజల సపోర్టు చాలా వుంది ఎందుకని వారిని శిక్షించరు? ఎందుకని రక్షిస్తున్నారు? నాకు అర్థం కావడంలేదు. హోం మినిస్టరు గారిని దయచేసి ఒక చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఆ పోలీసు స్టేషన్ ఇన్‌చార్జ్ సర్కిల్ ఇన్‌స్పెక్టరును, సబ్ ఇన్‌స్పెక్టరును, అతన్ని అరెస్టు చేసిన వారిని మర్డర్ కేసులో బుక్ చేసి, వారిని జైల్లో పెట్టాలని నేను డిమాండు చేస్తున్నాను, పెట్టకపోతే, మీరు న్యాయం చేసినట్లు కాదు, 5 వేల రు.లతో ప్రాణం తియ్యరు; 5 వేల రు.లు యివ్వడం ఒక లెక్క కాదు. ఏ వ్యక్తిని కొట్టినా యివాళ 5 వేల రు.లు దొరుకుతాయి. స్మగ్లర్సు 5 వేలు యిస్తారు. వారు ఒక వ్యక్తిని చావగొడితే, మీరు 5 వేల రు.లు ఆ ఫామిలీకి యిస్తే, అతని భార్యను, పిల్లలను ఎవరు పోషిస్తారు? ఆ ఫామిలీ ఏం కావాలి? ఎక్కడికి పోవాలి? మీకు మానవత్వం వుంటే, అతనికి జరిగిన అన్యాయానికిగాను, న్యాయం చెయ్యవలసి వుంది. వారిని మర్డర్ కేసులో బుక్ చేస్తే, అటువంటి చర్య తీసుకుంటే, యింకో పోలీసు స్టేషన్‌లో యీ విధంగా ప్రవర్తించరు. "పోస్టుమార్టెమ్ అన్నారు, మేము అడిగితే, 6 గం.ల తరువాత చెయ్యరు, అయితే యీ ఎం.ఆర్.ఓ. అర్ధరాత్రి పన్నెండు గంటలకు పంచనామా చేస్తారా" పోస్టుమార్టెమ్, పంచనామా సాయంత్రం ఆరుగంటల తరువాత చెయ్యరు. అటువంటిది, యిక్కడ చట్టాన్ని వయొలేట్ చేసి యీ విధంగా చేశారు దీనిని పోలీసు రాజ్యం అంటారా, మరొకటి అంటారా? ఇది ఎంతోకాలం నడవదు. మీ మేలు కోరి చెబుతున్నాం, మీరు సరియైన యాక్షన్ తీసుకొని, ప్రజలకు రక్షకులుగా వుండాలని కోరుతూ యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతున్నాను

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, ఈ పోలీసు రక్షక భటాలయం, భక్షక భటాలయమని తేలిపోయింది. కాంగ్రెసు ప్రభుత్వ హయాంలో ప్రజలను చంపడానికి అలవాటు పడిన యీ పోలీసు యంత్రాంగం యీ తెలుగుదేశం హయాంలో అనాగరికతను, అసాంప్రదాయాన్ని పెంచుకుంటున్నది. దానిని యీ ప్రభుత్వం పోషిస్తున్నది కూడా. చివరికి, యీ సంజీవరెడ్డి నగర్ కాలనీలో జరిగిన యీ నర్సింహా హత్య అనేక హత్యాపరంపరలో ఒకటి అని చెబుతున్నాను. ఇప్పుడు సమస్య ఏమిటంటే—పోలీసు డిపార్టుమెంటులో ఒక భావం నాటుకున్నది. అదేమంటే - మేము లేనిదే ప్రభుత్వం నడవలేదు అని, నిజానికి, ప్రభుత్వం నడవడానికి పోలీసు యంత్రాంగం వుండవలసిందే. కాని, ఏ తప్పులు చేసినా, మా తప్పులను సమర్థించే వారు మంత్రులు అని తప్పు, తప్పులు చేసినా మాపై యాక్షన్ తీసుకునే అధికారం వారికి లేదు - అనే భావం వుంది. క్రింది నుంచి మీదవరకు పోలీసు డిపార్టుమెంటులో యీ భావం నాటుకుపోయింది. తప్పులు చేసిన అధికారులకు శిక్షలు వుంటే, రాజ్యాంగ చట్టం ముందు భారత పౌరులందరూ సమానులేనన్న సూత్రం, ఐ.పి.సి. నిజంగా నేరం

చేసిన పెద్ద పోలీసు అధికారులకు కూడా అప్లయ్ చేస్తే యీ స్థితి వచ్చివుండేది కాదు. దానివలన యివన్నీ జరుగుతున్నాయి. ఇప్పటికైనా దీనికి మార్గమేమిటి? ఇదొక్కటే, ఒక విషయంలో నేను హెచ్చరిస్తున్నాను - కాంగ్రెసు వారి హయాంలో లాకప్పులో ఎన్ని మర్డర్సు జరిగినా న్యాయ విచారణ చెయ్యలేదు, ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ఆర్డర్ చేశారు, అందుకు సంతోషం, అయితే, అదొక ఫార్సుగా తయారయ్యే పరిస్థితి వుంది. వరంగల్లు జిల్లా పసరలో పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరిపించమంటే యింతవరకు జరిపించలేదు. కాల్పులు చేసిన వ్యక్తులు అక్కడనే వున్నారు. ప్రజలతో తెల్ల కాగితాలపై సంతకాలు తీసుకున్నారు. మీరు స్వయంగా స్టేట్‌మెంట్ యిచ్చుకున్నారు; ఇదంతా ఒక నగుబాటు వ్యవహారంగా తయారైంది. ఇక్కడ కూడా అదే విధంగా జరగడానికి వీల్లేదు. మీరు ప్రకటించే న్యాయ విచారణ ఒక స్టంట్‌గా మారిపోనివ్వకండి. ఆ విధంగా దిగజారనివ్వకండి. తీవ్రమైన బాధతో, తీవ్రమైన పదజాలంతో యీ విషయమై చెప్పక తప్పడం లేదు. ఇలాంటి నేరాలు యిక ముందైనా జరగకుండా వుండాలంటే - నేరం చేసిన యీ పోలీసు అధికారులకు - సస్పెన్షన్ లేక ట్రాన్స్‌ఫర్ కాకుండా — ఐ. పి. సి. ని వారికి అనువర్తింపజెయ్యాలి. ఆ విధంగా చేస్తే మిగతా వారికి భయం వుంటుంది. మేము ఎవరం తప్పు చేసినా, యస్.పి.లు కానివ్వండి, డి.సి.పి. లు కానివ్వండి, కమిషనర్సు కానివ్వండి - తప్పులు చేసిన తరువాత మేము రక్షించబడలేము—అనే భావం పోలీసు డిపార్టుమెంటులో వస్తే తప్ప లాభం లేదు. అయితే, ఇటువంటి చర్యలు తీసుకుంటే పోలీసు డిపార్టుమెంటు నిరుత్సాహపడుతుందనే అభిప్రాయ మొకటుంది. నిరుత్సాహపడే సందర్భాలు వేరు, ఇటువంటి సందర్భాలలో నేరం చెయ్యడానికి ఎంకరేజ్ చేసినట్లవుతుంది. నిజంగా న్యాయం కొరకు, ధర్మం కొరకు, సమాజ రక్షణ కొరకు పోలీసులు యిలాంటి పనులు చేస్తే, అప్పుడు యీ విధంగా చర్య తీసుకుంటే అది నిరుత్సాహపరచడమవుతుంది; అటువంటిది కావాలని మేము కూడ కోరము, కాని, ఇది అటువంటిది కాదు. చనిపోయిన వ్యక్తి బలహీనవర్గానికి చెందిన వారు, పోలీసుల దాడులు ఎప్పుడూ బలహీన వర్గాలపైనే జరుగుతున్నాయి. తప్పులు చేసిన లాండ్ లార్డ్సు లాకప్‌లో పెట్టరు, కాపిటలిస్టులను లాకప్‌లో పెట్టరు, అటువంటి వారు లాకప్‌లో వుండరు, మందిని చంపిన వారు, హత్యలు చేసిన ధనికులు యాంటిసిపేటరీ బెయిల్‌పై స్వేచ్ఛగా బయటవుంటారు. ఎప్పటికీ బలహీన వర్గాలపైనేనా యీ విధంగా జరగడం? ఈనాడు సమాజంలో ఆర్గనైజ్డు నేరాలు చేసే గాంగ్‌గా పోలీసు గాంగ్ అన్నది తయారైంది, ఆర్గనైజ్డు అసాసిన్స్, హంతకలు, స్త్రీలను మానభంగం చేసే దుర్మార్గులు - అన్ని రక్షణలు పొందే నేరస్థ జాతిగా వారు తయారై వున్నారు, దీనిని ఖండన చెయ్యడానికి ప్రయత్నించాలి. కాంగ్రెసు వారి ఫక్కీలో పని చేస్తే మీకు లాభకరం కాదని నేను మనవి చేస్తున్నాను.

హోమ్ శాఖామంత్రి (శ్రీ వసంత నాగేశ్వరరావు) :—అధ్యక్షా, గౌరవసభ్యులు తమద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చినటువంటి 10-50 a.m.

విషయాలన్నీ జాగ్రత్తగా పరిశీలించడం జరిగింది. ఒక విషయానికి అందరూ అభినందిస్తారని ఆశించి నిరుత్సాహ పడ్డాను. అందరూ అడక్కముందే పోలీసు లాకప్‌లో నరసింహులుగారి మరణానికి సంబంధించి జుడిషియల్ ఎంక్వయిరీకి వేసినటువంటి ప్రభుత్వ చర్యను తప్పకుండా అభినందిస్తారని అనుకున్నాను

(ఇంటర్‌ప్షన్స్)

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—అడుగకముందు వేయలేదు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—గవర్నమెంటు జుడిషియల్ ఎంక్వయిరీని ప్రకటించడం జరిగింది. హైకోర్టును అడగడం జరిగింది. రిటైర్డు జడ్జి ఎ.డి.వి. రెడ్డి గారిని ఈ సందర్భంలో వారు సూచించడం కూడా జరిగింది. అందుచేత ఇంకొకరకమైన అనుమానానికి దారితీసే పరిస్థితి లేదని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకరు —ఇక్కడ ధర్మ సందేహం కలిగింది. జుడిషియల్ ఎంక్వయిరీ అంటే క్రిమినల్ యాక్టును జరిపిన తరువాత దానిని గురించి ఏమి ఆలోచించారు? పోలీసు స్టేషనులో మర్డరు జరిగింది. దానికి మీ జుడిషియల్ ఎంక్వయిరీకి ఎటాచ్ చేయవద్దు, డిటాచ్ చేయండి.

శ్రీ వసంత నాగేశ్వర రావు —అదే చెబుతున్నాను. జుడిషియల్ ఎంక్వయిరీలో ఎవరు నిందితులు అని తెలిస్తే వారిమీద కఠినమైన చర్య తీసుకొనడానికి ప్రభుత్వం వెనుకాడదు.

(ఇంటర్‌ప్షన్స్)

సభ్యులయొక్క ఆవేశాన్ని నేను అర్థం చేసుకొంటున్నాను. అధ్యక్షా, తమరు చెప్పినట్లుగా నేరం జరిగింది ఫ్యాక్టు కనుక అక్కడున్నటువంటి ఎస్.ఐ.ని డి.సి.పి. గారు సస్పెండు చేసారు. ఆ రోజున డ్యూటీలో లేకపోయినా సర్కిల్ ఇనస్పెక్టరును ట్రాన్స్‌ఫర్ చేశారు.

మిస్టరు స్పీకరు :—మర్డర్ జరిగిన తరువాత సస్పెన్షను అనేది ఉండదు. ఎఫ్.ఐ.ఆర్. ఇశ్యూ అవుతుంది. వారిని అరెస్టు చేస్తారు. వారిని జైలులో పెడతారు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—గౌరవ సభ్యులు చెప్పారు. ఇది కొట్టినదువల్ల లేక అంతకుపూర్వం ఆయనకు దెబ్బలు ఉండడంవల్ల ఏ రకంగా చనిపోయాడో మీకు తెలుసు. ఫోరెన్సిక్ ఎక్స్‌పర్టు రిపోర్టు అందవలసి ఉంది. నేను ఎవరినీ రక్షించడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం లేదు. జుడిషియల్ ఎంక్వయిరీ రిఫరెన్సులో అవన్నీ వస్తాయి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి :—ఎఫ్.ఐ.ఆర్. ఇశ్యూ అయిందా? అయితే ఏ సెక్షను క్రింద ఇస్యూ అయింది? ఎక్యూజ్డు ఎవరు అనేది చెబితే సరిపోతుంది. అది లేకుండా జుడిషియల్ ఎంక్వయిరీ అని సంవత్సరం తరువాత ఎఫ్.ఐ.ఆర్. ఇస్యూ చేస్తే కేసు కాదు.

మిస్టరు స్పీకరు :—ఇంతకుముందు నేను లీగల్ యాస్పెక్ట్సు చెప్పాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి :—మీరు చెప్పినా మంత్రిగారు ఉపన్యాస ధోరణిలో చెబుతున్నారు.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—దురదృష్టవశాత్తు ఈ వేళ జుడిషియల్ ఎన్క్వయిరీ చేయడం వల్ల నిందితులు రక్షించబడుతున్నారు. ప్రజాస్వామ్యంలో జుడిషియల్ ఎంక్వయిరీ వేయాలని ఏదైతే కోరుతున్నామో అది ఈనాడు దుర్వినియోగం చేయబడుతున్నది.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—ఇట్లాగ పోలీసులు తప్పుచేసి ఉంటే వారిని రక్షించే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదని మనవిచేస్తున్నాము. గత శాసనసభలో ఒక విషయం వచ్చినప్పుడు చెప్పాను. విజయనగరంలో రామునివారి గుప్తా కేసులో నిందితుడు అనుకున్న సర్కిల్ ఇనస్పెక్టరును అరెస్టుచేసి బేడీలతో నడివీధిలో తీసుకొని వచ్చి లోపల పెట్టాము. ఈ విషయం మరచిపోవద్దు. ఎవరినీ రక్షించే ఉద్దేశం మాకు లేదు. మహబూబ్‌నగర్‌లో ఒక సర్కిల్ ఇనస్పెక్టరు మానభంగం చేసాడని తెలిస్తే వెంటనే అరెస్టుచేసి బేడీలతో తీసుకొని రావడం జరిగింది. ఈ విషయంలో కూడా మేము వెనుకాడ లేము.

(ఇంటర్‌ప్షన్సు)

వెంటనే కన్సరండు డిసిపిగారు అక్కడున్నటువంటి ఎస్.ఐని సస్పెండు చేసారు. సెలవులో ఉన్నటువంటి సర్కిల్ ఇనస్పెక్టరును ట్రాన్స్‌ఫర్ చేసారు. వెంటనే న్యాయ విచారణ జరిపి అందులో సంబంధమైనటువంటి వారిపైన కఠినమైన చర్యలు తీసుకొనడానికి వెనుకంజ వేయము అని ఈ సభకు హామీ ఇస్తున్నాను.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :—అధ్యక్షా, తమకున్నటువంటి అనుభవంవల్ల తమరు సరిగా పాయింటు అవుట్ చేసిన విషయం ఇది. ఇది డెత్ అని చెప్పడం సమంజసం కాదు. ఇది కస్టడిలో జరిగినటువంటి మర్డరు. మర్డరు అని చెప్పడానికి కారణాలు సస్పిషియన్సు. సస్పిషియన్సు ఎలాగున్నాయో మనవిచేస్తాను. మనీ లెండరుకో ఎవరికో అప్పు ఇవ్వవలసి ఉంటే అవి వసూలు చేసే బాధ్యత పోలీసులకు లేదు. పోనీ దొంగతనం చేసాడనుకోండి. దొంగతనం చేసినా 10 రోజులవరకు కస్టడిలో పెట్టవలసిన అవసరం ఏమి వచ్చింది? ఆయన చనిపోతే నేను స్వయంగా పోయి శవం చూసాను. అన్ని దెబ్బలు ఉన్నాయి. అతని భార్యతో మాట్లాడాను, రాత్రి పూట పంచనామా ఎందుకు చేసారు? ఆయన చనిపోయిన తరువాత ఆయన భార్యను తీసుకొనిపోయి సదాశివపేటలో పెట్టవలసిన అవసరం ఏమి వచ్చింది? జరిగినదేమీ చెప్పవద్దు, నీకు ఇంత డబ్బు ఇస్తామని ఆమెతో చెప్పవలసిన అవసరం ఏమి ఉంది? పిటన్సింటని బట్టి చూస్తే క్లియర్‌గా మర్డరు జరిగింది. మంత్రిగారు అక్కడ అది చేసాము, ఇక్కడ ఇది చేసాము అని చెప్పడం మంచిది కాదు. ఇప్పుడు ఆమెకు 5 వేలరు.లు ఇస్తామని ప్రకటించారు. పోలీసు కస్టడిలో ఎవరినైనా చంపితే 5 వేల రు.లు ఇస్తామని రూలింగు చేయడం మంచి

పద్ధతి కాదు. అందుచేత అధ్యక్షా, తమరు క్లియర్‌గా పాయింటు అవుట్ చేసిన విషయాన్ని ప్రభుత్వం గ్రహించి దానిని మర్డరు కేసుగా రిజిస్టరు చేసి ఎఫ్.ఐ.ఆర్. ఇస్యూ చేసి నిందితులు ఎవరైతే ఉన్నారో వారిని అరెస్టు చేస్తే న్యాయం జరుగుతుంది. లేకపోతే జుడిషియల్ ఎంక్వయిరీలో వారికి సేఫ్ గార్డ్స్ ఇచ్చినట్లుగా పరిణమిస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర :—అధ్యక్షా, ఇంకా చెప్పవలసిన ఫ్యాక్ట్సు చాలా ఉన్నాయి.

మిస్టరు స్పీకరు :— ఈ కేసులో మీరు ఎన్ని ఫ్యాక్ట్సు బైటకు తీసుకొని వస్తే అంత నష్టం జరుగుతుంది.

శ్రీ ఎ. నరేంద్ర:—అధ్యక్షా, పెద్దలు చెప్పినట్లుగా కేసు రాకుండా చేయాలని జుడిషియల్ ఎంక్వయిరీ అనే పరదా వెనకాల పెట్టివేసారు. ఇక అది బైటకు వస్తుందని లేదు. దీనినిబట్టి గవర్నమెంటు యొక్క చిత్తశుద్ధి స్పష్టం అవుతున్నది. అది చెప్పనక్కర లేదు. జుడిషియల్ ఎంక్వయిరీ వేసాము, ఎస్.ఐని సస్పెండు చేసాము అని మంత్రిగారు చెబుతున్నారు కాని మర్డరు చేయబడిందనే విషయాన్ని ఇంతవరకు చెప్పలేదు. జుడిషియల్ ఎంక్వయిరి చేసాము, ఇది గర్వించవలసిన విషయం అని మంత్రిగారు చెప్పారు.

11-00 a.m. మిస్టరు స్పీకరు:—నరేంద్రగారు, ఒక లీడ్ యిస్తున్నాను. అసలు జుడిషియల్ ఎంక్వయిరీ అంటేనే ఫౌల్ ప్లే. ఇంకా దానిలో ఆలోచించవలసిన అవసరం లేదు.

శ్రీ ఎ. నరేంద్ర:—నేను అక్కడే అంటున్నాను.

మిస్టరు స్పీకరు: —గవర్నమెంటు చాలా క్లీన్‌గా వుంది. చిత్తశుద్ధితో వెంటనే ఏ ప్రభుత్వం కూడ యింతవరకు చేయని పని జరిగింది. దానిని మీరు అప్రిషియేట్ చేస్తూ ఫర్దర్‌గా ఏమి చేయాలో చెప్పండి.

శ్రీ ఎ. నరేంద్ర:—అదే మనవి చేస్తున్నాను. జ్యుడీషియల్ ఎంక్వయిరీ అనుమానంగా వుండి వేశారు. జుడిషియల్ ఎంక్వయిరీ వేశారంటే ఏదో ఒక సంఘటన వుంది కాబట్టి వేశారు దానికొరకు సబిన్స్పెక్టరును సస్పెండు చేశారు. నేను అడిగే పాయింటు అక్కడే వుంది. సబిన్స్పెక్టరునే ఎందుకు చేయవలసి వచ్చింది ? ఇనస్పెక్టరు, ఎ.సి.పి.ను ఎందుకు చేయలేదు. సబినిస్పెక్టరుమీద అనుమానం ఎట్లా వచ్చింది ? అది వివరిస్తారా? రెండవది, ఈ యినస్పెక్టరు సంజీవరెడ్డినగరుకు యిన్‌చార్జిగా వున్నారు. అతనికి నగరములో అనేకచోట్ల భూకుంభకోణాలతో ఒక విధమైనటువంటి సంబంధాలు వున్నవి. ఆయన దాదాపు ఎలిగేషన్స్ కావు నేను ప్రూవ్ కూడ చేయగలను-50,60 లక్షల రూపాయల ఆస్తులను సంపాదించాడు. భూకుంభకోణాలలో ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని అక్రమంగా అమ్మకం చేసేవారితో సంబంధాలు పెట్టుకొని, అందువల్ల కేసులో అదికూడ బయటకు రావాలి. ఈ నర్సింహా అనే వ్యక్తి అక్కడ కొన్ని చోట్ల

ఈయనకు అడ్డంపడిన మాట మూడు నాలుగు మాసాల క్రితం జరిగింది. ఆ పగ మీద అతను ఏమి నేరం చేయకున్నా మూడు నెలల తరువాత - ఆ పగను తీర్చుకోడానికి-యీ యినస్పెక్టరు ఆ నర్సింహాంను అరెస్టు చేయించి తాను లీవ్ మీద పోతున్నట్లుగా నాటకం ఆడి, రాత్రి అంతా ఆయనకు కావలసిన ఇంతకాం కొట్టడానికి అక్కడ చేశాడు. ఒక్కరోజు కాదు, 14 రోజులు. శాసనసభ్యులు జనార్ధన్ రెడ్డిగారు, బి.జె.పి. కి సంబంధించిన దత్తాత్రేయగారు, వారిద్దరు అక్కడికి వెళ్ళి అడిగితే దానికి సమాధానం లేదు. ఎ.సి.పి. వున్నారు. శవం వుంది. నేను కూడ వెళ్ళి చూశాను. శవం ముందు ఎ.సి.పి. కూర్చుని వుంటే మేము అడిగితే, శవముతో మాట్లాడుకోండి ఎట్లా చచ్చిందో నాకు ఏమి తెలుసు అని సమాధానం యిచ్చే ఎ.సి.పి. ని వెనుక వేసుకొని వచ్చే ప్రభుత్వాన్ని ఏమని అడుగుమంటారు? దానిలో ప్రభుత్వ చిత్తశుద్ధి కనబడుతున్నది. ఒక పాయింటు, యిక్కడ యినస్పెక్టరుకు సంబంధం లేదా? నిన్ననే గురువారం జరిగింది యీ యిన్సిడెంటు, గురువారంనాడే పట్టుకున్నాము అంటున్నారు. గురువారంనాడు పట్టుకుంటే 14 రోజులు ఎట్లా పోలీసు స్టేషనులో వున్నాడు. దానికి విట్నెస్‌లు వున్నారు. విట్నెస్‌ల పేర్లుకూడ వున్నవి.

మిస్టరు స్పీకరు:- ఆ పేర్లు బయట పెట్టకండి.

శ్రీ ఎ. నరేంద్ర:—అందరికి తెలుసు. ఆ లాకౌటులో వున్నటువంటి యిద్దరు ఐ విట్నెస్‌లు ఎక్కడికి పోయినారు? ఇంతవరకు గాయబ్ అయి వున్నారు. ఆ తరువాత ఆ యిన్సిడెంటు జరిగిన రాత్రికి రాత్రే వెళ్ళి అతని భార్యను, భార్యతో కూడ వున్న ఇద్దరిని నర్సింహ బిడ్డలను వారందరిని తీసుకువెళ్ళి జాగారెడ్డిగారు చెప్పినట్లుగా సంగారెడ్డికి తరలించవలసిన అవసరం ఏమి వచ్చింది?. దేని కొరకు అది చేశారు? అవి అన్ని సవివరముగా బయటకు రావలసిన అవసరం వుంది. హోం మినిస్టరుగారు చెబుతున్నారు, అనేక కేసుల్లో యినస్పెక్టర్లకు బేడీలు వేశామని. ఇందులో స్పష్టంగా కనబడుతున్నది. ఇనస్పెక్టరు, ఎ.సి.పి, సబ్ఇన్స్‌పెక్టర్, పోలీసు జవాన్లు, జమేదారు, ఆ పోలీసు స్టేషనులో వున్నవారందరు కూడ దానికి బాధ్యులే. అందరిని సస్పెండు చేయడం జరుగాలి. ఈ యినస్పెక్టరు, సబ్ఇనస్పెక్టరులకు వెంటనే బేడీలు వేసి లాకప్‌లో పెట్టి మర్డరు కేసులో బుక్ చేసి జైలుకు పంపించవలసిన అవసరంఎంతైనా వుంది. అప్పుడే నిజంగా చిత్తశుద్ధితో పరిశీలిస్తున్నారు పరిష్కారం చేయడానికి అని అనుకోడానికి అవకాశం వుంది. అందుకని జుడీషియల్ ఎంక్వయిరీ వేశాము, బయట వారిని వుంచి కేవలము ట్రాన్స్‌ఫర్ చేశామంటే సమాధానం కాదు. అది పరిష్కారం కాదు ఓంకారుగారు సెలవిచ్చారు, అసలు జ్యుడీషియల్ ఎంక్వయిరీ ఏవిధంగా వుంటున్నది. ఇదే సభలో అన్ని ప్రతిపక్షాల నాయకులు అడిగారు-వరంగల్‌లో జరిగిన సంఘటనకు ప్రభుత్వం సభలో ఒప్పుకొని ఏమి చేసింది? ఇంతవరకు జడ్జి నియామకం జరుగకపోతే ఎంక్వయిరీ ఏ విధంగా జరుగుతుంది, ఏ విధంగా న్యాయం జరుగుతుంది? అందువల్ల కేవలం జ్యుడీషియల్ ఎంక్వయిరి వేశాము, 5,000 రూపాయలు ఎనౌన్స్ చేశామంటే కాదు. అతని

భార్య, పిల్లలను తల్లిని ముఖ్యమంత్రిగారి వద్దకు తీసుకుపోతే ఉపశమనం కొరకు తాత్కాలికంగా అయిదువేల రూపాయలు యిస్తాను పొండి, వారి సంగతి చూస్తాను అని చెప్పి పంపించడం జరిగింది. ఇక్కడ ఒక పాయింటు వుంది. పోలీసు స్టేషనులో జరిగింది అనగానే అన్ని పార్టీలవారు ఏకం అయినారు. వెళ్ళి అడిగారు, ఏమని? జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయండి, వారందరిని సస్పెండు చేయండి అని. పెద్ద నినాదాలు చేయడం జరిగింది, దుకాణాలు బంధు అయిపోయినవి. పెద్ద గొడవ అయిపోయింది. అంతలో వ్యాస్ గారికి తెలిసింది అన్నారు. వ్యాస్ గారు అక్కడికి పరుగెత్తుకొని వచ్చారు. ఏమిటి, పోలీసు స్టేషను ముందు యింత మంది గుమిగూడారు అని రావడం రావడంతోనే నాయకులతో ఎవరితోను మాట్లాడకుండా నేరుగా పోలీసు స్టేషను లోకి పోయి లాఠీ చార్జికి ఆర్డరు యివ్వడం జరిగింది. ఆయన వెంటనే లోపలకు సావకాశం పోలీసులు అందరు లాఠీలు పట్టుకొని బయటకు రావడము జనం మీద విరుచుకుపడడం జరిగింది ఎంతో మందికి దెబ్బలు తగిలినవి. అనేక మంది నెత్తులు పగిలిపోయినవి. రక్తం కారింది నెత్తులు పగిలిపోయిన వారు యింకా హాస్పిటల్‌లో అడ్మిట్ అయి వున్నారు. అక్కడ ఒక మర్డరు జరిగిందని న్యాయం చేయండి అని అడగడానికి పోతే వారి మీద లాఠీ చార్జి చేయడం జరిగింది. ఇంకా దౌర్జన్యం అన్న మాట. ఈ విషయం యింతవరకు ప్రస్తావనకు రాలేదు. దాని మీద ఏమి చర్య తీసుకోబోతున్నారు. డి.సి.పి. వ్యాస్ గారి మీద ఏమి చర్య తీసుకోబోతున్నారు? ఆ డి. సి. పి. ఆ విధంగా వచ్చి ప్రజలను చెదరగొట్టాలనే పేరుతో వారి రక్తాన్ని యింకా కళ్ళ చూడడం మొదలే ఒకతను అక్కడ మర్డరు అయి వున్నాడు, ఆ బాధతో వున్న తల్లి, భార్య, చుట్టాల, బంధువులమీద అందరి మీద లాఠీ చార్జి చేయడం జరిగింది. దాని మీద యాక్షను తీసుకోవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

Dr. Md. Vizarat Rasool Khan (Asifnagar):—This Inspector was previouly in Task Force and there were number of complaints against him that he has beaten the people. People have represented and the M. L. As also have represented against him to the Officials and he was given warnings number of times. Now he has gone to Sanjivareddynagar Circle from the Task Force and there also there are number of complaints. People have made dharnas, strikes and all these things. In spite of that he has not changed his habit. Suspecting that the man would die on that, he has taken leave on that day and the man died. Therefore, his services should be terminated and it is very important. Number of people have given warning number of times including the M. L. As and yet he has not changed his habits. My suggestion is that his services should be terminated so that other people might take a lesson.

Mr. Speaker :—Baga Reddy garu, everybody is anxious. Simple point is the Hon. Minister has stated that there is judicial

enquiry. And there, the people have asked for judicial enquiry irrespective of political affiliations Whether the action taken against the delinquent officer is sufficient or not; what is it; that we are going to discuss now.

శ్రీ యం. బాగారెడ్డి:— అధ్యక్షా, క్వశ్చన్ తమరే అడిగారు, రూలింగ్ కూడ తమరే యిచ్చారు యింతకు ముందు. ఏమంటే This is not death, this is clear murder.

Mr. Speaker.—Do not come to a conclusion now itself. F.I.R. has to be issued, investigation has to take place. We are not here to decide whether it is death or murder.

శ్రీ యం. ఓంకార్ :— అదే జరుగలేదు గదా.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్షా, నేను స్పెసిఫిక్‌గా క్వశ్చన్సు అడుగుతున్నాను. యీ కేసులో ఎఫ్.ఐ.ఆర్. యిష్యూ చేశారా? ఏ సెక్షన్స్ పెట్టారు? ఎవరికి వ్యతిరేకంగా ఎఫ్ ఐ ఆర్ యిష్యూ చేశారు? రెండవది, పోస్టుమార్టం ప్రిలిమినరీ రిపోర్టు వచ్చిందా? మూడవది, పెండింగ్ జ్యుడిషియల్ ఎంక్వయిరీ కల్ప్రిట్స్ మీద సి ఆర్ పి సి ప్రకారం చర్య తీసుకుంటారా? ఇంతకుముందు జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయడం, ఆఫీసర్సు నిర్దోషులని చెప్పడం వుంది. దాని మీద సుప్రీంకోర్టు ఒకటి చెప్పింది. ఏమని? పోలీసు అత్యాచార కేసుల్లో నిర్దోషిత్వాన్ని రుజువు చేసుకోవలసిన బాధ్యతను నిందితులపైననే పెట్టాలని. సుప్రీంకోర్టు ఆవిధంగా సూచించింది. దానికి సంబంధించిన మేరకు లా కమీషన్ కూడా ఎవిడెన్స్ యాక్టును తదనుగుణంగా మార్పుచేయాలనే ఆలోచనకు మీరు ఏమైనా చేస్తారా?

Mr. Speaker :—It is a bigger issue.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— దీనికి లింక్ వుందని అనుకుంటున్నాను. ముందు మంత్రిగారిని రిప్లయి యివ్వమనండి.

Mr. Speaker :—The issue is simple. (Looking to the Home Minister) whether the F. I. R. has been issued and whether the post-mortem report is submitted and what further action is going to take place as far as the crime is concerned, చెప్పండి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఎఫ్ ఐ ఆర్ రిజిష్టరు చేశారు.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి :— ఎవరిమీద.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— చేశారా అంటే చేశామని చెప్పాను. 164/86 క్రైం నెంబరు – 176 సి ఆర్ పి సి క్రింద డెత్ యిన్ పోలీసు కస్టడీ అండర్ సస్పిషన్ అనేదాని క్రింద కేసు రిజిష్టరు చేశారు – అబ్‌నార్మల్ డెత్ క్రింద – ఎఫ్ ఐ ఆర్ చేశారా అంటే చేశాము, ఏ సెక్షను అంటే యీ సెక్షను

పెట్టాము – యు ఎలిసిటెడ్ అన్సర్ ఫ్రంది గవర్నమెంటు – అదే నేను చెప్పాను. ఎఫ్ ఐ ఆర్ రిజిష్టరు చేసాము, ఇంకా పోస్ట్‌మార్టం రిపోర్టు రాలేదు. వారు అడిగినటువంటి విషయం చెప్పాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :—దోషులు ఎవరు ?

Mr. Speaker :—Under Sec. 176 names need not be disclosed. During the course of investigation it will come out.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—జ్యుడిషియల్ ఎంక్వయిరీ జరిగిన తరువాత ఫ్యాక్ట్సు వస్తే దానిమీద చర్య తీసుకుంటాము.

శ్రీ పి. రామచంద్రారెడ్డి :—ఎఫ్ ఐ ఆర్ యిష్యూ చేసారు. నెంబరు ఇచ్చారు, పేరును యిచ్చారు, ఎవరికి వ్యతిరేకంగా అనగానే మళ్లీ ఉపన్యాసంలోకి దిగారు మంత్రిగారు. ఎవరికి వ్యతిరేకంగా యిష్యూ చేశారనేది దయచేసి చెప్పండి, ఎ వన్, ఎ టు ఎవరు ? దొంగతనం అయితే నాట్ నోన్ అని వ్రాస్తారు, అట్లా వ్రాశారా ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :—అవి అన్ని జ్యుడిషియల్ ఎంక్వయిరీలో తెలుతాయి.

( చాలా మంది గౌరవ సభ్యులు లేచి నిలబడిరి )

మిస్టరు స్పీకరు :—అంతమంది లేవవలసిన అవసరం లేదు. We are seized of the matter.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :—ఎఫ్ ఐ ఆర్‌లో వున్న పేరు చెప్పండి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—ప్రభుత్వానికి ఒక రిక్వెస్టు చేస్తున్నాను. ఇబ్బంది ఏమీ లేదు. జ్యుడిషియల్ ఎంక్వయిరీ పెట్టినంతమాత్రాన–దాని గురించి మా అభిప్రాయం చెప్పాము. జ్యుడిషియల్ ఎంక్వయిరీ జరుగుతూ వుంటుంది. మీరు ఎఫ్ ఐ ఆర్ యిష్యూ చేశారు. ఆ ఎఫ్ ఐ ఆర్ ఆధారముగా దానికి సంబంధించిన ఎ వన్, ఎ టు, ఎ త్రి, ఎవరైతే మేము చెబుతున్నామో, వారి గురించి సీరియస్‌గా ఆలోచించి ఆ మర్డరుకు కారకులు మనము అని వూహించినటువంటి వారందరిని వెంటనే అరెస్టు చేయండి-ఎటువంటి వారిని అరెస్టుచేసి జైలులో పెట్టినా అది మర్డరు అని నిర్ధారణ చేసినప్పుడుకదా, కోర్టు జడ్జిమెంటు వచ్చిన తరువాత కదా – అందుని పెండింగ్ జ్యుడిషియల్ ఎంక్వయిరీ మీరు వెంటనే మేము చెప్పినటువంటి సబిన్‌స్పెక్టరును ఆయనకు సంబంధించిన మరో యిద్దరు ఎవరైతే వున్నారో, వారిని అరెస్టుచేసి యీ ఎఫ్ ఐ ఆర్ క్రింద ఆ కేసులో వారిని ప్రాసిక్యూట్ చేయండి. అది జ్యుడిషియల్ ఎంక్వయిరీకి అడ్డు రాదు. ఈ లీగల్ పొజిషన్‌ను మీరు గుర్తించి యాక్షను తీసుకుంటే తృప్తిగా వుంటుంది.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—జ్యుడిషియల్ ఎంక్వయిరీలో ముద్దాయిలు ఎవరనేది తెలిన తరువాత వారి మీద కఠినమైనటువంటి చర్య తీసుకుంటాము.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— అది యిప్పుడు తేలదు.

Mr. Speaker:–You cannot ask for both. జ్యుడిషియల్ ఎంక్వయిరీ కావాలని అడిగారు మీరు.

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి:—పోలీసులకు సంబంధించిన కేసు. పోలీసులు నీటికి న్యాయం జరుగనివ్వరు. విట్నెస్‌లను రానివ్వరు. ఇప్పటికే విట్నెస్‌లను గయబ్ చేశారు.

మిస్టర్ స్పీకర్ :—నర్సింహా రెడ్డి గారు, మన రాష్ట్రీ చట్టాల ప్రకారం, దేశ చట్టాల ప్రకారము పోలీసులు తప్పితే యితరులు యిన్వెస్టిగేట్ చేయడానికి లేదు. పోలీసులే యిన్వెస్టిగేట్ చేయాలి, పోలీసులే చార్జిషీటు ఫైలు చేయాలి. పార్టీస్ తరపున ఒక డిమాండు పెట్టడం జరిగింది జ్యుడిషియల్ ఎంక్వయిరీ కావాలని, దానిని తక్షణమే వేయడం జరిగింది What else do you require now ?

శ్రీ పి. రామచంద్రా రెడ్డి:—సి.ఆర్.పి.సి.కి లిమిటేషన్ యాక్టు క్లాజెస్ వచ్చినవి. ఏ అఫెన్సు ఎన్ని రోజులలో రిజిష్టరు కావాలి, చార్జిషీటు ఎప్పుడు ఫైలు కావాలి అని జ్యుడిషియల్ ఎంక్వయిరీ ఒక సంవత్సరము తీసుకున్న తరువాత అప్పుడు ఎఫ్.ఐ.ఆర్. యిష్యూ చేసే సమస్య వుండదు. ఎక్యూజ్డ్ పేరు వ్రాసే సమస్య వుండదు. లిమిటేషను లోపల జరుగాలంటే ఎక్యూజ్డ్ పేర్లతో ఎఫ్.ఐ.ఆర్. యిష్యూ చేయమనండి.

మిస్టర్ స్పీకర్ :—మర్డర్ కేసులో లిమిటేషను లేదు. మీకు తెలుసు, నాకు తెలుసు. Any time it can be done.

శ్రీ పి రామచంద్రా రెడ్డి :—లేటెస్ట్ ఇన్ఫర్మేషన్ ప్రకారం యిన్ని రోజులలో ఎఫ్.ఐ ఆర్. యిష్యూ కావాలని, చార్జిషీటు ఫైలు చేయమని, ఫైనల్ రిపోర్టు యివ్వమని, అమెండ్ యాక్టు సి. ఆర్. పి. సి.కి ప్రిస్క్రయిబ్ చేశారు.

Mr. Speaker :–That F.I.R. is sufficient to initiate criminal proceedings.

శ్రీ పి. రామచంద్రా రెడ్డి :—ఎక్యూజ్డ్ పేర్లు వ్రాయకుండా ప్రొసీడ్ అవుతామంటే వీలు లేదు. నాట్ డిటెక్టెడ్, నాట్ నోన్ అని వ్రాశారా ? ఏమని వ్రాశారు ?

మిస్టర్ స్పీకర్ :—ఆల్రెడీ యిష్యూడ్.

శ్రీ పి. రామచంద్రా రెడ్డి :—ఎఫ్. ఐ. ఆర్. ను యిష్యూ చేయమనండి. కేసు రిజిష్టర్ చేయాలి గాని అట్లా షీల్డ్ చేయడం మంచిది కాదు.

శ్రీ మహమ్మదు జానీ :—అధ్యక్షా, ఈ కేసులో డి.ఎస్.పి, ఎ.సి.పి. తమ వంతు పాత్రను వహించడం కొరకు మోసం చేయడం కొరకు తప్పు దోవ పట్టించడం కొరకు

నిర్వహించడం జరిగింది. అంతే గాకుండా నిర్దాక్షిణ్యంగా పోలీసు స్టేషనుకు న్యాయం అడగడానికి వెళ్ళిన ప్రజలపైన లాఠి చార్జి చేయమని ఆర్డరు యిచ్చిన ఎ.సి.పి., డి.సి.పి. ల మీద ఏమి చర్య తీసుకుంటున్నారు ? రెండవది, అర్ధరాత్రి వెళ్ళి రూల్సుకు వ్యతిరేకంగా పోస్ట్‌మార్టం కొరకు ఆర్డరు వేసిన అధికారులమీద ఏమి చర్యలు తీసుకున్నారు ? పంచనామాకు పోస్ట్‌మార్టంకు ఆర్డరు వేసిన అధికారుల మీద ఏమి చర్య తీసుకున్నారు ? నర్సింహా భార్యను ఎవరికి తెలియకుండా అన్యాయంగా సంగారెడ్డికి తీసుకువెళ్ళిన పోలీసు అధికారుల మీద ఏమి చర్య తీసుకుంటున్నది యీ ప్రభుత్వం అని అడుగుతున్నాను. దానికి సమాధానం చెప్పించండి.

Mr. Speaker :—I will get you the answer. Please sit down.

శ్రీ కుడిపూడి ప్రభాకర రావు :—ఒక గౌరవ సభ్యులు అడిగిన దానికి ఇన్ఫర్మేషన్ యివ్వకుండానే మరొకరు మాట్లాడడానికి అవకాశం యిస్తే ఎట్లా? చచ్చిపోయిన వ్యక్తి భార్యను సంగారెడ్డికి తీసుకుపోవలసిన అవసరం ఏమిటి ? దానికి సమాధానం ఏమిటి ?

Mr. Speaker :—Mr. Prabhakar Rao, that means I should not hereafter hear others. I will keep quiet and you go on like that....

(Interruptions)

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :— ఆయనను కాదని యింకొకరిని మాట్లాడనిస్తే ఆయన గౌరవం ఏమిటి ?

మిస్టర్ స్పీకర్ :—కాంప్రహెన్సివ్‌గా జవాబు చెప్పిస్తాను. You come to my rescue. How am I to complete the business. I said that I will get the answer. You must bear with me. Mr. Prabhakar Rao and others need not teach me all these things.

11-20 a.m. శ్రీ పి. వెంకటపతి :—అధ్యక్షా, నాకు న్యాయశాస్త్రం తెలియదు. ఒక చాకు మామిడి కాయను కోసుకొనడానికి పనికి వస్తుంది, మనిషిని పొడిచి చంపడానికి పనికివస్తుంది. న్యాయ విచారణ ముద్దాయి మీద కేసు పెట్టడానికి పనికి రావాలి తప్ప ముద్దాయిలను రక్షించడానికి పనికివచ్చే విధంగా ఉండకూడదు. కొన్ని సందర్భాలలో కొట్లుకుంటారు, హత్యలు జరుగుతాయి. అక్కడ న్యాయ విచారణ చేస్తున్నారు. అటువంటి సందర్భాలలో, న్యాయ విచారణలో ముద్దాయి తేలేవరకు హత్య కేసు రిజిస్టరు చేయకుండా ఉంటున్నారా ? అట్లాగ ఉండడం లేదు. అయినప్పుడు ఈ సందర్భంలో న్యాయ విచారణ పూర్తి అయ్యే వరకు అని ఎందుకు అంటున్నారు ? పోలీసు స్టేషనులో చనిపోయినప్పుడు పోలీసు ఆఫీసరులనే ముద్దాయిలుగా చేయడానికి న్యాయ శాస్త్రంలో ఏమి ఆటంకం వచ్చింది ?

(శ్రీ) వసంత నాగేశ్వరరావు:—డి.సి.పి గారు, ఎ.సి.పి. గారు ఉన్నప్పుడు లాఠీ ఛార్జి జరిగిందని కొంతమంది గౌరవ సభ్యులు చెప్పారు. వాస్తవంగా పోలీసు స్టేషనుకు వచ్చినటువంటి జనం ఫర్నిచరును ధ్వంసం చేయడమే కాకుండా, అద్దాలు పగల గొట్టడమే కాకుండా *** అల్లరి చేయడంతో ఆ సిట్యుయేషనును కంట్రోలు చేయడానికి కొంత యాక్షను తీసుకున్న మాట నిజమే. శవ పంచనామా రాత్రిపూట చేయవచ్చా అని గౌరవ సభ్యులు అడిగారు. లైట్సు ఉంటే రాత్రిపూట కూడా శవ పంచనామా చేయవచ్చునని మనవిచేస్తున్నాను.

(ఇంటర్రప్షన్సు)

(శ్రీ) కుడిపూడి ప్రభాకరరావు :— రాత్రిపూట లైట్సు ఉంటాయని గ్యారంటి లేదు. మంత్రిగారు మిస్‌లీడ్ చేస్తున్నారు.

(ఇంటర్రప్షన్సు)

(శ్రీ) పి. జనార్ధనరెడ్డి :—ఎ.సి.పి. మీద క్రిమినల్ కేసు పెట్టండి.

(Interruptions)

Mr. Speaker :—I must maintain the decorum and dignity of the House. What you expect is the result. That result I may not get.

(శ్రీ) నాయని నరసింహా రెడ్డి:—అక్కడున్నటువంటి జనం ఇలిసిట్ లిక్కరు త్రాగి అల్లరి చేసారని మంత్రిగారు చెప్పిన మాటలను విత్ డ్రా చేసుకోమనండి.

(ఇంటర్రప్షన్సు)

(శ్రీ) పి. వెంకటపతి :—న్యాయ విచారణలో పోలీసు ఇన్‌వాల్వు అయితే ఒక పద్ధతి, పోలీసు ఇన్‌వాల్వు కాకపోతే ఇంకొక పద్ధతి ఉందా ?

మిస్టరు స్పీకరు :— మీ కన్నా ముందే నేను అడిగాను. అందులో అనుమానం లేదు.

(శ్రీ) పి. వెంకటపతి :—కాని మంత్రిగారినుంచి జవాబు లేదు కదా ?

మిస్టరు స్పీకరు :—నేను జవాబులు అడగడం బాగుండదు కదా ?

(శ్రీ) పి. వెంకటపతి :—నేను జవాబుకోసం అడిగాను. అడిగినప్పుడు వారు సమాధానం చెప్పాలి కదా ?

(ఇంటర్రప్షన్సు)

మిస్టరు స్పీకరు :— ఇది సీరియస్ మాటరు కనుక డైల్యూట్ చేయవద్దు.

(శ్రీ) పి. వెంకటపతి :—సామాన్య ప్రజలు కొట్టుకున్నప్పుడు ఎవరైనా చనిపోతే న్యాయ విచారణ జరిపిస్తున్నారు. అప్పుడు న్యాయ విచారణ పూర్తి

*** Expunged as ordered by the Chair.

అయ్యేవరకు హత్య కేసులు పెడుతున్నారా లేదా? ఈ సందర్భంలో న్యాయ విచారణ పూర్తి అయ్యేవరకు ఎందుకు ఆగాలి? వీరికి, వారికి మధ్య న్యాయ శాస్త్రంలో ఏమైనా తేడా ఉందా?

మిస్టరు స్పీకరు :—దానికి మంత్రిగారు సమాధానం చెప్పనక్కర లేదు. చట్టాలు మా ముందు ఉన్నాయి మనకు అన్ని విషయాలు తెలుసు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—అధ్యక్షా, ఇందులో ఏమి చెప్పాలి?

మిస్టరు స్పీకరు :—వారు ఒక విషయం అడుగుతున్నారు. పోలీసు వారికి ఒక చట్టం వర్తిస్తుందా? సామాన్య జనానికి ఒక చట్టం వర్తిస్తుందా అని అడుగుతున్నారు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఇందులో ఎఫ్ ఐ ఆర్ పెట్టడం జరిగింది. రేపు న్యాయ విచారణలో దోషులెవరో తేలిన తరువాత వారిపైన కఠినమైన చర్య తీసుకొనడం జరుగుతుంది. విచారణలో వాస్తవాలు వచ్చిన తరువాత తప్పకుండా యాక్షను తీసుకుంటాము. నేను ఎవరిని శిల్డు చేయవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— గౌరవ సభ్యులు చాలా క్లియర్ గా అడిగారు. నార్మల్ గా ఇటువంటి కేసులలో విచారణ జరిపి నిందితులు ఎవరు అని తేల్చేది కోర్టు. అది తేల్చకుండా అక్కడున్నటువంటి పరిస్థితులనుబట్టి ప్రైమా ఫేసీ కేసు ఉందని అరెస్టు చేస్తారు. అరెస్టు చేసిన కేసులన్నీ ప్రూవ్ కాకపోవచ్చు. ఆ పద్ధతి నార్మల్ గా ఉంది. అదే పద్ధతిని ఈ కేసులో కూడా అవలంభిస్తారా అని సభ్యులు అడుగుతున్నారు; లేకపోతే దీనికి ఏమైనా యార్డ్ స్టిక్ ఉందా? సర్ కంస్టాన్షియల్ ఎవిడెన్సు బట్టి కేసు రిజిష్టరు చేస్తున్నారు. చేసి ప్రాసిక్యూట్ చేస్తున్నారు. అదే యార్డ్ స్టిక్ ఇక్కడ కూడా అవలంభిస్తారా లేదా? సర్ కంస్టాన్సెస్ అన్నీ క్లియర్ గా కనిపిస్తున్నాయి. వారి ఇన్ వాల్వ్ మెంటు లేకపోతే వారి భార్యను తీసుకొనిపోయి సంగారెడ్డి, సదాశివపేట త్రిప్పవలసిన అవసరం ఏమి ఉంది? రాత్రిపూట పంచనామా చేయవలసిన అవసరం ఎందుకు వచ్చింది? ఇవన్నీ చేయకుండా క్లియర్ గా ఇట్లాగ జరిగిందని అంటే సస్పిషన్ వచ్చేది కాదు. సస్పిషియస్ సర్ కంస్టాన్సెస్ లో జరిగింది కనుక, సర్ కంస్టాన్షియల్ ఎవిడెన్సు పూర్తిగా ఉంది కనుక ఇతర కేసులలో ఏ స్టెప్పు తీసుకుంటారో ఆ స్టెప్పే తీసుకుంటారా లేకపోతే వేరే యార్డ్ స్టిక్ తీసుకుంటారా?

Mr. Speaker :—Let him have legal opinion.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:— అధ్యక్షా, మీరు హోం మినిస్టరు గారికి డైరక్షను ఇచ్చారు. దానికి జవాబు వస్తుందని అనుకున్నాను, కాని రాలేదు. ఈ జుడిషియల్ ఎంక్వయిరి టరమ్సు ఆఫ్ రిఫరెన్సులో whether the Sub Inspector and the Circle Inspector of Police are responsible for the death అనేది ఉందా లేదా?

అతను పోలీసు స్టేషనుకు ఏ కేసుతో వచ్చాడు, ఏ విధంగా చనిపోయాడు అనే విషయాలు చెప్పండి.

Mr. Speaker:—That is why your question should have come much earlier. జుడిషియల్ ఎంక్వయిరీ గురించి ఎవరూ అడగలేదు. It is for the first time Mr. Vidyasagara Rao has asked .what is the terms of reference of the Judicial enquiry.

శ్రీ ఎ. నరేంద్ర :–మంత్రిని వివాలు చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ :— ఆయన చెప్పవలసింది అంతా చెప్పారు - ఇంకా ఏం చెప్పమంటారు? 11-30 a.m

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఈ కేసులో సంజీవరెడ్డినగర్ పోలీస్ స్టేషనులో నరసింహులు హత్యకు దారితీసిన circumstances ; to find out the circumstances leading to the death of Mr. Narasimhulu ; అని ఉంది. అట్లానే కాకుండా – To identify the persons responsible for this. అనేది కూడా టరమ్స్ ఆఫ్ రిఫరెన్సులో ఉంది అట్లానే లేప్సెస్ ఏమన్నా ఉన్నాయా అక్కడికి తీసుకువచ్చిన దానిలో అని టరమ్స్ ఆఫ్ రిఫరెన్సులో ఉంది.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు :— ఎవరి విషయంలో ?

Mr. Speaker :— The terms of reference is very comprehensive and detailed. It covers everybody.

Sri Vasantha Nageswara Rao :—It includes everybody.

శ్రీ జె. సి. దివాకర్ రెడ్డి (తాడిపత్రి) :— ప్రతి జుడిషియల్ ఎంక్వయిరీలో ఇవే టరమ్స్ ఆఫ్ రిఫరెన్సు అడుగుతున్నారు – రిపోర్టు తెప్పించుకుంటున్నారు - ఏమి చర్య తీసుకుంటున్నారు ? ఎన్ని సంవత్సరాలకు తీసుకుంటున్నారు ? 176 సెక్షను క్రింద - ఎల్లనూరు పోలీసు స్టేషనులో ఒక ఎస్.ఐ. ఒకరిని చంపాడు అని వస్తే మెజిస్ట్రియల్ ఎంక్వయిరీ చేశారు, ముద్దాయి నేరస్తుడని తేలింది. తరువాత సి.ఐ.డి. ఎంక్వయిరీ వేశారు, అందులో కూడా అదే తేలింది. కానీ ఇప్పుడు అతను ఉద్యోగం చేస్తున్నాడు. కనుక మీరు ఎంక్వయిరీ వేయడం కాకుండా - డైరక్టుగా సెక్షన్ 302 క్రింద కేసి చేయాలి తప్ప 176 సెక్షను క్రింద కేసి లాభం లేదు, అసలు ఎంక్వయిరీ కమిటీ ఎందుకో మాకు అర్థం కావడం లేదు.

శ్రీ ఎ. నరేంద్ర :—చర్చ జరిగింది – వివరాలు బయటికి వచ్చాయి. కానీ అందరికీ ఆందోళనతో కూడిన విషయం – ఆ సి.ఐ.ని ఎ.సి.పి.ని అక్కడ నుంచి పంపడానికి వెంటనే చర్య తీసుకుంటారా సమాధానం చెప్పాలి. ఏమి చర్య తీసుకుంటారు చెప్పండి ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అధ్యక్షా, తమకు నేను చెప్పాను—జుడిషియల్ ఎంక్వయిరీలో ఉంది. సదాశివపేట తీసుకువెళ్లారని, పోలీసు ఎక్సెస్ చేసిందని అంటున్నారు. మా పోలీసు ఉన్నతాధికారితో ఎంక్వయిరీ చేయించి, తప్పక చర్య తీసుకుంటాను.

శ్రీ ఎ. నరేంద్ర :— ఇదే సి.ఐ. విషయంలో హోమ్ మంత్రి ఇదివరిలో ఇన్‌వాల్వ్ అయ్యారు. ఇదే ఇన్స్‌పెక్టర్ అశోక్ సింగ్ 45 రోజులు ఇల్లీగల్‌గా ఒకరిని అరెస్టు చేశాడు మేము కమీషనర్‌కు, డి.జి.పి.కి చెప్పాము. అది మంత్రి ప్రిస్టేజిగా తీసుకుంటే—45 రోజుల తరువాత ఆ అబ్బాయి బయటికి వచ్చాడు. మంత్రి హామీ ఇచ్చారు ఆ ఇన్స్‌పెక్టరును సస్పెండ్ చేస్తామని అటువంటి వారిని వెనక వేసుకు వస్తున్నారంటే ఇందులో ఏదో బంధుప్రీతి ఉన్నదనే అనుమానం వస్తున్నది.

మిస్టర్ స్పీకర్ :— మళ్లీ మీరు ఆ షుగర్ ఫ్యాక్టరీ దగ్గరికే వచ్చారు.

శ్రీ ఎ. నరేంద్ర :— మీరు అలా అనడం సరైంది కాదు.

మిస్టర్ స్పీకర్ :— లీగల్‌గా వాస్తవాలు అన్నీ బయట పెట్టడం జరిగింది—ఇంకా ఏమి కావాలి ?

శ్రీ ఎ. నరేంద్ర :— తమరు ఆ కుర్చీలో కూర్చుని అట్లా మాట్లాడటం బాగాలేదు. షుగర్ కేన్ అని నా మీద ఎందుకు ఆరోపణ చేస్తున్నారు ? చల్లపల్లి షుగర్ ఫ్యాక్టరీ విషయంలో నేను చేసిన ఆరోపణ తప్పు అని మీరు ఎట్లా అంటున్నారు ? మీరు ఏవిధంగా సభ్యుడి మీద ఆరోపణ చేస్తున్నారు ? షుగర్ కేనుకు మర్డర్‌కు సంబంధం ఏమిటి ?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ :— మీ మీద ఉన్న చనువు కొద్దీ అన్నాను—లైటర్ వీన్‌లో తీసుకోండి—మిమ్మల్ని నొప్పించడానికి అనలేదు.

శ్రీ ఏ. నరేంద్ర :— చల్లపల్లి గురించి నేను మాట్లాడింది వాస్తవం—ఇప్పుడు కూడా చెపుతాను.

మిస్టర్ స్పీకర్ :— నేను తప్పు చెప్పారు అనలేదు—ఇక ముందు అలా.....

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ప్రతిదానికి బంధుప్రీతి అని అంటకట్టడం మంచిది కాదు. ప్రభుత్వానికి బంధువులు వర్గాలు ఉండవు. ఇలా అనడం ఆయనకు అలవాటు అయింది.

(ఇంటరప్షన్స్)

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— అధ్యక్షా, మీరు డైరక్షను ఇవ్వండి

మిస్టర్ స్పీకర్ :— హౌసులో డైరక్షను ఇవ్వడం జరగదు.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— ఇందులో ఆల్ సర్కమ్‌స్టాన్షియల్ ఎవిడెన్సు కన్‌క్లూజివ్‌గా ఉన్నట్లు తెలుస్తున్నది. అర్థం అయ్యేది ఏమంటే - పోలీసు కస్టడీలో పోలీసులు కొట్టడంవల్ల చచ్చిపోయాడు అని, మంత్రికి అధికారులు ఏమి రిపోర్టు ఇచ్చారో గానీ పోలీసు శాఖలో ఇటువంటివి ఎక్కువగా ఉంటుంది. మేము ఆశించింది-ఇటువంటి సంఘటనలు ఇకముందు జరగకుండా - ఎఫ్.ఐ.ఆర్. జారీ చేసి, వారు నిందితులు కాకపోతే-ఎవరు తప్పు చేశారో వారిని ప్రాసిక్యూట్ చేయమని మా వాదం. ప్రభుత్వం ఒప్పుకోలేదు కాబట్టి శ్రీ ఎ ప్రొటెస్టుగా - శాంతియుతం — ఏజిటేట్ చేసేవారిని సారావాళ్లు. . . . .

శ్రీ వసంత నాగేశ్వరరావు :— గౌరవ ప్రతిపక్ష నాయకులు అర్థం చేసుకోలేదు-లాఠీ చార్జి ఎందుకు చేశారు అని చెప్పారు.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— చనిపోయిన వారి బంధువుల పైన కూడా లాఠీ చార్జ చేశారు జుడిషియల్ ఎంక్వయిరీ వేశాము అనేదానిలో పోలీసులను రక్షించాలనే ప్రయత్నం ఉందని మా అభిప్రాయం. ఇందుకు నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెసు-ఐ పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— శాంతి భద్రతలు రక్షించవలసిన పోలీసులే శాంతి భద్రతలను భక్షించే పద్ధతి చేస్తుంటే-అటువంటి పోలీసు విధానం మీద శాసన సభలో ఇంత చర్చ జరిగినా - ప్రభుత్వం వారి మీద చర్య తీసుకోడానికి అంగీకరించనందుకు నిరసనగా మేము కూడా వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ. పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ ఎం. ఓంకార్ :—అధ్యక్షా, ఇది చాలా దారుణమైన సంఘటన. 11-40 a.m
పోలీసు లాకప్‌లో యిది ఉద్దేశ్యపూర్వకంగా జరిగిన హత్య. ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న మొండి వైఖరికి నిరసనగా మా పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాను.

( సభ నుంచి వాకౌట్ చేయడం జరిగింది )

శ్రీ బి. వెంకటేశ్వరరావు:—అధ్యక్షా, ప్రభుత్వం, మర్డర్ జరిగిందనే విషయం రుజువవుతున్న సందర్భంలో కనీసం ఆ కల్‌ప్రిట్స్ మీద కేసు పెట్టడానికి నిరాకరించి మొండి వైఖరి అవలంభించినందుకు, పోలీసులు వివక్షాకారహితంగా అనేక కార్యక్రమాలు జరుపుతున్నందుకు దీనికి నిరసనగా మా పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాను.

( సి.పి ఎమ్. పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేయడం జరిగింది )

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— అధ్యక్షా, మంత్రిగారు యిది కేవలం ప్రతిపక్షాల సమస్యగా భావించినారు. ఇది మొత్తం రాష్ట్రం యొక్క శాంతి

భద్రతలు గురించి దీనిని చర్చకు తీసుకొని వచ్చినాము. దీనిని బాధ్యతారహితంగా మంత్రిగారు సమాధానంతో కప్పిపుచ్చినారు. అంతే కాకుండా మేము ఆ హత్యకు వ్యతిరేకంగా నినాదాలు చేసి పోలీసు స్టేషన్‌లో న్యాయం జరగాలని పోరాడినాము. ఈనాడు రాష్ట్రంలో శాంతిభద్రతలకు రక్షణ లేకుండా ఉంది యీనాడు పోలీసులు విచక్షణారహితంగా పోలీసు స్టేషనులో కొడుతున్నారు. అంతే కాకుండా హోమ్‌మంత్రిగారు పోలీసువారి మీద యే చర్య అయినా తీసుకోవడానికి భయపడుతున్నారు. అటువంటప్పుడు వారు యే విధంగా రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడగలరు? అంతే కాకుండా హోమ్ మినిష్టరుగారు యే పోలీసు స్టేషన్‌కు పోయినా వారు కూడా సక్రమంగా తిరిగి వస్తారనే ఆశ కూడా నాకు లేదు. ఈ సంఘటనలో సర్కిల్ యిన్స్‌పెక్టర్ రత్నగిరి, మరియు సబ్ యిన్స్‌పెక్టరు పైన మర్డర్ కేసు పెట్టడంలో చట్టబద్ధంగా యెటువంటి అవాంతరాలు లేవు. అయినప్పటికీ వారి మీద కేసు పెట్టడానికి నిరాకరిస్తూ కేవలం జుడీషియల్ ఎంక్వయిరీకి ప్రయత్నం చేయడానికి వ్యతిరేకంగా మా పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాను.

( బి.జె.పి. పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేయడం జరిగింది )

శ్రీ నాయని నర్సింహారెడ్డి:—మర్డర్ కేసులు బయట జరిగితే పోలీసులు అసలు సంబంధం లేనివారిని ఆ కేసులో యిన్‌వాల్వ్ చేసి కోర్టుకు పంపిస్తారు. కాని యిక్కడ సంజీవరెడ్డినగర్ పోలీసు స్టేషనులో ఆ కస్సరన్ను సర్కిల్ యిన్స్‌పెక్టర్, సబ్ యిన్స్‌పెక్టర్ చిత్రహింస చేసినట్లు ఎవిడెన్స్ ఉన్నా కాని వారి మీద మర్డర్ కేసు పెట్టి వారిని జైలుకు పంపక పోవడం చాలా అన్యాయం. దీనికి పొలిటికల్ కార్యకర్తలు వచ్చి డెమాన్‌స్ట్రేషన్ చేస్తే, అక్కడ * * * చేసినారని హోమ్ మినిష్టర్‌గారు ఆ మాటలు వాడినారు. దీనిని సీరియస్‌గా....

శ్రీ వసంత నాగేశ్వరరావు:—నేను ఆ మాటలు వాడలేదు.

Mr. Speaker:—Expunged those remarks.

( జనతాపార్టీ సభ్యులు సభనుంచి వాకౌట్ చేసిరి )

شری ابراهیم بن عبداللہ مسقطی ۔۔ میں گذارش کرتا ہوں کہ اس سے پہلے بھی اس انسپکٹر مسٹر رتنا گیری جو ٹاسک فورس میں تھا اس وقت بھی ایک لڑکے کو بری طرح مار پیٹ کی تھی اس وقت میں نے ہوم منسٹر صاحب سے نمائندگی کی تھی ۔ اس وقت ہوم منسٹر صاحب نے کہا تھا کہ یقینا انکوائری کراؤنگا اور انسپکٹر کے خلاف کارروائی کرونگا ۔ لیکن آج تک انکے خلاف کوئی کارروائی نہیں کی گئی ۔ یہ انسپکٹر حکومت کا نور نظر ہے حکومت اس انسپکٹر سے جو چاہے کام لیتی ہے ۔ اسلئے حکومت اسکے خلاف کوئی کارروائی کرنا نہیں چاہتی ۔ جبکہ تھانہ کے اندر ایک آدمی کا قتل ہوا ہے اسکے بعد بھی ہوم منسٹر صاحب اس

*** Expunged as ordered by the Chair.

انسپکٹر کو حوالہ کیا کہ انچارج ہوتا ہے معطل نہیں کرتے ہیں۔ اصل مجرم کو جو اس تھانہ کا انچارج ہے اس پر کوئی کارروائی نہیں کرتے ہیں۔ آج بھی ۱۰ ۱۰ اور ۵ روز تک لوگوں کو حوالات میں رکھتے ہیں اور مار پیٹ کرتے ہیں اس کے خلاف ہم اور میری پارٹی واک آؤٹ کر رہے ہیں۔

శ్రీ జి. నర్సయ్య (ఎల్లందు).— అధ్యక్షా, ఈ దుర్ఘటనకు వ్యతిరేకంగా, దీనికి సంబంధించిన అధికారులపైన చర్య తీసుకోనందుకు నిరసన తెలియచేస్తూ మా పార్టీ తరఫునుంచి కూడా వాకౌట్ చేస్తున్నాము.

( వాకౌట్ చేయడం జరిగింది )

re : Closure of Private Schools on 14–7–1986.

Mrs. M. Godfrey :— Mr. Speaker, Sir. I rise to speak on behalf of Minority Institutions which have been put to unwanted pressures. Our Schools have been following the G.O. issued in the year 1976 fixing the fees at Rs. 25 for Primary Schools, Rs. 30 for Middle and Rs. 35 for High Schools. In the year 1985, the Government had made another change and fixed the slab at Rs. 30, Rs. 40, and Rs. 50 respectively. As you know, the standards of our Schools are second to none, in the country. It is because, we are maintaining very good standards, very good buildings, very good laboratory equipment, library and other facilities are found in our schools. Every School is having the facilities of drinking water, toilets, etc. So, every one prefers to have admissions in our Schools. But, at the same time, I am sorry to say that the Government Schools are not only in bad condition ; but in terrible conditions. Last time, when I was M.L.A., I had gone on inspection to some of the Government Schools. When I was walking through a Government School, we saw the roof of the class room of that School was falling. At that time the children were playing outside the building. If that was the position of the Government School Buildings, how many parents would like to send their children to such Schools ? In Government Schools, there will not be any facilities of Drinking water and Toilets. I request the Education Minister to visit the School just adjacent to my house at Hanuman Tekdi. That is Hanuman Tekdi High School. Children are sitting on the floor rubbing their shoulders and knees. There are no mats on the floor, no toilets ; boys are wondering outside and the girls have to go outside. No room for Headmaster and Teachers. The rooms and the building are in a dilapidated condition. Which parent will take risk of sending their children to this kind of school buildings? I am sure, either the Officers of the Education Department or the Minister would send their children to such Government Schools' Some people asked "what percentage was given to the Minority children in your institutions?" We cannot fix percentage to the children. 11-50 a.m.

The Education has to be thrown to every citizen. Every citizen has got right to educate his children. The parents have responsibility to educate their children but not the Government. The Government may be responsible to see as to what type of education is carried out in a right manner, in the Schools. Every parent has got Constitutional and human right to educate their children. No parent would send their children to Government Schools which are in our State, I am sorry to state this ; but I am not referring to all Government schools; there are exceptions like Nampally High School and other Schools having their own reputation. They are not set up by the State Government ; they are set up some years back by the foreigners. Our Schools are having history of 100 years. Most of the great people come from our Christian Schools and I am proud of it. Most of our National Leaders, for example, late Dr. Zakir Hussain was from our All Saints School ; Member of the Planning Commission was the student of our Grammar School. Because of the criticism made by the Hon. Education Minister on our Schools, which is unfair, our Schools took a Resolution to go on one day protest strike.

It is said that the recognized schools would be controlled by Government. The recognized schools are not taking Aid. They have an Advisory Body. I request the Hon. Minister to set up one Supreme Advisory Committee in each District to look after the needs of the Minority Schools instead of setting up an Advisory Body or Council for each School. Instead of setting up an Advisory Board for each School, one Board like I. S. C. Board at Delhi for all the Schools in the country, may be set up. Each District can have an Advisory Board or Committee to go into the working of all the private schools. I will make a fervant request to our Hon. Education Minister, i. e., if any Schools are found making mistakes, take deterrent action against those Schools and we are not against to take action on them. Those Managements and Schools which deserves punishment should be punished.

I would also request the Hon. Minister for the Education or the Education Department to very carefully examine those applications which were submitted by Mushroom Private Schools, which are giving a very bad name to our Schools. Those Schools will be therefor 2 to 4 years and they are not having any local stand or reputation Those Private Schools are not having good buildings, furniture, library, Laboratory etc. They may be running on acommercial lines. But our Schools are running for more than 100 years and our Schools are having good buildings, laboratories, libraries and other facilities. The services of the Missionaries in education, their work for the people in

our Country and in our State and their sacrifices deserves to be commended by everybody.

(Bell)

I must say that they deserve credit because they are doing voluntary services and work to everybody. I am sure, we cannot restrict our Schools either to Christians, or to Muslims, or to Sikhs, or to Parsies, which are minorities. Whether the children are minority or non-minority, it is our duty to give education to all children who deserves it. I would request our Hon. Education Minister to make a statement on the particular remarks passed recently on the Minority Schools. I do not want to repeat them. I would only say one sentence which I read in News Papers Our Minister passed remarks that these private schools are only money spending shops. I do not think it is correct. They are not so. If that is so, why thousands of people are now standing on long queues for admission in our schools? Our schools are second to none in the country. I can assure that anybody who would really get into our schools would know the facts. In regard to taking over of private schools, I spoke to our late Prime Minister Smt. Indira Gandhiji, who was acclaimed by one and all. When I asked her to take over our Schools, she said: "Mrs. Godfrey, when the Government cannot manage their own schools, what is the use of taking your schools" That is a very good comment.

(Bell)

I Thank you very much for giving me this opportunity. Thank you.

(శ్రీ) వి. రాంభూపాల్ చౌదరి :-- అధ్యక్షా, కొన్ని మైనారిటీ ఇనిస్టిట్యూషన్సు సేవా దృష్టితో పని చేస్తున్నాయి. వాటిని అభినందించక తప్పదు. 80 పర్సెంటు మైనారిటీ ఇన్‌స్టిట్యూషన్సు మైనారిటీస్ సంబంధించినటువంటి వేరే క్లాస్‌కు సంబంధించిన వ్యక్తులు వాటిని వ్యాపార సంస్థలుగా నడుపుతున్న విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తేక తప్పదు. ఈ విషయంలో ప్రభుత్వాన్ని నిందించక తప్పదు. ప్రభుత్వము నిర్వహిస్తున్న స్కూల్సు స్థితిగతులు చూస్తే చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. ప్రభుత్వ స్కూల్సులో ఎంతమంది యం. ఎల్. ఏ.లు వారి వారి చిల్డ్రెన్ చదువుతున్నారో మనకు అర్థము అవుతుంది. ఎడ్యుకేషన్‌ను వ్యాపార దృష్టితో నడిపిస్తున్నటువంటి ఈ ఇన్‌స్టిట్యూషన్సు మీద ప్రభుత్వానికి అజమాయిషీ చేసే అధికారాలు లేవా? అధికారాలు లేక ప్రభుత్వము ఊరుకుంటున్నదా? చట్టాలు లేవా? They are collecting the donations from the people and they are not giving receipts. రసీదు డొనేషను వసూలు చేస్తే యివ్వరు. ఫీజు రసీట్ మీద వెనుకవైపు పెన్సిలుతో వ్రాస్తారు. ఎడ్యుకేషను ఒక వ్యాపారంగా విచ్చలవిడిగా సాగుతున్నది. ఈ

విషయంలో పేరెంట్స్ ఎన్నో బాధలు అనుభవిస్తున్నారు. యం. ఎల్. ఏస్ ఏదైనా రిప్రెజెంట్ చేస్తే ఆ ఇన్‌స్టిట్యూషన్సు మీద ప్రభుత్వమువారు తగిన చర్యలు తీసుకోలేదని చెప్పక తప్పదు. కొన్ని మంచి ఇనిస్టిట్యూషన్సు ఉన్నాయి. అవి సేవా దృష్టితో నడుస్తున్నాయి. వాటిని కాంప్లిమెంటు చేస్తున్నాను. కొన్ని మైనారిటీస్ ఇనిస్టిట్యూషన్సు పేరుతో సెంట్ జాన్, సెంట్ పాల్, మాంటిస్సోరీ అనే పేర్లతో మైనారిటీ ఇనిస్టిట్యూషను వేరే కులాలు నడిపిస్తూ వ్యాపారం చేస్తున్నారు. కాబట్టి వీటి విషయంలో చట్టాన్ని సవరించి విద్యా రంగాన్ని ఒక క్రమ పద్ధతిలో నడిపించాలని కోరుతున్నాను.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి :— అధ్యక్షా, మిస్సెస్ గాడ్ ఫ్రే ఇంతకు
12-00 noon ముందే మాట్లాడారు. ఈ రాష్ట్రములోని మైనారిటీ ఇనిస్టిట్యూషన్స్ విషయం గురించి రాష్ట్ర విద్యా శాఖమంత్రిగారు అన్ కాల్డ్ ఫర్ స్టేట్ మెంట్ చేశారు. అధికారంలో వున్న మంత్రిగారు ఒక విషయం గురించి మాట్లాడేటప్పుడు దాని యొక్క పూర్వాపరాలు సక్రమంగా విచారించి— ఎవరయితే విద్యను వ్యాపారంగా చేయాలని అనుకొంటున్నారో, ఎవరయితే సరస్వతిని వ్యభిచారిణిగా ప్రోత్సహిస్తున్నారో, అటువంటి వారిపైన ఎన్ని చర్యలు తీసుకున్నా ఎవరికి అభ్యంతరం లేదు. నేను మైనారిటి ఇన్‌స్టిట్యూషన్‌లో చదువుకున్న వాణ్ణి. విజయవాడ లయోలా కాలేజిలో చదువుకొన్నాను. డిసిప్లిన్ అనేది ఎవరిని చూచి నేర్చుకోవాలనేది ఇక్కడ గుర్తుంచుకోక తప్పదు. మన మధ్య కూర్చున్న విద్యాశాఖమంత్రిగారు విద్యార్థులకు ఎక్కడ చదువు చెప్పారో, లేకపోతే ఎక్కడ చదివారో దయచేసి గుర్తుంచుకోవాలని మనవి చేస్తున్నాను. తాము ఏ విధంగా చదువు చెప్పారో, అదేవిధంగా ఇతర లెక్చరర్లు కూడా వున్నారని అనుకుంటున్నారేమో, అది పొరపాటు. మంచిగా, మర్యాదగా విద్యార్థుల బాగోగులను దృష్టియందుంచుకొని, భావితరాల వారిగురించి చదువుచెప్పే లెక్చరర్లు, టీచర్లు కూడా వున్నారనేది మరువవద్దని మనవిచేస్తున్నాను. విద్యాశాఖ మంత్రి గారు వ్యక్తిగతమైన కామెంట్ చేశారు. వ్యక్తిగతమైన నిందారోపణచేశారు. అందువల్లనే మొత్తం హైదరాబాదు సిటీలో విద్యా సంస్థలు ఒక రోజు అందరూ కలిసి ప్రొటెస్టు చేసారు. ఆయన కండ్లు తెరుచుకుంటే ఇటువంటి స్టేట్ మెంట్స్ రాకుండా వుంటాయి. అధికారంలో వున్నవారు ఈ విధంగా మాట్లాడడం సబబు కాదు. ఆయన ఏమన్నారంటే ఈ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ అన్నీ విద్యా వ్యాపారం చేస్తున్నారని అన్నారు. ఈ విధంగా అటూ అందరిని ఒక గాట కట్టితే సబబా ? కొన్ని మంచి విద్యా సంస్థలు వున్నాయా ? లేవా ? మంచి విద్యా సంస్థలు వున్నాయి కాబట్టె, కొందరికి కావలసిన వారికి సీట్లు ఇప్పించాలని మంత్రిగారు రెకమెండేషన్ లెటరు పంపారు. దానిపైన విచారణకు సిద్ధంగా వుంటే నేను రుజువుచేయడానికి వెనుకాడను. తనకు కావలసిన బంధువులకు, స్నేహితులకు మైనారిటీ ఇన్‌స్టిట్యూషన్స్‌లో సీట్లు కావలెనని రెకమెండేషన్ లెటర్సు పంపినపుడు, ఆ సంస్థల గురించి ఈ విధంగా కామెంట్ చేయడానికి అర్హత లేదని చెబుతున్నాను. ఇదొక సామెత ప్రకారం వుంది. "చెప్పేది.

శ్రీరంగనీతులు . . . . అని ఒక సామెత వుంది. ఈ ఇష్యూ సీరియస్ ఇష్యూ. ఈ రాష్ట్రములో లక్షల మంది టీచర్లున్నారు. పదుల లక్షల మంది విద్యార్థులు వున్నారు. అధికారంలో వున్న మంత్రి గారు అయినా మాట్లాడే ముందు బాగుగా ఆలోచించి మాట్లాడడం మంచిది. ఆలోచించకుండా మాట్లాడి అందరిని ఒక గాట కట్టెయడం మర్యాదలో కూడ ఉన్నది కాదు. నేను చేసిన అసెంబ్లీ ప్రసంగానికి క్షమాపణ చెప్పకుంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

ఒక గౌరవ సభ్యుడు :— ఈ విధంగా మాట్లాడడం ఆరోగ్యప్రదమైనదిగా లేదు. ఆ విధంగా మాట్లాడకూడదు. అది మంచి పద్ధతి కాదు.

(ఇంటరప్షన్స్)

(Sri C. Anandarao in the Chair)

విద్యాశాఖ మంత్రి (శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు) :— 1—3—1978 తేదీగల విద్యాశాఖ ఎం. ఎస్. నెం. 802 జి. ఓ. లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తరువుల ప్రకారం ఈ క్రింది రేట్ల చొప్పున ట్యూషన్ ఫీజును వసూలు చేయడానికి అన్-ఎయిడెడ్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలను అనుమతించడమయింది :—

| ట్యూషను ఫీజు | | రేటు |
|---|---|---|
| 1 నుండి 5వ తరగతి వరకు | — | నెలకు రూ. 20/-ల చొప్పున 12 నెలలకు |
| 6, 7 తరగతులకు | — | నెలకు రూ. 25/-ల చొప్పున 12 నెలలకు |
| 8 నుండి 10వ తరగతి వరకు | — | నెలకు రూ. 30/-ల చొప్పున 12 నెలలకు |

2. ఈ క్రింది విధంగా అన్ని భాషా బోధనలలో అన్ని యజమాన్యాల క్రింద విద్యార్థుల నుండి వసూలు చేయదగు స్పెషల్ ఫీజు.

స్పెషల్ ఫీజు

| | | |
|---|---|---|
| 6, 7 తరగతులకు | — | సంవత్సరానికి రూ. 9/-ల చొప్పున |
| 8 నుండి 10వ తరగతి వరకు | — | సంవత్సరానికి రూ. 20/- చొప్పున |

3. బోధన, బోధనేతర సిబ్బంది వేతన స్కేళ్ళు, డి.ఎ. రేట్ల సవరణ ఫలితంగా యజమాన్యాలకు ఆర్థిక భారం పెరిగింది. యజమాన్యాలు ఎస్టాబ్లిష్‌మెంటు ఫీజు, టెర్మ్ ఫీజు మిసిలేనియస్ ఫీజు, పెంచిన డి.ఎ. ఫీజు మున్నగు వటు వంటి వివిధ పద్దుల క్రింద విద్యార్థుల నుండి పై కాన్ని వసూలు చేయడం ప్రారంభించాయి. వివిధ పద్దుల క్రింద యజమాన్యాలు పైకాన్ని వసూలు చేస్తున్న విషయం గురించి ప్రభుత్వానికి పెక్కు విన్నపాలు చేయడమయింది. యజమాన్యాలకు సహాయ పడాలనే దృష్టితోను, వివిధ పద్దుల క్రింద యజమాన్యాలు అక్రమంగా పైకాలను వసూలు చేయడాన్ని అరికట్టడానికి కూడ ఈ క్రింది విధంగా 1985–86 బోధనా సంవత్సరం నుండి యజమాన్యాలు వసూలు చేయ

వలసిన ట్యూషను ఫీజు, స్పెషలు ఫీజు రేట్లను ప్రకటిస్తూ 17-6-1985 తేదీగల విద్యాశాఖ ఎం. ఎస్. నెం. 299 జి. ఓ.లో ప్రభుత్వం ఈ క్రింది ఉత్తరువులు జారీ చేసింది :—

<u>ట్యూషను ఫీజు :</u>

| <u>తరగతి</u> | <u>రేటు</u> |
|---|---|
| 1 నుండి 5 వరకు | నెలకు రూ. 30/-లు |
| 6, 7 తరగతులు | నెలకు రూ. 40/-లు |
| 8 నుండి 10 వరకు | నెలకు రూ. 50/-లు |

<u>స్పెషలు ఫీజు :</u>

| | | |
|---|---|---|
| 6, 7 తరగతులు | — | సంవత్సరానికి రూ. 18/-లు |
| 8 నుండి 10 వరకు | — | సంవత్సరానికి రూ. 26/-లు |

పెంచ్చించిన నిర్ణీత రేట్లకు ప్రతిస్పందన వున్నందువలన, ప్రభుత్వం ఈ విషయాన్ని పునః పరిశీలించి ఇదివరకటి ఉత్తరువులను మార్పుచేస్తూ, కొత్త ట్యూషను ఫీజు రేట్లను నిర్ణయిస్తూ 9-8-1985 తేదీగల విద్యాశాఖ ఎం. ఎస్. నెం. 379 జి.ఓ.లో ఉత్తరువులు జారీ చేసింది. ప్రస్తుతం అమలులోవున్న నిర్ణీత ట్యూషను ఫీజు రేట్లు ఈ క్రింది విధంగా వున్నాయి :—

| | | |
|---|---|---|
| 1 నుండి 5వ తరగతి వరకు | — | 12 నెలల పాటు ఒక్కొక్క విద్యార్థికి నెలకు రూ. 25/-లు |
| 6, 7 తరగతులు | — | 12 నెలల పాటు ఒక్కొక్క విద్యార్థికి నెలకు రూ. 30/-లు |
| 8 నుండి 10వ తరగతి వరకు | — | 12 నెలల పాటు ఒక్కొక్క విద్యార్థికి నెలకు రూ. 35/-లు |

5. ప్రభుత్వం నిర్ణయించిన దానికంటె తక్కువ ట్యూషను ఫీజులు వసూలు చేయవలసిందిగా మైనారిటీ సంస్థలకు ఆదేశాలేవీ లేవు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు రేట్లు, మైనారిటీలు లేదా ఇతరులు నడుపుతున్న అన్-ఎయిడెడు ఇంగ్లీషు బోధనా పాఠశాలలన్నింటికి వర్తిస్తాయి.

6. కాథలిక్ పాఠశాలల సంఘంవారు, అన్-ఎయిడెడు ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలవారు 11-6-1986న ముఖ్యమంత్రిగారిని కలుసుకొని ఫీజులకు సంబంధించిన విషయాన్ని పరిశీలించడానికి ఒక సంఘాన్ని నియమించి, వారి నుండి సిఫారసులు కోరవలసిందిగా అర్థించారు. ఆ సంఘాలవారి సూచనలను ప్రభుత్వం అంగీకరించి, ఈ క్రింది సభ్యులతో ఒక సంఘాన్ని నియమించింది.

1. కార్యదర్శి, విద్యాశాఖ ... సభ్యులు

2. వైస్ ఛాన్సలర్, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాదు. .. సభ్యులు

3. రెవరెండ్ ఎఫ్. ఆర్. [illegible], సెయింట్ పాట్రిక్స్ ఉన్నత పాఠశాల, సికిందరాబాదు. .... సభ్యులు

4. శ్రీ ఎ. రాధాకృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విద్యాసంస్థల సమాఖ్య 1-1-1-8,19, చిక్కడపల్లి, హైదరాబాదు. .. సభ్యులు

5. పాఠశాల విద్యాశాఖ డైరెక్టరు, ఆంధ్రప్రదేశ్ హైదరాబాదు .. సభ్యులు—కన్వీనరు

7. సంఘం ప్రభుత్వానికి తమ నివేదిక సమర్పించింది. రెండు వర్గాల విద్యాసంస్థలు ఉండాలని అంటే ఒకటి గుర్తింపు పొందిన పాఠశాలలుగా రెండవది రిజిష్టర్డు పాఠశాలలుగా ఉండాలన్నది ఆ సిఫారసులలోని ప్రధానాంశాలు. మొదటి వర్గంలో ప్రభుత్వ పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలలు, ఆర్థిక సహాయం పొందే అన్ని ఇతర గుర్తింపు పొందిన పాఠశాలలు ఉంటాయి. రెండవ వర్గంలో ప్రభుత్వ సహాయక గ్రాంటు పథకాన్ని కోరకున్న పాఠశాలలు ఉంటాయి సిఫారసులను అమలు చేయుటానికి సవివరమైన కార్యవిధానం, నియమాలు మొదలైన వాటిని రూపొందించడమవుతుంది.

8. 14-7-1986 న సంస్థలను మూసివేస్తున్నట్లుగా ఏ సంస్థ నుండి గాని ఏదేని సంఘం నుండిగాని శాఖకు ఏ విధమైన నిరసన లేదా నోటీసులు గాని అందలేదు.

(ఇంటరప్షన్స్)

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి:— మంత్రిగారు అనవసరమైన విషయాలు 12-10 p.m.
అన్నీ చెప్పారు. 14 వ తారీకున ఈ సిటీలోనే అన్ని మైనారిటీ ఇన్‌స్టిట్యూషన్సు కలిపు డిక్లేరు చేశారు అనేది వారికి తెలియదట. అంటే పిల్లి కళ్ళు మూసుకుని పాలు త్రాగుతూ నన్ను ఎవరూ చూడలేదు అన్నట్లుంది. అన్ని ఇన్‌స్టిట్యూషన్సు క్లోజు అయితే న్యూస్ పేపర్సులో వచ్చినా తెలియదు అంటే ఏమిటి? ఇళ్లలో పిల్లలు స్కూలుకు పోకపోతే వాళ్లను ఎందుకు పోలేదు అని అడిగితే మా ఎడ్యుకేషన్ మినిస్టరు మానేజిమెంట్లను తిట్టారట దానికి ప్రొటెస్టుగా ఈ రోజు మా స్కూల్సు క్లోజు చేశారట అన్నారు. అయినప్పటికి స్కూల్సు క్లోజు అయ్యాయి అన్న విషయం ఆయన ఇప్పటికైనా తెలుసుకోవడానికి ప్రయత్నం చేయలేదు అంటే ఆయనకు ఎంత ప్కాంటు రిగార్డు ఉందో అర్థం అవుతోంది. ఒక వేళ మైనారిటీ ఇన్‌స్టిట్యూషన్సువారు ఏదైనా ఎక్కువగా వసూలు చేస్తున్నారు

అంటే కమిటీ వేశారు దానిని చూడమనండి. ఆయన అనవసరంగా పిచ్చిపిచ్చిగా మాట్లాడం వల్లనే అది జరిగింది. కనీసం ఇప్పటికైనా కళ్లు తెరుచుకుంటే మంచిదని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :— నేను పిచ్చి పిచ్చిగా మాట్లాడలేదు. సభ్యులే పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారు. నేను ఏమి చెప్పానో దాని మీద నిలబడతాను. పిచ్చి పిచ్చిగా నేను మాట్లాడలేదు.

(ఇంటరప్షన్సు)

## CALLING ATTENTION MATTERS

1. re:- Death of two persons in Fertiliser Corporation of India, Godavari Khani at precipitation plant with pollution of poisonous gas leakage in July, 1986.

కార్మిక శాఖ మంత్రి (శ్రీ పి. ఇంద్రారెడ్డి):— రామగుండంలో యున్న ఎరువుల కర్మాగారము ఫెర్టిలైజరు కార్పోరేషను ఆఫ్ ఇండియా వారి సంస్థ ఆధీనములో ఉన్నది. తేది 4 జూలై, 1986 ఈ కర్మాగారములో ఇద్దరు స్త్రీ కార్మికులు చనిపోయినారు, వరంగల్ ప్రాంతీయ డెప్యూటీ చీఫ్ ఇనస్పెక్టరు, ఫ్యాక్టరీలు తేది జూలై, 1986 రోజున విచారణ జరిపి ప్రాథమిక నివేదిక పంపించియున్నారు.

వారి నివేదిక ప్రకారం బొగ్గు తయారు విభాగంలో బొగ్గును 1 మి. మీ. సైజుకు పొడిగా చేసి బంకరులో నిలువయుంచుదురు. ఈ బంకరు నుండి బెల్టు కన్వేయరు ద్వారా ఆ పొడిని బాలు మిల్లుకు ఇంకను చిన్న సైజు పొడిగా మిశ్రమము పంపుదురు. ఆ బొగ్గు పొడిలో వేడి వాతావరణము వలన మంటలు చెలరేగు ప్రమాదం నివారించుటకుగాను కన్వేయరు చుట్టు ఉన్న రేకులతో తయారు చేయబడిన గదిలో పైపు ద్వారా విషస్వభావము లేని నిశ్చేతనమైన నత్రజని వాయువును ప్రసారింపజేయుదురు.

వారి నివేదిక ప్రకారం ఈ కోలు ఫీడర్ గదిలో అప్పుడు బెల్టు కన్వేయరు పనిచేయనప్పటికిని నత్రజని వాయువు లీక్ అయినది. కనుక ఆ ప్రాంతంలో పనిచేయుచున్న ఇద్దరు స్త్రీ కార్మికులు బెల్టు కన్వేయరు దగ్గరలోయున్న బొగ్గు గుట్టపై నిర్జీవముగా పడియున్నారు.

వారి నివేదిక ప్రకారం నత్రజని వాయువు లీక్ అయినందున ఆ స్త్రీ కార్మికులు ప్రాణవాయువు (ఆక్సిజను) తగ్గినందున ఊపిరి ఆడక చనిపోయియుందురు. పోస్టుమార్టము రిపోర్టులో కూడ ప్రాణవాయువు తగ్గి ఊపిరి ఆడక చనిపోయినట్లు నిర్ధారించబడినది.

శ్రీమతి కుముదిని మరియు శ్రీమతి యస్. సుశీల అను ఇద్దరు ... కార్మికులు కర్మాగారములో ఉద్యోగానికి కాంట్రాక్టరు చేత నియమించబడినవారలు.

వరంగల్ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టరు వారిచే ఈ విషయములో విచారణ కొనసాగుచున్నది.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి:— ఏ ఎసెంబ్లీలో ఏదైనా ఒక విషయం తీసుకువస్తే పేపరులో వచ్చిందే కాకుండా మంత్రిగారు ఇంకా ముందుకు వెళ్ళి కొంత సమాచారం చెబుతారని అనుకున్నాను. లీకు అవకుండా అరికట్టడానికి అక్కడ ఉండే ఫ్యాక్టరీ అధికారులు ఏమి చర్యలు తీసుకోలేదు. అందువల్లనే ఇద్దరు కార్మికుల ప్రాణాలు పోయినాయి. దానికి సంబంధించిన వ్యక్తుల మీద ఈ ప్రభుత్వము ఏమి చర్య తీసుకుంటుంది? ఇంకొకరిని హాస్పిటలులో చేర్చారు. ఇతర కార్మికులు ఎవరైతే యీ ఫ్యాక్టరీలో యాక్సిడెంటు వల్ల చనిపోయినారో వారికి ఏ రకమైన కాంపెన్‌సేషన్ ఆ ఫ్యాక్టరీ మేనేజిమెంటు వారు ఇస్తున్నారు? 12-20 p.m.
ఈ ఫ్యాక్టరీ సంబంధించిన యాజమాన్యం వారు యీ చనిపోయిన వారి విషయంలో మాకేమీ సంబంధం లేదు అని చెప్పారు. ఈ విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా? అసలు దీనికి కారకులు ఎవరు? ఇదే కాకుండా ఒక వ్యక్తి హాస్పిటల్‌లో ఉన్నారు కదా? ఆ వ్యక్తి విషయంలో అతను ఏ పరిస్థితులలో ఉన్నాడనేది మంత్రిగారికి ఏమి సమాచారం అందింది? 4వ తేదీన యీ ఇన్సిడెంటు జరిగింది. అయినా 9 తేదీవరకూ ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టరు యీ ఫ్యాక్టరీని విజిట్ చేయలేదంటే 4వ తేదీనుంచి 8వ తేదీవరకూ యీ లేబర్ డిపార్టుమెంటు ఏమి చేస్తున్నది?

శ్రీ పి. ఇంద్రారెడ్డి:—వరంగల్‌లో ఉన్న ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టరు యీ ఫ్యాక్టరీకి వెళ్లారు. ఆయన తన ఇన్‌స్పెక్షన్ రిపోర్టును 7వ తేదీన పంపించారు. ఫ్యాక్టరీల చట్టంలోని నిబంధనల ప్రకారం విచారణ చేయడం జరుగుతోంది. అక్కడ ఫ్యాక్టరీలో ప్రమాదం జరిగిన విషయం వాస్తవం. డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఆ ఫ్యాక్టరీ మేనేజిమెంటువారికి నోటీసు యిచ్చారు. ఈ కేసు విచారణ తరవాత చట్ట ప్రకారంగా ఆ కంపెనీ మేనేజింగు డైరెక్టరును బాధ్యుడుగా చేసినట్లు తెలుస్తున్నది. ప్రభుత్వం వారిపైన తగిన చర్యలు తీసుకొంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— బాధ్యులైన వారిమీద చర్యలు తీసుకుంటామని మంత్రిగారు చెబుతున్నారు. ఇమ్మీడియట్‌గా యీ విషయంలో యాక్షన్ తీసుకుంటారా లేదా? ఎందుకంటే యీ ప్రమాదం జరిగి 15 రోజులు అవుతోంది. చనిపోయిన వారికి కాంపెన్‌సేషన్ యిచ్చారా లేదా? యాజమాన్యం నష్టపరిహారం చెల్లించడానికి ఆలస్యం చేస్తున్నది. ఎవరైనా వర్కర్సు

ఫ్యాక్టరీలో పనిచేస్తూ ఉంటేవారికి ఇన్స్యూరెన్సు ఉంటుంది కాబట్టి తరువాత ఇన్స్యూరెన్సు క్లెయిమ్ చేయవచ్చును. తరువాత హాస్పటల్‌లో ఉన్న వ్యక్తి పరిస్థితి ఏమిటో మంత్రిగారు చెప్పలేదు. అంతేకాకుండా ప్రయివేటు కాంట్రాక్టరు ఫ్యాక్టరీలో పనిచేయవలసిన అవసరం ఏమి వచ్చిందో మంత్రిగారు చెబుతారా?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :—ఒక కాంట్రాక్టరు కార్మికులు పనిచేసే ఫ్యాక్టరీలో పనిచేయడానికి చట్టప్రకారంగా వీలు ఉంది. చనిపోయిన వారి కుటుంబాలకు నష్టపరిహారం వెంటనే చెల్లించవలసిందిగా ఆదేశాలు యిచ్చాము. ఆ విధంగా నష్టపరిహారం ఫ్యాక్టరీ యాజమాన్యంవారు చెల్లించారనుకుంటూన్నాను. అట్లా నష్టపరిహారం చెల్లించకపోతే వెంటనే చెల్లించేట్లు చూస్తాను. కార్మికుల శ్రేయస్సుకు ఏ విధమైన భంగం లేకుండా చూస్తాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— హాస్పటల్‌లో ఉన్న వ్యక్తి విషయంలో మంత్రిగారు సమాధానంలో ఏమీ చెప్పలేదు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:—దాని గురించి కూడా నేను సమాచారం తెప్పించుకుంటాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—ఈ ప్రశ్నను వేసిన తరువాత యింకా మంత్రిగారు సమాచారం తెప్పించుకుంటామని అంటున్నారు.

చైర్‌మెన్ :—మంత్రిగారు చెప్పేది చెప్పారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ఎవరైనా పేనల్ ఆఫ్ చైర్‌మెన్ అధ్యక్ష స్థానంలో కూర్చున్నపుడు వారు కూడా యీ సభ రూల్సు ప్రకారంగా నడిచేట్లు చూడాలి. ఉన్న రూల్సును కిడగొట్టేట్లు చేయకూడదు. నేను మంత్రిగారిని అడిగేది ఏమిటంటే ఇద్దరు వ్యక్తులు చనిపోయారు. మూడవ వ్యక్తి హాస్పటల్‌లో ఉన్నారు. వారి పరిస్థితి ఏ విధంగా ఉందనేది మంత్రిగారు సమాధానం చెప్పడంలేదు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— హాస్పటల్‌లో ఉన్న వ్యక్తికి వైద్య సదుపాయాలు కలుగజేస్తున్నారు, ఆ వ్యక్తి హాస్పటల్‌లో బాగానే ఉన్నాడని మనవిచేస్తున్నాను.

## re : Handing over of Nizam Orthopaedic Hospital to Private Individuals

వైద్య, ఆరోగ్య శాఖామంత్రి (డా. ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు) :— రాష్ట్రంలోని వైద్య సౌకర్యాలను మెరుగుపరచి రోగులకు అత్యంత ఆధునిక చికిత్సను ఏర్పాటు చేయడానికి వీలుగా ప్రభుత్వం 12-2-1976 నుండి నిజాం చారిటబుల్ ట్రస్టు నుండి నిజాం ఆర్థోపెడిక్స్ ఆసుపత్రిని స్వాధీనం చేసుకుని దానికి నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్థోపెడిక్స్ అండ్ స్పెషాలిటీస్ అ

నామకరణం చేసింది. నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్థోపెడిక్స్ అండ్ స్పెషాలిటీస్‌ను స్వాధీనం చేసుకొని నిర్వహించడం కోసం స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థగా నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌ను ఏర్పాటు చేయడం కూడ జరిగింది. ప్రభుత్వం అంతిమంగా నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆర్థోపెడిక్స్ అండ్ స్పెషాలిటీస్‌ను నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌కు స్వాధీనం చేయాలని నిర్ణయించింది. రోగులకు అత్యంత ఆధునికమయిన చికిత్సను అందచేయడానికిగాను దానిని ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ తరహాలో ప్రతిష్ఠాకరమయిన వైద్య సంస్థగా అభివృద్ధిచేయడానికి ఆ విధంగా నిర్ణయించడమయింది. ఆ ప్రకారంగా, దానిని 26-3-1986 నుండి నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌కు అప్పగించడమయింది. చేసిన సేవలకు గాను నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ చార్జి చేస్తున్నప్పటికి పేద ప్రజలకు ఉచితంగా చికిత్స చేయడం కొనసాగుతున్నది. ఇందుకోసం నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌కు తగువిధంగా పైకాన్ని తిరిగి చెల్లించడం జరుగుతుంది

నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థ ఇది ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంతం) పబ్లిక్ సొసైటీస్ రిజిస్ట్రేషను చట్టం (1350 ఫసలీలో 1వ చట్టం) క్రింద రిజిస్టరయింది. ఇది ఖచ్చితమయిన మెమోరాండంతోను పరిచ్ఛేదాలతోను రెగ్యులేషన్లతోను, రిజిస్టరయింది. దీనిని పాలకమండలి నిర్వహిస్తున్నది. దీనికి ముఖ్యమంత్రి చెయిర్మన్‌గాను, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వైస్-చెయిర్మనుగాను ఉన్నారు. ప్రధాన కార్యదర్శి, వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి, ఆర్థిక, ప్రణాళిక శాఖ కార్యదర్శి, వైద్య విద్యాశాఖ డైరెక్టరు, తదితరులు అధికార సభ్యులుగా వున్నారు. అంతేకాక నిజాం చారిటబుల్ ట్రస్టుకు చెందిన నలుగురు నామినీలు, డా. వేణుగోపాల్, డా. స్టాన్లీజాన్ వంటి కొంతమంది నిపుణులు అనధికార సభ్యులుగా వున్నారు. దానికి కార్యనిర్వాహక మండలి కూడా వుంది. ఆ మండలికి ముఖ్యమంత్రిగారు అధ్యక్షులుగాను, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ఉపాధ్యక్షులుగాను ఉన్నారు. ప్రభుత్వ అధికార్లు ప్రాతినిధ్యం వహిస్తారు. అంతేకాక, నిజాం చారిటబుల్ ట్రస్టుకు చెందిన ప్రతినిధి ఒకరు, డా. వేణుగోపాల్, తదితరులు అనధికార సభ్యులుగా వున్నారు. నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వంటి స్వయంప్రతిపత్తిగల సంస్థ పర్యవేక్షణ క్రిందికి నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్థోపెడిక్స్ అండ్ స్పెషాలిటీస్ వచ్చిన తరువాత కూడా పేదవారైన సహాయం అవసరమున్న రోగుల ప్రయోజనాలను పరిరక్షించి, వారికి ఉచిత చికిత్స అందచేయడం జరుగుతున్నది. ఆ ఆసుపత్రి స్వయం ప్రతిపత్తిగల సంస్థ అయిన ఆసుపత్రి సౌకర్యాలను మెరుగుపరచేందుకు, ఆధునిక పరికరాలను కొనుగోలు చేసేందుకు ఆర్థిక సహాయం మొత్తాలను పెంచడం జరిగింది.

నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్థోపేడిక్స్ అండ్ స్పెషాలిటీస్‌ను నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌కు అప్పగించిన తర్వాత కూడా, ప్రభుత్వోద్యోగులు, సహాయం అవసరమయిన రోగులే కాకుండా పేదవారు కూడా గతంలో మాదిరిగానే ఉచిత చికిత్స, తదితర సౌకర్యాలు పొందడాన్ని కొనసాగిస్తారు. అందుచేత, పేదవారు, మధ్యతరగతి ప్రజలు తమకు ఇందులో వైద్య సౌకర్యాలు లభించవని భయాందోళనలు చెందనవసరం లేదు.

మా అభ్యర్థనను పురస్కరించుకొని, కార్యనిర్వాహక మండలి వారు, ప్రపంచ ఖ్యాతి గాంచిన రేడియాలజిస్టు డా. కాకర్ల సుబ్బారావును నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌కు డైరెక్టరుగా నియమించారు. ఆయన 2-12-1985 న పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయన చేరిన తేదీ నుండి సంవత్సరం పాటు ఆ పదవిని నిర్వహిస్తారు. ఆయన గౌరవ హోదాలో పనిచేస్తున్నారు. ఆయన అపారమైన అనుభవంతో ఆ సంస్థ ప్రారంభ అభివృద్ధి దశలో ఎంతో ప్రయోజనం పొందింది. ప్రవాస భారతీయుల నుండి విరాళంగా ఒక సి.టి. స్కానరు యంత్రాన్ని తీసుకురావడంలో ఆయన కూడ కీలకపాత్ర వహించారు. ఆ యంత్రం త్వరలోనే వస్తుందని ఆశించడమైంది. అంతేకాకుండా ఆయన సెమినార్లను, క్రిటికల్ కేర్ మెడిసిన్ వర్క్‌షాపులను నిర్వహించడంలో, ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను ఎప్పటికప్పుడు తాజాగా ఉంచడంలో ప్రధాన పాత్ర వహిస్తున్నారు.

అందుచేత, నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్థోపేడిక్స్ అండ్ స్పెషాలిటీలను ప్రైవేటు వారికి అప్పగించామనడం సరికాదు. పేద మధ్య తరగతి ప్రజలు ఏ మాత్రం ఆందోళన చెందవలసిన అవసరం లేదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— నిజాం ఆర్థోపెడిక్స్ హాస్పటల్‌ను నిజాం చారిటబుల్ ట్రస్టువారు నడిపే దానిని తరువాత ప్రభుత్వం వారు యిదివరకు తీసుకున్నారు. హైదరాబాదు నగరంలో యీ హాస్పటల్ చాలా పాతది, చాలా పెద్ద హాస్పటలు. రోజురోజుకు ప్రజలు రద్దీ పెరిగిన విషయం అందరికి తెలుసు. ఇటువంటి హాస్పటల్స్ యీ జంటనగరాలలో మూడు మాత్రమే ఉన్నాయి. ఒకటి నిజామ్ ఆర్థోపెడిక్స్ హాస్పటల్, ఉస్మానియా హాస్పటల్

12-30 p.m. మరియూ సికింద్రాబాదులోని గాంధీ హాస్పటల్స్ ఉన్నాయి. ఎవరికైనా గుండెపోటు వచ్చినా, మెదడువాపు వచ్చినా లేక కాళ్లు, చేతులు విరిగిన ఈ హాస్పిటల్ కు తీసుకెలితే ట్రీట్‌మెంటు జరిగేది. ఈ హాస్పటల్‌కు ఎక్కడనించో చుట్టుప్రక్కల గ్రామాల నుంచి వచ్చి ట్రీట్‌మెంటు పొందేవారు. ఆ హాస్పిటల్‌పై ప్రభుత్వం మరియు నిజామ్‌ట్రస్టు వారు కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అక్కడ క్రొత్త, క్రొత్త ఇక్విప్‌మెంట్లను వేయడం జరిగింది. అటువంటి హాస్పిటలును ఈ రోజు పేదవారికి ఫ్రీ ట్రీట్‌మెంటు ఉండేది. ఇంతకు ముందు కూడా మేము అక్కడ నిరాహారదీక్ష చేశాము. మేము నిరాహారదీక్షలో

ఉండగా అక్కడ ఉండే బీద ప్రజలు వచ్చి మాకు ఫ్రీ ట్రీట్‌మెంట్ జరగడం లేదని చెప్పడం జరిగింది. శ్రీ కాకర్ల సుబ్బారావు దగ్గర వెళ్ళి చెప్పిన తరువాత వారికి ఫ్రీ ట్రీట్‌మెంటు చేయడం జరిగింది. అదే విధంగా మేము మనవి చేసేదేమంటే ఎంతో మంది బీదవారు ట్రీట్‌మెంటు ఇందులో దొరక్కుండా చనిపోతున్నారు. ఉదా: ఒక లేడీ—శ్రీమతి అబ్జల్ బేగం అనే ఆమె గుండె వాపుతో ఏడు నెలల నుంచి హాస్పిటల్‌లో ఉంది. ఓపెన్ హార్ట్ సర్జరీ చేయాలని రూ. 12 వేలు అడుగుతున్నారు. ఆమె భర్త రెలరింగు పని చేస్తాడు. రూ. 12 వేలు కట్టలేకపోయినందుకు హాస్పిటల్ నుంచి బయటకు పెట్టడం జరిగింది. అక్కడ, ఫిజికల్లీ హాండీకాప్డు వారికి సర్టిఫికేట్ కావాలంటే రూ. 10 ఛార్జి చేయడం జరుగుతున్నది. ఇంతకు ముందు వారికి ఫ్రీగా ఇచ్చేవారు. ఇంకో విషయం—ఒక డాక్టరుగారు వ్రాసిన ఉత్తరం మీ దగ్గరకు పంపిస్తున్నాను. శ్రీమతి ఆశమ్మ అనే 60 ఏళ్ళ వృద్ధురాలు నిజాం హాస్పిటల్‌లో ఎడ్మిట్ అయినది. తరువాత ఎ.ఎస్. రాజు అనే డాక్టరు లయన్స్ క్లబ్‌కు లెటరు వ్రాయడం జరిగింది. అది చదివి వినిపిస్తాను:

This patient named Ashamma, 60 years, is suffering from cardiac-ailment which needs permanent pace-maker for survival. Hence she may be assisted as early as possible. The pace-maker costs Rs. 15,000.

I am handing over the letter to you, Sir,

(The letter was handed over to Hon'ble Speaker).

ఈ 15 వేల రూపాయలు లయన్స్‌క్లబ్ వారు ఇవ్వాలని ఎ.ఎస్. రాజుగారు వ్రాయడం జరిగింది. మంత్రిగారు ప్రజలనేగాక ప్రజాప్రతినిధులను కూడా తప్పుత్రోవ పట్టిస్తున్నారని మీ ద్వారా మనవి చేస్తున్నాను. ఈ హాస్పిటల్ బీద ప్రజలకు ఉపయోగపడేది ఎంతో మందికి అక్కడ ట్రీట్‌మెంట్ జరిగేది. ఇంతకు ముందు నరేంద్రగారు చెప్పినపుడు బంధుప్రీతి అంటే స్పీకరుగారు "చల్లపల్లి" అని చెప్పారు. కాకర్ల సుబ్బారావుగారు ఎవరు అయితే అమెరికాలో ఉండేవారో వారికి ముఖ్యమంత్రిగారి బంధువని హాస్పిటల్‌ను డొనేట్ చేయడం జరిగింది. దీనితో ఎంతో మంది బీదప్రజానీకానికి కష్టాలు ఏర్పడతాయి. ప్రజలకు సరైన సదుపాయాలు దొరకడంలేదు. గవర్నమెంటు హాస్పిటల్‌ను డొనేట్ చేయడం, దానధర్మంచేయడం మంచిది కాదు. ఇది ఇట్లాగే ఉంచి, వేరేచోట డబ్బు ఖర్చుపెట్టి ఏ బంజారాహిల్సులోనే హాస్పిటల్ కట్టి ఇస్తే బాగుండేది. కాని, ఈ విధంగా ప్రజల హాస్పిటల్‌ను ఇవ్వడం బాగులేదు. నిజాం ఆర్థోపెడిక్ హాస్పిటల్‌ను కాంగ్రెసు గవర్నమెంటు తీసుకుని ప్రభుత్వ ఆధీనంలో నడిపేది. ముఖ్యమంత్రిగారు దాన్ని ఆటానమస్ బాడీగా చేసి బంధువుల చేతుల్లో పెట్టడం అన్యాయమని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఇంతకు ముందు ఏవిధంగా వుండేదో ఆదేవిధంగా ఉండాలని మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:—అధ్యక్షా, 1976 సంవత్సరం నుంచి ప్రభుత్వ అధీనంలో ఉన్నటువంటి హాస్పిటల్‌ను ఇప్పుడు ఎందుకో దాని ప్రతిపత్తిని మార్చివేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నది. 1976 నుంచి ప్రభుత్వ ఆసుపత్రిగా బీదప్రజలకు ఎంతో సేవ లభించేది. ముఖ్యంగా స్పెషాలిటీస్‌కు సంబంధించి అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే ఈ హాస్పిటల్ సమగ్రతను మార్చవలసిన అవసరం ఏమి ఉందో మంత్రిగారు చెప్పవలసిన అవసరం ఉంది. What is the aim and policy of this Government. In every sphere it is dual policy, whether it is for prices in hotel, education or in public distribution system; and now it is in hospitals. ఇది మంచి పాలసీ కాదు. రీకన్సిడర్ చేయాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పటికైనా ప్రభుత్వం ఇప్పుడున్న పరిస్థితులలో ఈ హాస్పిటల్ ద్వారా బీద ప్రజలకు తప్పకుండా సదుపాయాలు కలుగచేయాలి. ఈరోజు కూడా ఇందులో ఇంకా కొత్త సదుపాయాలు కలుగచేస్తే హర్షిస్తాము కాని మాకు తెలిసింది ఏమిటంటే, డెవల్ప్‌మెంటు కారణంతో బీద ప్రజలకు మాత్రం అక్కడ సదుపాయం అందుబాటులో లేదని మా దృష్టికి వచ్చింది. "This is what Marx said: The State monopoly and capitalism is extremely anti-nation and a reactionary system. It is not the progressive force but the capitalist monopolies which want to de-nationalise everything. ఇవన్నీ చూస్తుంటే, ప్రభుత్వం విధానాలలో లోపం ఉంది. ప్రభుత్వం ఒకసారి తీవ్రంగా ఆలోచించి ఈ డ్యూయల్ పాలసీ గురించి ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాల్సిందిగా మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎ నరేంద్ర:—అధ్యక్షా, హైదరాబాదు నగరంలో ఇంత పెద్ద హాస్పిటల్ ఉండడం నిజంగా మన అందరి అదృష్టం. ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని అయిన హైదరాబాదులో మొత్తం ఆంధ్ర ప్రజానీకానికి ఈ విధంగా వైద్య సౌకర్యాన్ని అందజేయడంలో పేరుగాంచి ఉంది. 1976 నుంచి ఇది ప్రభుత్వ అధీనంలో ఉన్న ఆసుపత్రి. ఆ రోజు నుంచి ఈ రోజువరకూ ప్రభుత్వ అధీనంలో ఉంది. నగరంలో ఇంకా ఆసుపత్రులున్నాయి. ఉస్మానియాగాని ఇంకా ఏ హాస్పిటల్‌ను తీసుకున్నా కూడా ఆ హాస్పిటల్స్‌లో బీద ప్రజలు వారి యొక్క బాధలు చెప్పుకని అక్కడ ఎడ్మిట్ కావాలంటే, ఎక్కడ అయితే ఉచితంగా సదుపాయాలు కలుగచేసే పరిస్థితి ఉండెనో అక్కడ కూడా లంచం లేనిదే మంచాలు కేటాయింపు లేదు. లంచంలేక మంచాన్ని పొందలేక ఆ ఆసుపత్రి గేటు ముందు అనేక మంది దిక్కులేక చనిపోయేటటువంటి పరిస్థితి ఉంది. అంటే, లంచం ఇవ్వలేక ఇలా జరిగింది. ఇప్పుడు నిజామ్ ఆర్థొపెడిక్ హాస్పిటల్ మాడరన్ ఇక్విప్‌మెంటు, ఎంతో సున్నితమైన పరికరాలు అమర్చిన హాస్పిటల్‌ను ఒక ప్రైవేట్ బాడీకి అంటగట్టడం అనేది నిజంగా విచిత్రంగాఉంది. ఆశ్చర్యంగా ఉంది.

అసలు ప్రభుత్వ ఆలోచన ఏ విధంగా ఉందో, ఎందుకు ఇవ్వవలసి వచ్చిందో మనం తెలుసుకోవలసిన ప్రధానాంశం. పేదవారికి సదుపాయం కలుగ చేస్తామని అంటున్నారు. జూలై ఒకటినా నా సన్నిహిత మిత్రుడు ఆ హాస్పిటల్‌లో ఎడ్మిట్ అయ్యారు. హార్టు ఎటాక్ వచ్చింది వస్తే, నిజాం ఆర్థోపెడిక్ ఆసుపత్రిలో ఎడ్మిట్ చేశారు. స్పెషల్ కేర్ క్రింద పెట్టారు. ఎనిమిదవ తారీఖుకల్లా పేషెంటు చనిపోవడం జరిగింది. ఆ ఎనిమిది రోజులకు అయిన ఖర్చు చూస్తే అందరూ ఆశ్చర్యపోతారు. అంతకు క్రితం బి.పి. లేదు. ఏ రోగమూ లేదు. అలాంటి మనిషి, ఉక్కు మనిషిలాగా ఉన్నవాడు ఆ విధంగా ఒక స్ట్రోక్‌తో ఎడ్మిట్ కాబడిన వ్యక్తి చనిపోవడం జరిగింది. ఆ ఎనిమిది రోజులలో దాదాపు రు. 36 వేలు ఆ హాస్పిటల్‌లో ఖర్చు వచ్చిందని మనవి చేస్తున్నాను. రు. 36 వేలు 8 రోజులలో ఖర్చు చేసేటటువంటి పరిస్థితి ఉన్న పేషెంటుకు ప్రాణ రక్షణ గ్యారంటీ లేదు.

పేద ప్రజలకు ఏ విధంగా ఉచితంగా సదుపాయాలను కలుగజేస్తారు? జబ్బులు రాగానే వారి ప్రాణాలు కాపాడలేకపోతున్నారు. పేద ప్రజలకు ఉచితంగా యిస్తాము అంటున్నారు. మైనర్ ఆపరేషన్‌కు కనీసం రూ. 5,000 అవసరం అయ్యే పరిస్థితి ఆ ఆసుపత్రిలో ఏర్పడింది. శ్రీ జనార్ధన్ రెడ్డిగారు తమ లెటర్‌లో యిచ్చిన విషయాలు వాస్తవమే. వృద్ధురాలికి ట్రీట్‌మెంట్‌కు రూ. 15 వేలు కావాలని, ఆ డబ్బు పోగు చేయడానికి ఆస్కారం లేదు కనుక లయన్స్ క్లబ్ నుండి ప్రొవైడ్ చేయండని డాక్టర్ గారే స్వయంగా వ్రాసే పరిస్థితి వచ్చింది. డబ్బు లేక పోతే హాస్పిటల్‌లో ట్రీట్‌మెంట్ యివ్వలేమని ఒప్పుకుంటున్నారు. 12-40 p.m.

మిస్టర్ స్పీకర్:—చాలా పెద్ద సప్లిమెంటరీ అయిపోయింది యిది.

శ్రీ ఎ. నరేంద్ర:- అందుచేత, నేను మనవి చేసేది ఏమంటే నిజాం ఆర్థోపెడిక్ హాస్పిటల్‌ను ఎందుకు యివ్వడం జరిగిందని, దానికి కారణాలు ఏమయినా వుంటే చెప్పవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వం ఆదే. పద్ధతిలో నడపడానికి ఆస్కారం లేకపోయింది. ఆస్కారం వున్నా కూడా...

(బెల్)

ఆ విధంగా సుబ్బారావుగారిని డైరెక్టర్‌గా నియమించవలసిన అవసరం ఏమి వచ్చిందో తెలుపవలసిన అవసరం వుంది.

శ్రీ మహమ్మద్ జానీ:—అధ్యక్షా, ఇది చరిత్రాత్మకమైన ఆసుపత్రి. నైజాము నవాబు గారు ఆ కాలంలో....

మిస్టర్ స్పీకర్:—కేవలం ఇంపార్టెంట్ విషయాలు మాత్రమే... 30కి దీనికి అదే తేడా.

శ్రీ మహమ్మద్ జానీ:— ఉపన్యాసానికి పోవడం లేదు. దాని ప్రాముఖ్యతను గురించి చెబుతున్నాను.

Mr. Speaker:–You are only calling the attention of the Minister. This is not under Rule 304.

Sri Mohd. Jani:—Sir, this is part of calling attention పేద ప్రజలను, పిల్లలను, వ్యాధులతో బాధ పడుతున్న ప్రజలను ఆదుకోవడానికి నిజాం నవాబు ఈ హాస్పిటల్‌ను నెలకొల్పడం జరిగింది. దాన్ని యింకా సమర్థవంతంగా నడపడం కోసం, ప్రజలకు వైద్య సౌకర్యాల కోసం 1976లో ఆ నాటి ప్రభుత్వం ఈ ఆసుపత్రిని స్వాధీనం చేసుకున్నది. ఈ నాడు ఈ ప్రభుత్వం 1976 నాటి నిర్ణయాన్ని కాదని ఈ నిర్ణయం తీసుకున్నది. దాన్ని యింకా సమర్థవంతంగా నడపడం పోనిచ్చి స్వయం ప్రతిపత్తి గల సంస్థకు యిచ్చింది. పేద ప్రజలకు వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామంటున్నారు. ఈ విషయంలో ప్రజలు ఆందోళన చేస్తున్నారని నేను ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నాను. అ బలీయమైన కారణాలు ఏమిటి? ఏ విధంగా పేద ప్రజలను ఆదుకోగలుగుతున్నారు. స్వయంప్రతిపత్తి కలిగిన ఆసుపత్రి ద్వారా ఏ విధంగా ఆదుకుంటున్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యం. యస్. యస్. కోటేశ్వరరావు:—అధ్యక్షా, నేను అన్ని విషయాలనూ వివరంగా స్టేట్‌మెంట్‌లో చెప్పాను. వారు తమ ప్రసంగంలో కొన్ని ఆరోపణలను చేశారు. ఈ నాడు నిజాం ఆర్థోపెడిక్ ఇన్‌స్టిట్యూషన్ మామూలు జనరల్ హాస్పిటల్ వంటిది కాదు. అది స్పెషలిస్టు కేర్ కొరకు తీసుకున్నది. దానిని ఆల్ ఇండియా మెడికల్ ఇన్‌స్టిట్యూట్ స్థాయికి పెంపొందించడానికి అత్యాధునికమైన పరికరాలను ఏర్పడానికి, ఇతర దేశాలలో వున్న ఆధునికమైన ఎక్విప్‌మెంట్‌ను తీసుకువచ్చి పెట్టడానికి ప్రభుత్వం దానికి రూ. 8 కోట్ల దాకా ఖర్చు చేయడానికి కూడా సిద్ధపడిందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. మొట్టమొదట, దాన్ని అటానమస్ ఇన్‌స్టిట్యూట్‌గా ఎందుకు చేశారని అడుగుతున్నారు. అటానమస్ ఇన్‌స్టిట్యూట్‌గా చేసిన మాట వాస్తవం. ముఖ్యమంత్రి చైర్మన్‌గా వున్నారు. హెల్తు మినిస్టర్, ఎక్స్ అఫిషియో మెంబర్స్, ఛీఫ్ సెక్రటరీస్ వున్నారు రినౌన్డ్ ఎక్స్‌పర్ట్స్ డైరెక్టర్స్‌గా వున్నారు. ఆ సంస్థను అటానమస్ ఇన్‌స్టిట్యూట్‌గా చేయడానికి కారణం, ఆ సంస్థను అభివృద్ధి చేయాలని, ఆల్ ఇండియా మెడికల్ ఇన్‌స్టిట్యూట్ స్థాయికి తీసుకు వెళ్ళాలని మాత్రమే. ప్రతి ఫైల్ గురించి ప్రభుత్వంతో అప్రోచ్ అయ్యే పని లేకుండా, బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ నిర్ణయం తీసుకోవడానికి, త్వరగా డెవలప్ చేయడానికి అటానమస్ ఇన్‌స్టిట్యూట్‌గా చేయడం జరిగింది. కేవలం ప్రభుత్వం చేతిలో వుంటే, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్, ప్రైవేట్ సంస్థలు, వీటన్నిటి నుండి డబ్బును సమకూర్చుకోవడానికి వీలు లేదు. గవర్నమెంట్ లోన్‌ను రెయిజ్ చేయలేదు. అటానమస్ బాడీ

లోన్సును రెయిజ్ చేయగలదు. బయట వున్నటువంటి వివిధ రకాలయిన సంస్థల నుండి కూడా డొనేషన్స్‌ను తీసుకొని డెవలప్ చేయడానికి, ప్రభుత్వం కూడా నిధులను యివ్వడానికి సిద్ధపడింది. అయితే యింతకు ముందు మాట్లాడుతూ, 1978 నుండి వుందని అన్నారు. కానీ 1978లో ఉన్న వైద్య విధానం, యిప్పుడు వున్న వైద్య విధానం వేరు. వైద్య విధానంలో మోడరన్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటు చేయాలని, సూపర్ స్పెషాలిటీగా వుండే విధంగా చేయాలనీ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ప్రభుత్వం ఇంతవరకు యిచ్చిన నిధులు వున్నప్పటికి, రెగ్యులర్‌గా రికరింగ్ ఎక్స్‌పెండిచర్ ఏమి తక్కువగా యివ్వడం లేదు. నాన్ ప్లాన్ మరియు ప్లాన్ స్కీమ్స్ క్రింద రూ. 8 కోట్లు యివ్వడం జరుగుతోంది ఆదే విధంగా ఈనాడు ప్రభుత్వం యిచ్చే 8 కోట్ల రూపాయలను, ఈనాడు సమాజంలో ఉన్న పేదలు, ఉన్నత వర్గాల వారు, అదే విధంగా ఎంప్లాయీస్ అందరూ కూడా వినియోగించుకుంటున్నారు. రూ. 8 కోట్లతో వున్నటువంటి సదుపాయాలను ఎక్కువగా వలుకుబడి వున్నటువంటి వర్గాల వారు వినియోగించుకోవడం జరుగుతోంది. ప్రభుత్వం యిప్పుడు ఏమి చేసిందంటే, 8 కోట్ల రూపాయలను కూడా కేవలం పేద ప్రజానీకానికి ఖర్చు చేయడానికి నిర్ణయం తీసుకున్నది. పేద ప్రజానీకానికి న్యాయం చేకూర్చేందే తప్ప అన్యాయం చేయలేదని మనవి చేస్తున్నాను. అదే విధంగా ధనిక, ఉన్నత వర్గాల వారు వచ్చినప్పుడు వారి స్థోమతను బట్టి డబ్బు వసూలుచేయాలనే నిర్ణయమును ఆటానమస్ సంస్థ చేయడం జరిగింది. అదే విధంగా ప్రభుత్వోద్యోగులు వెళ్ళినప్పుడు వాళ్ళ దగ్గర ఛార్జి చేయగా వచ్చిన డబ్బును ప్రభుత్వం రియంబర్స్ చేయాలనే నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం యిచ్చే గ్రాంట్ అంతా పేద వారికే వినియోగపడాలి, అందరికీ కలిపి వినియోగపడకూడదు, ఉన్నత వర్గాల వారిని తప్పించాలనే నిర్ణయం ప్రభుత్వం తీసుకోవడం వల్ల, ఈ ఛార్జి చేసే సిస్టం ప్రవేశపెట్టడం జరిగింది. ఈనాడు స్టాటిస్టిక్స్ తీసుకుంటే, 250 మంది ఇన్‌పేషెంట్స్ వుంటే అందులో పే చేసే వారు 20 మంది వున్నారు. అదే విధంగా ఔట్ పేషెంట్స్ 180 మంది వుంటే అందులో 80 మంది మాత్రమే రూ. 5/- కట్టి రిజిస్టర్ చేయించుకుంటున్నారు. ఇలా ఎందుకు చేశారు, అభివృద్ధి చేయడానికా, కాదా అనే విషయం గౌరవసభ్యులు గమనించాలని నేను మనవి చేస్తున్నాను. పేద వారికి అన్యాయం చేయడానికి కాదు, మేలు చేయాలనే యిలా చేయడం జరిగింది. ప్రభుత్వం యిచ్చే గ్రాంట్ మొత్తం పేద వారికే ఖర్చు చేయడం జరుగుతుంది. ఉన్నత వర్గాల వారినుండి ఫీజ్ వసూలు చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. అదే విధంగా సుబ్బారావు గారి గురించి చెప్పారు. రాజకీయంగా మన మధ్య ఏమయినా వుంటే మనం మనం ఆరోపణలు చేసుకోవచ్చు. ఆయన కొన్ని లక్షల రూపాయలు సంపాదించుకొనే స్థితిలో వుండి, అమెరికా ఇతర దేశాలలో, పేరు ప్రఖ్యాతులు తెచ్చుకొని, రినౌన్డు రేడియాలజిస్టుగా ప్రఖ్యాతిగాంచిన వ్యక్తి. ఎలక్ట్రానిక్

ఎక్విప్‌మెంట్ అంతా యిక్కడ వున్నప్పటికీ స్పెషలిస్టుల అక్వయింటెన్స్ లేదు. ఎక్విప్‌మెంట్ తెచ్చుకొని ఉపయోగపెట్టుకోలేక ఇబ్బందులు పడుతూ వుంటాము ఎక్విప్‌మెంట్ మొదలయిన వాటి విషయంలో టెక్నికల్ సలహాలు యిచ్చే వారు లేరని వారిని రిక్వెస్టు చేస్తే ఒక్క సంవత్సరం మాత్రమే వుండడానికి ఆయన ఒప్పుకోవడం జరిగింది. ఆయన ఉద్యోగం లేకనో, పెత్తనం చేయడానికో రాలేదు. ముఖ్యమంత్రిగారికి ఆయన బంధువు కాదు. పొలిటికల్ మోటివేషన్ కోసం అనవసరం అయిన ఆరోపణలు చేయడం దురదృష్టకరమైన విషయంగా నేను భావిస్తున్నాను. అదే విధంగా ఈనాడు ఆసుపత్రులకు వివిధ రకాల జబ్బులతో బాధ పడేవారు వస్తూ వుంటారు. కొన్ని పొరబాట్లు జరిగి వుండవచ్చు. పేషెంట్ ఆశించిన విధంగా ఒక్కొక్కసారి జరగకపోవచ్చు. హార్టు అటాక్ వల్ల పేషెంట్ చనిపోయారని నరేంద్రగారు ఆరోపణ చేశారు. నిజాం ఆర్థోపెడిక్ హాస్పిటల్ అని కాదు ప్రపంచంలో ఏ హాస్పిటల్ అయినప్పటికీ జబ్బు అటువంటిది. దానికి చనిపోవడం జరుగుతూ వుంటుంది. అదే విధంగా నిజాం హాస్పిటల్‌లో ప్రాణం తెచ్చుకున్న వారు వున్నారు. ఏ విషయాన్ని ఆ విషయంగా భావించాలే తప్ప జనరలైజ్ చేసి మాట్లాడవద్దని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఒక్కొక్కసారి అక్కడ వున్న ఎక్స్‌పర్ట్సు పేషెంట్ యొక్క ఫిట్‌నెస్‌ను బట్టి ఆపరేషన్ చేయవలసి

12-50 p.m. వుంటుంది. ఓపెన్ హార్ట్ సర్జరీ చేసేటప్పుడు, లేదా పేస్ మేకర్స్ పెట్టేటప్పుడు పేషంట్ కండిషన్ సరిగా లేనప్పుడు మరి కొన్నాళ్లు వాయిదా వేయడం జరుగుతూ ఉంటుంది. ఇవన్నీ గౌరవనీయ సభ్యులు అపార్థం చేసుకొనే అవకాశం ఉంది. అయితే అక్కడ పూర్తిగా, అంతా సక్రమంగా జరుగుతోందా, పొరపాట్లు జరగలేదా అంటే జరగవచ్చు. పొరపాట్లు జరిగినప్పుడు గౌరవనీయ సభ్యులు వాటి పైన ఎంక్వయిరీ చేయవచ్చు. లేకపోతే ప్రభుత్వ దృష్టికి, అక్కడ ఉన్న డైరక్టర్ దృష్టికి తీసుకురావచ్చు ఇంకా సభ్యులు ఏమైనా సూచనలు చేస్తే సెట్‌రైట్ చేయడం జరుగుతుందని మరొకసారి గౌరవనీయ సభకు మనవి చేస్తున్నాను అది అట్లా చేసినందువల్ల అక్కడ ఉన్నటువంటి పేద ప్రజానీకానికి పరిశుభ్యం ఇచ్చేటటువంటి డబ్బు అంతా కూడా ఎక్కువగా వినియోగ పడుతుంది. పేదవాడికి మేలు జరిగిందే కాని నష్టం జరగలేదని గౌరవనీయమైన సభకు మనవి చేస్తూ మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖర రెడ్డి :—నిజాంగారి ప్రభుత్వం చాలా మైజర్‌లీ ప్రభుత్వం అనే పేరు ఉండేది. ఆయన బాగా పిసినారి అనే పేరు ఎక్కువ ఉండేది. కాని దురదృష్టవశాత్తు ఆయన పోతూపోతూ ఒక సామెత చెప్పినట్లు—తండ్రి చచ్చిపోయేటప్పుడు కొడుకుతో, తండ్రి చాలా దుర్మార్గుడని పేరు పొందాడు, నన్ను మంచివాడు అని అనిపించమని చెప్పాడుట. అదే పరిస్థితులలో ఈ రోజు ఎట్లా ఉన్నది అంటే నిజాంగారే చాలా మంచివారు అనే పద్ధతిలో ఈ ప్రభుత్వం పనిచేస్తూ ఉంది. అసలు విషయం ఏమిటంటే, గ్రీన్‌కార్డ్

హోల్డర్స్‌కి ఫ్రీ అంటున్నారు. గ్రీన్ కార్డు ఎవరికి వర్తిస్తుంది? 5 ఎకరాలకంటే తక్కువ భూమి ఉన్న వారికి వర్తిస్తుంది. అది డ్రైలాండ్. అధ్యక్షా, మీరు తెలంగాణా ప్రాంతమునుంచి వచ్చారు. ఈ చుట్టుప్రక్కల విషయాలు మీకు బాగా తెలుసు. 5 ఎకరాల డ్రైలాండ్ అంటే, హైదరాబాదు సిటీ కాదు ప్రక్కన, 5 వేల రూపాయలు అవ్వ. మంత్రిగారు రిఫరల్ హాస్పిటల్ అని చెప్పారు, ఒప్పుకుంటున్నాను. ఏదయినా ఒక పెద్ద ట్రీట్‌మెంటుకి రు. 10 వేలు, రు. 20 వేలు అవసరం అయినప్పుడు Is it not the duty of the Government which is worth its salt, to provide medical aid to those who are in dire need of it and who are too poor to afford any expenditure? రు. 5 వేలు మొత్తం అవకాశం లేని వారికి కూడా డబ్బు ఇస్తేనే తప్ప ట్రీట్‌మెంట్ ఇవ్వము అంటే ఇదెక్కడి న్యాయం? మీరు బేక్‌వర్డ్ క్లాసు వారికి రు. 12 వేలని సీలింగ్ పెట్టారు. ఇక్కడ కూడా పెట్టండి. రు. 12 వేల ఆదాయం తక్కువ ఉన్న ప్రతి వారికి ఫ్రీ ట్రీట్‌మెంట్ ఇస్తామని చెప్పండి. డబ్బు బాగా దండిగా ఉన్న వారి నుంచి, ఇన్‌కమ్ టాక్స్ ఎసెస్ నుంచి, పెద్ద పెద్ద అధికారులు, ఆఫీసర్స్‌నుంచి, నెలకు లక్షల రూపాయలు సంపాదించే వారి నుంచి వసూలు చేయండి, అభ్యంతరం లేదు.

Mr. Speaker :—It is one side of the system. System is there perhaps arrangements require some improvement. అది ఒక పద్ధతి కాని అసలు మొత్తం సిస్టమ్‌నే ఎటాక్ చేస్తే?

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :—నేను అనేది అదే. బాగా దండిగా డబ్బు ఉన్న వారి నుంచి వసూలు చేయండి. ఇన్‌కమ్—టాక్స్ ఎసెసీస్ నుంచి వసూలు చేయండి. బి. సి. లకు ఈ ప్రభుత్వం డిసైడ్ చేసినట్లుగా కనీసం రు. 12 వేల ఆదాయం కన్నా తక్కువ వచ్చే ప్రతి వారికి ఫ్రీ మెడికల్ ఎయిడ్ ఇస్తామని చెప్పండి. ఇది రిఫరల్ హాస్పిటల్ కాబట్టి చెపుతున్నాను.

డాక్టర్ ఎమ్. ఎన్. ఎస్. కోటేశ్వరరావు :—లేనిపోని ఫోబియా బహుశా క్రియేట్ చేశారు అనుకుంటాను. రు. 12 వేలే కాదు. ఇంకా ఎక్కువ ఇన్‌కమ్ ఉన్నవారు ఈ వేళ పే చేయడం లేదు. స్టేటస్టిక్ చెప్పాను. ఈ వేళ మీరు హాస్పిటల్‌కి వెళ్ళి చూసుకున్నా ఉన్న 250 మంది ఇన్‌పేషెంట్స్‌లో 20 మంది మాత్రమే పే చేస్తున్నారు. సుమ్మా దానిలో కొంచెం పే చేసే వారు, పూర్తిగా పే చేసే వారు ఉన్నారు. They are not insisting also వివిధ రకాలుగా ఉన్నారు, ఒ.పి. కి వచ్చే 180 మందిలో only 30 people are paying Rs. 5/- for registration. అందువల్ల పోలసీ ఒప్పుకున్నందుకు రాజశేఖర రెడ్డి గారిని అభినందిస్తున్నాను. దానిలో ఇబ్బందులు సబ్బందులు ఉంటే తప్పకుండా వాటిని పరిశీలించడం జరుగుతుంది.

డాక్టరు వై. ఎస్. రాజశేఖరరెడ్డి :—కనీసం అంతవరకైనా ఇవ్వకున్నారా?

డాక్టరు ఎం. ఎస్. కోటేశ్వరరావు :—గౌరవసభ్యులు ఏదైనా ఇన్కమ్ గ్రూపు విషయం అంటే వారు సూచనలు ఇస్తే పరిశీలించవచ్చు.

## PAPERS LAID ON THE TABLE OF THE HOUSE.

Mr. Speaker :—All the Papers are deemed to have been laid on the Table of the House.

The following Papers were laid on the Table of the House :

1. COPIES OF NOTIFICATIONS UNDER SUB-SECTION (5) OF SECTION 217 OF THE A.P. GRAM PANCHAYATS ACT, 1964.

Copies of the following notifications, with which certain Rules have been made, as required under sub-section (2) of section 69 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959 and under sub-section (5) of Section 217 of the Andhra Pradesh Gram Panchayats Act, 1964.

| S.No. (1) | G.O.Ms. No. and Date (2) | Date of publication in Gazette (3) |
|---|---|---|
| 1. | G.O.Ms. No. 219, P.R. & R.D. (Sam I) Department, dated 21-5-1986. | 23–5–1986. |
| 2. | G.O.Ms. No. 258, P.R. & R.D. (Pts. II) Department, dated 11-6-1986. | 11–6–1986. |
| 3. | G.O.Ms.No. 268, P.R. & R.D. (Pts. II) Department, dated 12-6-1986. | 12–6–1986. |

2. ANNUAL ACCOUNTS & REPORT OF THE HYDERABAD CHEMICAL FERTILIZER LIMITED FOR THE YEAR 1984.

Copy of the Annual Accounts and Report of the Hyderabad Chemicals and Fertilizers Limited, for the year ended 1984 as required under Section 610-A of the Companies Act, 1956.

3. EIGHTH ANNUAL REPORT OF A. P. FOREST DEVELOPMENT CORPORATION LTD, FOR 1982–83.

Copy of the Eighth Annual Report on the working of the Andhra Pradesh Forest Development Corporation Limited, for the financial year 1982–83, in pursuance of Section 619–A of the Companies Act, 1956.

## DISCUSSION ON DROUGHT SITUATION IN THE STATE

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— గత మూడు సంవత్సరాల నుండి రాష్ట్రములో వర్షాలు బాగా తగ్గిపోయి కరువు పరిస్థితి ఏర్పడింది. మూడు సంవత్సరాల కంటే కూడా ఈ సంవత్సరం కరువు పరిస్థితి చాలా అధ్వాన్నముగా ఉన్నదని నేను మనవి చేస్తున్నాను. మన రాష్ట్రములో సామాన్యముగా ఈ సౌత్ వెస్ట్ మాన్‌సూన్‌వల్ల జూన్ ఫస్ట్ వీక్ నుంచి సెప్టెంబరు లాస్ట్ వీక్ వరకు ఎక్కువ భాగములో వర్షం పడుతుంది. రీజియన్ వైజ్‌గా చూస్తే ఏవరేజ్‌గా కోస్టల్ జిల్లాలలో 979 మిల్లీ మీటర్లు, రాయలసీమలో 820 మిల్లీ మీటర్లు, తెలంగాణా ప్రాంతములో 820 మిల్లీ మీటర్లు వర్షం కురుస్తుంది. కాని గత సంవత్సరం కూడా వర్షాలు తగ్గినందువల్ల మన రాష్ట్రానికి ఎంతో నష్టం కలిగింది. ఈ నష్టం గురించి మనం లెక్కలు తీసుకుంటే మనము పంట పండించే భూములలో కూడా పంట ఎంతో తక్కువైనదన్న విషయం కూడా నేను మనవి చేస్తున్నాను. మెట్ట ప్రాంతాలలో ఉన్నటువంటి భూములలో 7 లక్షల హెక్టార్లలో మెట్ట ప్రాంతము లోపల వర్షాలు లేనందువల్ల పంటలు ఎండిపోవడం జరిగింది. అదే విధంగా మైనర్ ఇరిగేషన్ లోపల 2.5 లక్షల హెక్టార్లలో నారు వేసే అవకాశం లేకుండా పోయింది. మేజర్ ఇరిగేషన్ విషయం వచ్చేసరికి సుమారుగా 6 లక్షల హెక్టార్ల భూమిలో ట్రాన్స్‌ప్లాంటేషన్ చేసేటందుకు అవకాశం లేకుండా పోయింది. ఇవన్నీ చూస్తే రాష్ట్రములో కొన్ని వందల కోట్ల రూపాయలు రైతాంగానికి 1-10 p. m
నష్టం కలిగింది. కొన్ని వందలకోట్ల రూపాయల నష్టం రైతాంగానికి ఈ రాష్ట్రంలో కలిగింది. ఈ సంవత్సరం పరిస్థితి ఇంకా అధ్వాన్నంగా ఉంది. నార్త్ కోస్తా ఏవో ఒకటి, రెండు జిల్లాలలో కొంత ఏవరేజ్ తగ్గినా, మిగతా ప్రాంతాలలో, జిల్లాలలో జూలై వర్షపాతం లెక్క చూస్తే, 71 శాతం తగ్గింది అంటే చాలా అధ్వాన్న పరిస్థితి ఉన్నట్లు. ఇటువంటి అధ్వాన్న పరిస్థితులలో రైతును ఆదుకోనవలసిన అవసరం ఎంతయినా ఉంది. ఒక వైపు వర్షాలు లేక రైతులు బాధపడుతున్న సమయంలో కొన్ని పంటల ధరలు విపరీతంగా పడిపోవడం మన రాష్ట్ర దురదృష్టం అనుకోవాలి. మిర్చి, గుంటూరు, వరంగల్‌లలో ఇంకా కొన్ని ప్రాంతాలలో గత సంవత్సరం అమ్మిన ధరకంటే సగం కూడా లేని పరిస్థితి ఉంది. ప్రత్తి ధర కూడా అట్లాగే ఉంది. తెల్ల దోమ వచ్చి పంటనష్టం అయింది. ప్రకాశం జిల్లాలో నేను చూసినప్పుడు మార్క్‌ఫెడ్ వారు రు. 2 కోట్ల విలువ గల ప్రత్తి కొన్నారు. రెండున్నర నెలలయినా ఇంతవరకు డబ్బు లేదు అని రైతులు చెబుతుంటే విపరీతమైన బాధ కలిగింది. వేరుశెనగ విషయంలో ప్రభుత్వం తప్పు నిర్ణయం తీసుకొంది అనుకోవచ్చును. కర్ణాటకకు పంపరాదని చెక్‌పోస్టులు పెట్టినందున, అనవసరంగా నిర్బంధించినందున కర్ణాటకకు రైతులకు వచ్చే ఆదాయం కంటే ఇక్కడి రైతులకు తక్కువ ఆదాయం వచ్చే అవకాశం ఇచ్చాము. ధాన్యానికి కూడా అనవసరంగా చెక్ పోస్టులు పెట్టినందున, ఇంటర్ డిస్ట్రిక్టు రెస్ట్రిక్షన్స్ పెట్టినందున రైతులకు రావలసిన ధర రావడం లేదు. ఈ ఇబ్బందు లన్నీ రైతులు ఎదుర్కొంటున్నప్పుడు రైతుల మంచి ఆదాయం వచ్చేటప్పుడు ఈ

పరిస్థితి మరింత కష్టంగా ఉంటుంది. ఎక్సైజ్ రూపంలో, ఇంకా ఏ విధంగా చూసినా, మార్కెటింగ్ ఫీజు, సేల్స్ టాక్సు, ఎక్సైజ్ ఇన్‌కం, సారాయిలో వచ్చే ఎక్సైజ్ ఇన్‌కం. ప్రభుత్వానికి షుగర్ ఇండస్ట్రీస్ నుంచి, షుగర్ ఫ్యాక్టరీల నుంచి రు 60 లక్షల టన్నుల చొప్పున మొలాసిస్ ప్రభుత్వానికి అందితే ఈ రోజు ఒక టన్నుకి రూ. 5 వేల నుండి రూ. 10 వేల వరకూ ప్రభుత్వానికి సంపాదన ఉంది. మేజర్ పోర్షన్ రైతుల వల్ల వస్తున్నది. ఈ పరిస్థితిలో రైతులను ఆదుకోవలసిన అవసరం ఉంది మూడు, నాలుగు నెలల నుంచి రైతులు ఎంతో ఇబ్బంది పడుతున్న పరిస్థితిలో, కోఆపరేటివ్ బ్యాంకు వారు, అగ్రికల్చర్ ల్యాండ్ డెవలప్‌మెంట్ బ్యాంకు వారు గ్రామాల మీద పడి తలుపులు పగలగొట్టి, ముంతలు వస్తువులు విచక్షణ లేకుండా ఎటాచ్ చేసి, వేలం వేసి నానా ఇబ్బందులు పెడుతున్న విషయం ప్రతి జిల్లాలో ఉంది. ఇటువంటి ఇబ్బందులు పెడుతున్నంత మాత్రాన ఈ డబ్బు వసూలు అయిందా అంటే అది లేదు. నా కళ్లతో చూసాను. రెండు, మూడు అగ్రికల్చర్ డెవలప్‌మెంట్ బ్యాంకు ఆఫీసులను చూసాను. 10, 20, 30 మోటార్లను ఆఫీసులలో పెట్టారు. రైతులు ఏమి కావాలి? పంటలు నాశనం కావా? ఎక్కడకు పోతారు? ఎక్కడ అప్పులు తెస్తారు? వర్షాలు పడితే ఒక నెల మోటారు లేకున్నా పంటలు ఎండిపోవు అనే టైములో అయితే కొంత సమంజసంగా ఉంటుంది. నడి ఎండకాలంలో నోటీసయినా ఇవ్వకుండా మోటార్లు స్వాధీనం చేసుకొని, ఆఫీసుల్లో ఉంచుకొన్న సంఘటనలున్నాయి. జిల్లా పరిషత్ మీటింగులలోనూ డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ కమిటీ మీటింగులలోను ఆ జిల్లా మంత్రులు ఏమైనా ఆదేశాలివ్వాలి. ఈ విషయంలో మంత్రి రామచంద్రా రెడ్డి గారిని అభినందించాలి. అటువంటి కలెక్షన్లు ఈ జిల్లాలో చేయరాదని వారన్నారు. ఆ విధంగా ఎంత మంది నిర్ణయం చేశారనేది నేను చెప్పలేను. ఎన్నో సార్లు సహకార శాఖ మంత్రిగారు చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన నోట్ ప్రకారం రు. 10 కోట్లకు పైగా రీఫేజ్ చేసేందుకు కలెక్టు అయ్యే అవకాశం లేదు. పంటలు లేవు. రీఫేజ్ చేసే పరిస్థితి లేదు. ఒక పది కోట్ల రూపాయలను రీఫేజ్ చేయడానికి ప్రభుత్వం మంజూరు చేయడం సమంజసం. కానీ ఇప్పుడు పరిస్థితి ఏమంటే నిన్న హిందూ పత్రికలో వచ్చిన వార్త ప్రకారం మన రాష్ట్రానికి ప్రక్కన గల తమిళనాడులో రు. 125 కోట్ల కోఆపరేటివ్ సంస్థల అప్పులను మాఫీ చేసినది. ఈ నాడు రైతులు నిజంగా అప్పులను తీర్చే స్థితిలో ఉన్నారా? మహారాష్ట్ర, కర్ణాటక ప్రభుత్వాలు కొన్ని సార్లు ఈ రకంగా మాఫీ చేశాయి. హైదరాబాదు గవర్నమెంట్ తక్కావి రుణాలను పూర్తిగా రద్దు చేసింది. మూడు సంవత్సరాల నుంచి ఉన్న పరిస్థితి బట్టి, చిన్న రైతులకు అయినా కనీసం మాఫీ చేస్తే బాగుంటుందనే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఈ అప్పుల కలెక్షన్‌ను అతిత్వరలో ఆపేసి, రీఫేజ్ చేయడమే కాకుండా, అగ్రికల్చరల్ ల్యాండ్ డెవలప్‌మెంట్ బ్యాంకు లోన్ కాని, కోఆపరేటివ్ బ్యాంకు లోను కాని అన్నీ ఆపేసి, రైతులను ఆదుకోవలసిన సమయం వచ్చిందని మనవి చేస్తున్నాను. రైతుల పరిస్థితి

ఏమిటి? గ్రామాల్లో నూటికి 80 మంది డైరెక్ట్, ఇన్‌డైరెక్టుగా వ్యవసాయం మీద ఆధారపడిన జనాభా ఉంది. బాంబే, మద్రాసు కలకత్తా, హైదరాబాదు వంటి పెద్ద నగరాలలోని పెద్ద సినిమా హాల్ వాల్యూ అంత కూడా ఉండదు, రైతుల ఆస్తి అంతా కలిపినా, అటువంటి పరిస్థితిలో వారికి ఈ రిలీఫ్ ఇవ్వవలసిందే. నిన్న చర్చించాము, ప్రయివేట్ లోన్ చాలా మంచిది. ప్రభుత్వం రిలీఫ్ ఇచ్చింది. ఇది కొన్ని పంటల కోసం పనికి వస్తుంది. కాని పెద్ద రిలీఫ్ కాదు. సహకార బ్యాంకుల ద్వారా వేవ్ చేస్తేనే బాగుంటుంది. పెద్ద ఎత్తున రైతులకు సహాయం చెయ్యాలంటే కోఆపరేటివ్ లోన్స్ మాఫీ చెయ్యాలి.

నీటి విషయం కూడా చాలా సమస్యగా ఉంది. మన రాష్ట్రంలోనే కాకుండా వేరే రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాలలో వర్షపాతం తక్కువగా ఉన్నందున త్రాగే నీటికి, వ్యవసాయ నీటికి సమస్య ఏర్పడింది. దీనికి లాంగ్‌టర్మ్ పాలసీగా ప్రయత్నం చేయాలి. 1962 లో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాబ్లం విలేజస్ లిస్టును పంపమని అడిగితే రాష్ట్ర ప్రభుత్వాలన్నీ పంపాయి. ఆ లిస్టు ఈ రోజు చూస్తే అర్థరహితంగా ఉంది. అవే ప్రాబ్లం విలేజస్ ఇప్పుడూ ఉన్నాయా అంటే అది కాదు. ఎక్కడ చూసినా ప్రాబ్లం విలేజస్ ఉన్నాయి. అప్పుడు సమస్యా గ్రామాలుగా లేనివి కూడా ఇప్పుడు సమస్యా గ్రామాలుగా మారిపోయాయి. ఎన్నో గ్రామాలలో బోర్స్ ఎండిపోయాయి, ఓవర్ ఫ్లో ఉండే బోర్స్‌లో కూడా నీరు లేని పరిస్థితి ఉంది. నా నియోజక వర్గంలో 20 సంవత్సరాల క్రితం 40, 50 అడుగులకే కావలసినంత నీరు ఉండేది, ఈ సంవత్సరం 100 అడుగులకు పోయింది. ఈ పరిస్థితి ఒక్క జిల్లాలోనే కాదు. రాయలసీమ, తెలంగాణా, ఆంధ్రాలోని అప్ ల్యాండ్ ఏరియాలోని అన్ని ప్రాంతాలలో ఉంది. దీనిని రీటెయిన్ చేయడానికి, మెయిన్‌టెయిన్ చేయడానికి ఏమి చేయాలి అనేది 1-10 p.m. తీవ్రంగా ఆలోచించాలి. మనం రిగ్స్ బోర్ వెల్స్ వేసుకుంటూ పోతున్నాం. ఇవన్నీ కూడా ఎన్నిసార్లు వేసినా, ఎంత లోతు వేసినా, దిన దినం బోర్స్‌లోని వాటర్ క్రిందికి పోతున్నది. దానిని ఇంకా డీప్ చేస్తున్నారు. ఒక బోర్ వెల్ వేస్తే చుట్టు ప్రక్కల ఉన్న బోర్ వెల్స్ ఎండి పోతున్నాయి. ఒక పెద మనిషి బోర్ వెల్ వేసుకుంటే, చుట్టు ప్రక్కల ఉన్న బీద వారి బావులు అన్నీ ఎండి పోతున్నాయి. వాటర్ టేబిల్ మెయిన్‌టెయిన్ చేసేందుకు, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్‌లలో పెద్ద ఎత్తున పర్క్యులేషన్ ట్యాంక్స్ సిస్టం తీసుకొన్నారు. డబ్బు కేవలం పర్క్యులేషన్ ట్యాంక్సు మీద ఖర్చు పెట్టవలసిన అవసరం ఉంది. కంటూరు బండింగ్, సాయిల్ ఎరోజన్ ఆపేటందుకు ఎంతో సీరియస్‌గా ఆలోచించాలి కానీ అంత సీరియస్‌గా ఆలోచించడం లేదు. ఈ పరిస్థితి ఇట్లా ఉంటే చాలా గ్రామాల్లో ఇంతవరకూ విత్తనాలు వేయలేదు. విత్తనాలు వేసిన చోట మొలవలేదు. ఒకవేళ మొలచినా ఎండిపోతున్నాయి. రైతులు ఇంత దుష్పరిణామాలను ఎదుర్కొంటున్న సమయంలో ప్రభుత్వం చేయవలసిన పని, కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా పశు గ్రాసం

గురించి, చాలా ఇబ్బంది ఉంది. జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబరు కూడా వస్తున్నది. సౌత్ వెస్ట్ మాన్‌సూన్ తప్ప, నార్త్ నుంచి బే ఆఫ్ బెంగాల్ నుంచి వచ్చే మాన్‌సూన్ వర్షం రానే రాదు. ఈ మాన్‌సూన్ పోతే వీరికి తక్షణ గ్రాసం గురించి వేరే మార్గం లేదు. ఇప్పటికే వన్ మంత్ దాటి పోయింది. ఈ ప్రాంతాలలో మనం త్వరంగా కార్యక్రమాలు తీసుకోవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా హైదరాబాదు పట్టణంలో—అధ్యక్షా, ఇది తమరికి కూడా బాగా తెలుసు. గత 40 సంవత్సరముల నుంచీ నేను కూడా హైదరాబాదు పట్టణం చూస్తున్నాను. ఉంటున్నాను తమరు కూడా అంతకంటే ఎక్కువ కాలం నుంచీ హైదరాబాదు పట్టణంలో ఉంటున్నారు. ఎప్పుడూ కూడా చరిత్రలో రెండు రోజులకు ఒకసారి అని కూడా ఉదయం అరగంట సేపు నీళ్లు ఇచ్చినది లేదు పరిస్థితులు అలా వచ్చాయి, ఇస్తున్నారు. ఈ పరిస్థితులను దూరం చేసుకోవడానికి కేవలం వర్షం వస్తే, ఈ సంవత్సరం దాటిపోతుంది అనే సమస్య కాదు. హైదరాబాదు రిక్వయిర్‌మెంటు గురించి పర్మనెంటు సొల్యూషన్ చేయాలి. ఈ పర్మనెంటు సొల్యూషన్ ఆగస్టు సెషన్‌లో కూడా చెప్పాను. హైదరాబాదు పట్టణానికి పర్మనెంటు సొల్యూషను చూడడంతోపాటు గ్రామాలకు కూడా చూడవలసిన అవసరం ఉంది. శ్రీనివాస రావు కమిటీలో శ్రీశైలం నుంచి నీళ్లు తీసుకురావాలని వాళ్లు ఆల్టర్నేటివ్స్ అన్నీ సర్వే చేసారు. నాగార్జునసాగరు, శ్రీశైలం నుంచి, గోదావరి నుంచీ కూడా సర్వే చేసి రిపోర్టు ఇచ్చారు గత ఆగస్టు సెషన్‌లో సంవత్సరం క్రింద దీని గురించి మాట్లాడితే అది అసలు లేదు అన్నారు. తరువాత ఒప్పుకున్నారు ఒప్పుకున్న తరువాత ఆల్టర్నేటివ్ గురించి తరువాత చెబుతాము అన్నారు. కానీ ఇంతవరకూ అది శ్రీశైలమా, నాగార్జునసాగరా గోదావరా అన్నది ప్రభుత్వం వైపు ఏదీ తెలియచేయలేదు. ఎక్కడి నుంచి నీరు దొరుకుతుందో తెలుసుకోవాలని హైదరాబాదులో ఉండే ప్రజలకు, హైదరాబాదు వచ్చిపోయే వారికి కూడా ఎంతో ఆత్రుత తెలుసుకోవాలని ఉన్నారు. మీరు ఎప్పటి వరకూ నీళ్లు ఇస్తున్నారు? ఈ మాట ఎందుకు అంటున్నాను అంటే — సింగూరు ప్రాజక్టు కడుతున్నారు. అది పర్మనెంటు సొల్యూషను కాదు. సింగూరు, మంజీరా గురించి కొన్ని విషయాలు నాకు తెలుసు. అఫ్‌కోర్స్ నేను ఎక్స్‌పర్టును కాను, ఇంజనీయర్‌ను కాను. అయినా నేను కూడా మహారాష్ట్ర, కర్నాటకలలో ఎన్ని ప్రాజక్టులు కడుతున్నారో చూసాను. ఏ ఏ ప్రాజక్టులకు సెంట్రల్ వాటర్ పవర్ కమీషన్, ప్లానింగ్ కమీషన్ అప్రూవల్ దేనికి ఇచ్చారో, దేనికి ఇవ్వలేదో నాకు తెలుసు. ఇష్టం వచ్చినట్లు కట్టుకొంటున్నారు. నిజాంసాగర్, సింగూర్ ఫ్యూచర్ ఏమి ఉంది? ఇవన్నీ ఆలోచించినట్లయితే వాటి ఫ్యూచర్ మాత్రం ఉజ్వలంగా లేదు. హైదరాబాదు సింగూర్ నుంచి వచ్చే వాటర్ మీద ముడిపడి దాని మీద ఆధారపడి ఉంటాయి. అంటే అది టెంపరరీ రిలీఫ్ కావచ్చు కానీ పర్మనెంటు సొల్యూషన్ కానే కాదు. కొన్ని రోజుల వరకూ మాత్రమే సరిపోతాయి. ఎం.ఎల్.ఏస్ క్వార్టర్సులో కూడా నీళ్లు రాని పరిస్థితి ఉంది. ఈ సమస్య ఒక్క హైదరాబాదులో వారికే కాదు, గ్రామాలలో వారికి కూడా

ఉంది. మెదక్ జిల్లా నారాయణ్ ఖేడ్ తాలూకాలో కొన్ని గ్రామాల్లో తీవ్రంగా ఉంది. రెండు, మూడు, నాలుగు మైళ్ల నుంచి నీళ్ళు తెచ్చుకోవలసిన అవసరం ఉంది. ఇంతకు ముందు ట్రాన్స్‌పోర్టేషన్ ఆఫ్ వాటర్ ఉండేది ఇప్పుడు అది కూడా ఆపి వేసి మీ బాధలు మీరు పడండి మీరే తెచ్చుకోండి అన్నారు. ప్రాజెక్టులను రెడీ చేయవలసిన అవసరం ఉంది. ఇన్ని కార్యక్రమాలు తీసుకోవాలి అంటే విడిగా ఒక ప్లాన్ కావాలి స్కీమ్స్ పెట్టుకోవాలి. ఫోర్ థాట్ కావాలి. ఇవన్నీ చేయాలంటే డబ్బు కావాలి డబ్బు కావాలంటే నివేదిక కేంద్ర ప్రభుత్వానికి పంపాలి. ఇన్ని కోట రూపాయలకు నివేదిక పంపాము, కేవలం ఇంతే ఇచ్చారు అని ప్రభుత్వం వైపు నుంచి చెప్పడం జరిగింది. ఇంతకు ముందు కూడా నేను ముఖ్యమంత్రిగారికి, తమరికి మనవి చేసాను కేంద్ర ప్రభుత్వం నుంచి ఏమి రాలేదు, ఎంత రావాలి అనేది అందరమూ మాట్లాడుకొని అది రాబట్టుకోవడానికి ప్రయత్నం చేకొందాము. దానికి మేము వెనకకు పోము అని చెప్పాము. కానీ కేవలం ఈ అసెంబ్లీలో మాకు డబ్బు ఇవ్వలేదు కాబట్టి మేము చేయలేదు అనకుండా. అక్కడి నుంచి వస్తే చేస్తాము లేకపోతే లేదు అని చెప్పకుండా ఉండాలి ఈ ప్రభుత్వం ప్రజల నుంచి ఎన్నుకోబడిన ప్రభుత్వం. పోస్టు ఆఫీసు కాదు. వస్తేనే ఇస్తాము అన్న మాట కాదు. ఎన్నో ఖర్చు పెడుతున్నాము. నిన్నటి రోజున ప్రభుత్వ అధికారులు కు రు. 125 కోట్లు అదనంగా ఇస్తున్నట్లు చెప్పారు. ఇవ్వవద్దు అని చెప్పడం లేదు దానికి మేము హర్షిస్తున్నాము కూడా. ఇంకా ఇవ్వవలసి ఉంది. ఇన్ని ఇస్తున్నప్పుడు ప్రజలకు నీళ్ళు ఇవ్వాలి. వ్యవసాయదారుల, రైతుల శ్రేయస్సు కొరకు కొన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి వారి అవసరాలను తీర్చే నికి, వారికి కావలసిన సౌకర్యాలను కల్పించాలి. ప్రివెంటివ్ మెజర్స్ పైన ఎంత ఖర్చు పెడుతున్నామో అంతకంటే ఎక్కువ రైతుల నీటి సమస్యకు కూడా ఖర్చు పెట్టవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను ప్రభుత్వ దృష్టికి తమరి ద్వారా ఇంకొకసారి మనవి చేస్తున్న ఏమంటే కేంద్ర ప్రభుత్వం నుంచి తెచ్చుకొనే దానిలో మా అపోజిషన్ వారందరూ, మా పార్టీ వైపు నుంచీ కూడా ఎటువంటి సహాయం మా తరఫునుంచి కావాలన్నా మేము ఇవ్వడానికి తయారుగా ఉన్నాము. ఇక్కడి రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కొరకు, వారికి కావలసిన నీటి కొరకు, రైతుల ఇబ్బందుల గురించి ఎటువంటి కరువు పరిస్థితి వచ్చిందో ముఖ్యమంత్రిగారు అపోజిషన్ లీడర్స్‌నందరినీ పిలిచి మాట్లాడితే బాగుండేది. అలా పిలుస్తారు మాట్లాడుతారు అనుకొన్నాను కానీ వారు చాలా బిజీగా వున్నారు. వారికి ఆ అవకాశం దొరకలేదు. ఇప్పుడయినా మమ్ములను పిలిచి మాట్లాడినట్లయితే రాష్ట్ర సమస్యలు తీర్చడానికి మా సహాయం కూడా, ఎటువంటి విషయాలలో కూడా తప్పకుండా ఉంటుందని మనవి చేస్తున్నాను. రాష్ట్రం చాలా దురదృష్ట పరిస్థితిలో ఉంది. గ్రామాలలో ఉన్న వారి గురించి, రైతుల గురించి సీరియస్‌గా ఆలోచించాలి. కానీ అంత సీరియస్‌గా ఆలోచించడంలేదేమో అని మేము అనుకోవలసి వస్తున్నది.

) p.m. శ్రీ సి. నర్సిరెడ్డి :— అధ్యక్షా, ఆంధ్ర రాష్ట్రంలో ఒక డెల్టా ఏరియా తప్ప దాదాపు మెట్ట ప్రాంతాలు, తెలంగాణా ప్రాంతం, రాయలసీమ ప్రాంతాలు గత సంవత్సరం, అంతకుముందు సంవత్సరం, ఈ సంవత్సరం కూడా అనావృష్టి వలన కరువుకు గురి అయిన విషయం అందరికి తెలుసు. అయితే ఈ సందర్భంలో ఏర్పడట్టువంటి కష్టాలు మరి ప్రత్యేకంగా అనుభవిస్తున్న బాధలు మన అందరికి తెలిసిన విషయము. రైతే రాజన్న ఈ రోజులలో రైతు వ్యవసాయం వదులుకొని వలసపోవలసిన పరిస్థితి ఏర్పడిందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ప్రత్యేకంగా తెలంగాణా ప్రాంతంలో మహబూబ్‌నగర్ జిల్లాలో అయితే ఏమి, మెదక్ జిల్లాలో, కరీనగర్ జిల్లాలో అయితే ఏమి రంగారెడ్డి జిల్లాలో అయితే ఏమి చాలా మంది ప్రజలు అహమ్మదాబాద్, బాంబే మొదలైన ప్రాంతాలకు పని కోసం తరలిపోయిన అసంఖ్యాకులు ఈ రోజు వున్నారు. దానికి కారణం వర్షాలు లేనందు వలనా, ఈ ప్రాంతం అంతా కరవుకు గురి అవడము వలన వ్యవసాయ పనులు నడవకపోవడం వలన రైతు ఆర్థిక పరిస్థితి అడుగంటి పోయినందువలన మామూలు సన్నకారు చిన్నకారు రైతాంగం, రైతు కూలీ గ్రామాలలో పని అనేది లేకపోవడం వలన భృతి కోసం సంపాదించుకోలేని దశలో గ్రామాలను వదిలిపోవడం జరిగింది. అంతేకాదు ఈ రోజు గ్రామాలలో వ్యవసాయానికి భూములువున్నా నీటి మట్టము తగ్గిపోవడం వలన, బావుల క్రింద కనీసం మెట్ట ప్రాంతాలలో ఎకరా, అర ఎకరా, రెండు ఎకరాలు వ్యవసాయం జరిగేది కూడా జరగకుండాపోయి తినడానికి కూడా గింజలు పండించుకోలేని స్థితి ఈ రోజు గ్రామాలలో ఏర్పడింది. ఇలాంటి పరిస్థితులలో గోరుచుట్టుపై రోకటి పోటు అన్నట్లు రైతులు గతంలో పెట్టుబడికొరకై వ్యవసాయానికి బ్యాంకుల ద్వారా, సహకార సంఘాల ద్వారా తీసుకొన్న అప్పులు సమయానికి చెల్లించ లేక పోయినారు. గత మూడు సంవత్సరాల నుంచి పంటలు లేకపోవడం వలన అప్పులు చెల్లించడానికి వీలు లేకపోతున్నది. రైతు డబ్బు చెల్లించలేని స్థితిలో వున్నాడు. ప్రత్యేకంగా ఇవన్నీ గమనించినప్పటికి కూడా గత అసెంబ్లీలో ఎన్నోసార్లు రైతు ప్రతినిధులు ఈ సమావేశాలలో మనవిచేసినప్పటికి కూడాను కలెక్షన్ చేసే విధానంలో మార్పు లేదు. ఈ కలెక్షన్‌లు వాయిదా వేయాలి. సన్నకారు, చిన్నకారు రైతులకు ఏ విధంగా మహారాష్ట్ర, మద్రాసులలో రైటాఫ్ చేసినారో ఇక్కడ కూడా అదే విధంగా చేయాలని కోరుతున్నాను. ఈ ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా చిన్నకారు, సన్నకారు రైతులు అప్పులు బకాయిపడి వున్నారు. వారు ఈ రోజు అప్పులు చెల్లించే దశలో లేరు. వాటన్నిటిని రైటాఫ్ చేయాలని కోరడం కూడా జరిగింది. కానీ రైటాఫ్ చేయడం జరగ లేదు. కనీసం ప్రభుత్వం అందుకు ఆలోచించడానికి కూడా సిద్ధంగా వున్నట్లు కనపడడం లేదు. ఈ సంవత్సరం అయిన వసూలు వాయిదా వేసి రైతు పంట పండించే చెల్లించగలిగే స్థితిలో, దశలో వున్న రోజు ఈ అప్పులు వసూలు చేస్తే బాగుటుందనే విషయాన్ని ప్రభుత్వం గమనించలేదు. ఈ రోజు గ్రామాలలో సహకార సంఘాలు, కమర్షియల్ బ్యాంకులు రైతాంగంపైన పెద్ద, పెద్ద దాడులు చేసి వారు వ్యవసాయానికి వుపయోగించే పనిముట్లను, ఆయిలు ఇంజన్లను

ట్రాక్టర్లను ఎడ్లను, ఎలక్ట్రిక్ మోటార్లను జప్తు చేసి వ్యవసాయాన్ని ముందుకు సాగనివ్వకుండా ఆటంకం కలిగిస్తున్నారు. మెదక్ జిల్లాలో పంచాయితీ రాజ్ మంత్రిగారు వసూళ్ళు ఆపివేయమని ఆదేశాలు జారి చేయడం వలన అక్కడ రైతులకు చాలా లాభం కలిగిందని బాగారెడ్డిగారు చెప్పారు. కాని దురదృష్టం ఏమిటంటే మా జిల్లాలో ఆర్థికమంత్రిగారు వున్నప్పటికి కూడా మొన్ననే సమావేశం జరిగితే ఆ సమావేశంలో వారి సమక్షంలో నేను కనీసం వాయిదా వేయమని కోరినప్పుడు ఆ మంత్రిగారు ఆ సమావేశంలోనే ప్రజలందరికి వాయిదా వేయడానికి వీలు లేదని చెప్పారు. ఇది రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఇచ్చిన డబ్బు, ఈ డబ్బును చెల్లించక తప్పదన్నారు. ఒకవేళ వాయిదా వేసినట్లయితే ప్రభుత్వం చెల్లించవలసి వస్తుంది కాబట్టి రైతులు చెల్లించవలసిందే, బ్యాంకులు వసూలు చేయవలసిందే అని చెప్పారు. వారు రైతులపైన ఎంత నిర్దాక్షిణ్యంగా ప్రవర్తిస్తున్నారో ప్రభుత్వం ఎంత మాత్రం పట్టించుకోవడం లేదనే విషయాన్ని మంత్రి దృష్టికి తెస్తున్నాను. రైతాంగం అంతా చాలా బాధ పడుతున్నారు. రైతాంగం దగ్గర డబ్బు లేనప్పుడు, ఆర్థికంగా అడుగంటినప్పుడు కనీసం వసూళ్ళు అయినా వాయిదా వేయమంటే దానిని వాయిదా వేయకుండా పోతున్నారంటే ప్రభుత్వం ఈ పరిస్థితిని ఎదుర్కోవడంలో పూర్తి విఫలం అయిందనే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ప్రభుత్వం సత్వరం ముందుకు వచ్చి ఈ రోజు రైతాంగానికి వున్న ఇక్కట్లను ఆదుకోవలసిన అవసరం వుంది. బీద ప్రజానీకం, సన్నకారు చిన్నకారు రైతులు వ్యవసాయం పైన ఆధారపడిన కూలీలు ఎవరైతే వున్నారో వారికి పని కల్పించి వారిని ఆదుకోవలసిన అవసరం ఎంతయినా వుంది. ఈ ఇక్కట్లను ఏ విధంగా నివారించాలో, తొలగించాలో అనే విషయాన్ని ఆలోచించే బాధ్యత ప్రభుత్వం పైన వుందనే విషయాన్ని కనీసం గమనించడం కూడా లేదని చెప్పడానికి విచారంగా వుంది. అంతేకాదు కనీసం వారు చేయలేకపోతే కేంద్ర ప్రభుత్వం వారి ద్వారా అయ్యే కార్యక్రమాన్ని అమలుపరచడానికి తగిన వత్తిడి కేంద్ర ప్రభుత్వం పైన తీసుకొని రావడంలో రాష్ట్ర ప్రభుత్వము సఫలీకృతం కాలేదనే విషయం ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. సరి ఇంతకు ముందు జరిగిన బడ్జెట్ సమావేశంలో కూడా, అంతకు ముందుకూడా కరువుపైన ఎన్నోసార్లు ఈ సభలో చర్చలు జరిగినాయి, ఈ సభలో సభ్యులు ఎల్లప్పుడు ఏకధాటిగా, ఏకకంఠంతో ఈ రాష్ట్రంలో కరువుందని చెబుతున్నారు. ఈ విషయాన్ని కేంద్రప్రభుత్వానికి వచ్చిచెప్పడానికి, అవసరమైన సహకారాన్ని అందించడానికి, తగిన ఒత్తిడి తీసుకొనిరావడానికి అందరు సిద్ధంగా వున్నాము. అందరు ముందుకు వస్తామని చెప్పడం కూడా జరిగింది. కాని దురదృష్టం-ఈ ప్రభుత్వం నేటి వరకు ఒక్కసారైనా కనీసం ప్రతిపక్షనాయకులందరిని ఒక చోటికి పిలిచి వారందరితో సమాలోచించి ఒక నిర్ణయం తీసుకొని కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావడానికి ఆలోచన చేయలేదంటే రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి ఎంత శ్రద్ధ వున్నది, రైతాంగం ఇక్కట్లు ఎంత వరకు గమనించిందనే విషయాన్ని ఆలోచించవలసిన అవసరం వుంది. ఏదిఏమయినప్పటికీ ఈ రోజు గ్రామాలలో రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు.

కనీసం ఈ సంవత్సరం వ్యవసాయం ప్రారంభించాలంటే సంవత్సరం మొదట్లో కొద్దిగా అక్కడక్కడా వర్షం కురిసింది. చాలా చోట్ల కురువలేదు. కురిసిన చోట్ల రైతులు కొద్దో, గొప్పో విత్తనాలు నాటినారు. కాని ఒక నెల వర్షం లేనందువల్ల ఆ వేసిన విత్తనాలు మొలువలేదు ఎక్కడయినా మొలిస్తే అవి కూడా ఎండిపోయి ఈ సంవత్సరం కూడా రైతాంగం అపారమైన నష్టానికి గురి అయినప్పటికీ నేటివరకు ప్రభుత్వం తరఫున పరపతిని రైతుకు అందించడానికి ఏదయినా ప్రయత్నం వుందా అంటే అది ఎక్కడా కనిపించడం లేదు. సహకార సంఘాలు పని చేయడం లేదు. సహకార సంఘాలలో ఈ రోజు బాధ్యతాయుతమైన వ్యక్తులు ఎవ్వరు కూడా లేరు. ఎక్కడో వున్న వారిని స్పెషల్ ఆఫీసర్‌గా వేసినారు. రైతాంగానికి కావలసిన పరపతి అందించడంలో కూడా విఫలం అయినది. రైతులు ఈ దశలో వున్నప్పుడు ప్రభుత్వం ఒక వేళ విత్తనాలు అందించినా అవి నాసిరకం విత్తనాలు కావడం వలన లాభం లేకపోతున్నది. ఈ రకమైన విత్తనాలు ప్రభుత్వం అందించవలసిన అవసరం లేదు. అవైనా సమయానికి అందించడానికి సిద్ధంగా వుంచుకొన్నారా అంటే అదీ లేదు. రైతు పేరుతో కొద్దో గొప్పో కేంద్ర ప్రభుత్వం వారు సబ్సిడీని అందిస్తున్నా అది సక్రమంగా రైతుకు అందడం లేదు. వ్యవసాయ అధికారులే ఆ విత్తనాలకు ఇచ్చే సబ్సిడీని కాజేస్తున్నారు. ఈ సబ్సిడీని స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ వాళ్లు మధ్య దళారీలకు చెల్లిస్తున్నారు. రైతులకు సరిగ్గా అందడం లేదు. లక్షల రూపాయలు ఈ రోజు ప్రభుత్వమే కాజేస్తున్నది. పశువులు మేత లేక చనిపోతున్నాయి. కటిక వాళ్లకు పశువులను అమ్ముకునే పరిస్థితి ఏర్పడినది. పశువులకు మేత లేక త్రాగడానికి నీరు లేక ఎన్నో పశువులను అమ్ముకొనుటకు తీసుకొనిపోతున్న పరిస్థితి మనకు రోడ్లపై కనబడుతున్నది.

1-30 p.m. ఈ రోజున కనీసం ప్రభుత్వం పశువులకు సరిపోయే మేత సప్లయ్ చేసి, పశువులను ఆదుకునే పరిస్థితి లేదు. ఇంక, మనుషు త్రాగునీటి ఎద్దడి విషయం చెప్పలేము, అదికూడా, యీరోజుకు వర్షాకాలం, నెలా పదిహేను రోజులు అయినప్పటికి త్రాగునీటి ఎద్దడి తీరలేదు. పరిస్థితి అదేవిధంగా వుంది. గ్రామాలలో యీ మధ్య వేసిన బోర్స్ కూడా ఎండిపోయి అక్కడ నీళ్లు లేవు. గ్రామాలలో ప్రజలు త్రాగడానికి నీళ్లు లేక ఎంతో ఇబ్బంది పడుతున్నారు. ఇంక హైదరాబాదు విషయం చెప్పనక్కరలేదు ఇప్పుడే మిత్రులు చెప్పారు. హైదరాబాదు మన రాజధాని నగరం, ఇక్కడ ఎమ్.ఎల్.ఏస్. క్వార్టర్స్‌లో కూడా నీళ్లు లేవు. మన రాజధాని పట్టణంలో, మన శాసనసభ్యులు నివశించే క్వార్టర్సులోనే నీళ్లు లేకపోతే, యింక దూర గ్రామాలలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు అనుభవిస్తున్నారో, ఎలాంటి కష్టాలు పడుతున్నారో చెప్పలేము ఈ విషయం చాలామంది సభ్యులకు తెలుసు. ఈరోజున త్రాగునీటి కొరకు గ్రామాలలోని ప్రజలు ఎన్నో యిక్కట్లు పడుతున్నారు. ఇంక, యీమధ్యనే నాకు తెలిసిన విషయమేమంటే-మహబూబ్‌నగర్ జిల్లా కొరకు, ఒక ప్రత్యేకమైన స్కీము సెంట్రల్ గవర్నమెంటువారు అండర్ పైలట్ ప్రాజెక్టు స్కీము-- ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయ్ క్రింద మూడు కోట్ల రు.లు కేటాయించినట్లు

తెలిసింది. ఇంజనీర్సు వెళ్ళగానే, దురదృష్టవశాత్తు, ఆ మొత్తం మహబూబ్‌నగర్ జిల్లాకు అవసరం లేదు, ఇతర జిల్లాలకు తరలిస్తే బాగుంటుందని అన్నారట. అది చాలా పొరపాటు, మహబూబ్‌నగర్ ఆంధ్రదేశంలో డ్రాట్ ప్రోన్ ఏరియాస్‌లో హార్డుకోర్ ఏరియాగా గుర్తించబడిన ఏరియా. ఆ ప్రాంతానికి వుద్దేశించిన దానిని యితర ప్రాంతాలకు తరలించడం చాలా అన్యాయం. ఇదెంతమాత్రం న్యాయంకాదు. ఈ విషయం గుర్తించవలసిందిగా తమద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఇంక, యీ రెండు రు.ల కిలో బియ్యం విషయంలో-ప్రత్యేకంగా మెట్ట ప్రాంతాలలో వుండే రైతాంగం-5 ఎకరాలు వున్నవారు, వారికి తగినంత ఆదాయం వుంటుందని, వారు బజారులో ఎక్కువ రేటుకు కొనుక్కోగలరని. యీ రెండు రు.ల కిలో బియ్యం 5 ఎకరాలున్న రైతులకు సప్లయ్ చెయ్యడంలేదు. ఇది చాలా ఘోరమైన విషయం చాలా అన్యాయం. ఈ రోజున ఒక కమతం వున్న రైతుకు ప్యూనుకు వచ్చే జీతం ఎంత వుంటుందో అంత ఆదాయం కూడా రావడం లేదు ఇది అందరూ గమనించాలని నేను మనవిచేస్తున్నాను. ఈనాడు ప్యూను నెలకు వెయ్యి రూపాయలు, అంటే సంవత్సరానికి పన్నెండు వేల రు.లు ఆదాయం వుంటే తెలంగాణా ప్రాంతంలోగాని, రాయలసీమ ప్రాంతంలోగాని, ఆంధ్రలో మెట్ట ప్రాంతాలలో గాని ఒక రైతుకు 40 ఎకరాలు, 50 ఎకరాలున్నా కూడా అతను పన్నెండు వేల రు. లు మిగలుస్తున్నాడు అంటే అది అబద్ధం, అది నిజం కాదు. అందువలన, అయిదు ఎకరాలు అనిగాక కనీసం పన్నెండు, పదిహేను ఎకరాలు వరకు దీనిని పెంచి వారికి కూడా యీ కిలో రెండు రు. ల బియ్యం సరఫరా చెయ్యాలని మనవిచేస్తున్నాను. అప్పుడే, యీ గడ్డు పరిస్థితులలో, కరువు కాలంలో యీ ప్రాంతాలలోని రైతాంగానికి సహాయం చేసినవారం అవుతాము దీనినిగురించి ఆలోచించవలసిందిగా నేను ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తున్నాను.

ఇంక, శాశ్వతంగా కరువు నివారణ కొరకు ప్రయత్నం చెయ్యవలసిన అవసరం వుంది. దీనిగురించి ఆలోచించాలి. ఎప్పుడూ యీ సమస్యలను మనం ఎదుర్కొంటున్నాం. ఎన్నోసార్లు యీ సభలో యింతకుముందు చెప్పడం జరిగింది. సభ్యులు, ఇటువంటి సమస్య వచ్చినప్పుడు అటు సెంట్రల్ గవర్నమెంటు వైపు చూడడమో, మరోవేపు చూడడమో జరుగుతున్నది. ఇటువంటి పరిస్థితులు వచ్చినప్పుడు ఏవిధంగా యీ సమస్య పరిష్కారం కావాలనే మీమాంసంలో పడిపోవడం పరిపాటి అయిపోయింది మనకు. అలాగాకుండా, మన బడ్జెట్‌లో ప్రతి సంవత్సరం తప్పకుండా కరువు, నాచురల్ కెలామిటీస్ వచ్చినప్పుడు ఎదుర్కొనడానికిగాను ఒక రివాల్వింగు ఫండ్ ప్రతి సంవత్సరం 20—25 కోట్లు కేటాయిస్తూ, దానిని పెంచుతూపోతే, యిలాంటి పరిస్థితులు వచ్చినప్పుడు ఎదుర్కొనడం సులభతరం అవుతుంది. కాబట్టి, యిలాంటి పథకాలు ప్రభుత్వం ఆలోచిస్తే బాగుంటుందని నేను మనవిచేస్తున్నాను.

ఆఖరున ఒక విషయం చెప్పి ముగిస్తాను. మహబూబ్‌నగర్ జిల్లా కరువు కాటకాలకు ఎప్పుడూ అలవాటు పడిపోయింది. అక్కడ ఎప్పుడూ కరువు కాటకాలే. ఆ జిల్లాకు నీటిపారుదల విషయంలో చాలా అన్యాయం జరిగింది. నిజాం కాలంలో ప్రతిపాదించబడిన స్కీములు అప్పర్-కృష్ణా, భీమా, జూరాల, ఆర్.డి.యస్. ప్రాజెక్టు యివన్నీ పూర్తయితే మహబూబ్‌నగర్ జిల్లా సస్యశ్యామలం అయివుండేది. దురదృష్టవశాత్తూ, రీ ఆర్గనైజేషన్ తరువాత, ఆ ప్రాంతం పొందవలసిన లాభాలు అన్నీ కూడా వేరే ప్రాంతాలకు తరలించడం జరిగింది. ఐనప్పటికి, యీనాడు నేను బాధపడడంలేదు. ఇప్పటికయినా, భీమా ప్రాజక్టు, జూరాల ప్రాజెక్టు త్వరగా పూర్తిచేసి, ఆర్.డి.యస్-87 వేల ఎకరాలకు నీరు అందించేది 58 ఎకరాలకు మాత్రమే అందిస్తున్నది — ఆ మొత్తం సాగుబడి క్రిందకు తీసుకురావడానికి ప్రయత్నంచేసి, భీమా, జూరాలను త్వరగా పూర్తి చేద్దామనే దృష్టిని తీసుకున్నట్లయితే మహబూబ్‌నగర్ జిల్లాకు కొంతవరకు సహాయం చేసినట్లు అవుతుంది. అప్పుడే కరువుకాటకాలకు గురవుతున్న రైతాంగాన్ని మనం ఆదుకున్నవారమవుతామని మనవిచేస్తూ, ఈ అవకాశం యిచ్చినందుకు తమకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :—సభ ఇంతటితో వాయిదా పడుతున్నది. తిరిగి రేపు ఉదయం 8-30 గం.కు సమావేశమవుదాము.

(The House then adjourned at 1-35 p.m. to meet at 8-30 a.m. on 17th July, 1986.)